నవయుగ


...పుటి 1 1947, మార్చి 12631 సంచిక 1

★

...ంగరా!
...త్యహక్కులపై దాడి
...యువక ప్రతినిధులు
...ంగ నిర్ణయసభ
...యువకుల పురోగమనం
...రీ
...లో విద్యార్థి పోరాటాలు
...మ్ యువకులు
...్యయ
...క్యమాన్ని బలపర్చాలి
...శల నిరుద్యోగులు
...ళ్ల బ్రతకవచ్చు

★

ప్రపంచ యువక ప్రతినిధులు



ఆంధ్రరాష్ట్ర విద్యార్థి యువజన మాసపత్రిక

YOUTH UNITE! FORWARD FOR LASTING PEACE
WORLD FEDERATION OF DEMOCRATIC YOUTH

'నవయుగ' కు విరాళాలు

విద్యార్థి, యువజన సోదరులారా!

'నవయుగ'ను విద్యార్థి, యువజనోద్యమాలకు అంకితం జేస్తున్నాము. ఆంధ్రరాష్ట్రంలోని యువకుల, విద్యార్థుల కార్యకలాపాలను 'నవయుగ' ప్రచురిస్తుంది. మన ఉద్యమాన్ని ముందుకు తీసుకొనిపోవుటకు మార్గం చూపుతుంది 'నవయుగ'. అట్టి 'నవయుగ'ను పోషించటం మీ కర్తవ్యం. విద్యార్థి, యువజన ఉద్యమాలకు అంకితమై కృషిసల్పే మన పత్రికకు అండగా ఏ పెట్టుబడిదారులుంటారు? మనకు అట్టివాసనే వద్దు. 'నవయుగ' ముద్రణకు వందలు ఖర్చగుతుంది. పత్రిక అమ్మకంద్వారా వచ్చే మొత్తం పత్రికానిర్వహణకు చాలదు. ప్రతి సంచిక ముద్రణకు రు 150 ల నుండి రు 200 వరకు నష్టం వస్తుంది. పత్రికను ఆకర్షణీయంగా యుండునట్లు జేయుటకు 'బ్లాకు'లకే హెచ్చుఖర్చు అవుతుంది. 'నవయుగ' ఆర్థికబాధలతో మునగకుండా యుండునట్లు ప్రతి విద్యార్థి, యువకుడు కృషిజేయాలి. 'నవయుగ' నిధికి తోడ్పడటం మీ ఉద్యమ నిర్మాణమునకు తోడ్పడటం. మీ విరాళములన్నీ మేనేజరు - నవయుగ — అరండేల్ పేట, గుంటూరు, అడ్రసుకు పంపండి. రూపాయిపైబడిన విరాళముల వివరములు, వ్యక్తులపేర్లు పత్రికలో ప్రతి సంచికలోను ప్రకటించుతుంటాం. క్రింద యింతవరకు వచ్చిన విరాళముల వివరములను యిస్తున్నాం.

గుంటూరుజిల్లా విద్యార్థిసంఘం	399	0	9
,, యువజన సంఘం	125	12	6
శ్రీ సుంకర తిరుమలరావు	116	0	0
శ్రీ లక్ష్మయ్య (బెజవాడ విద్యార్థి)	116	0	0
శ్రీ సి. వి. ఆర్ ప్రసాద్‌గారు	100	0	0
తూర్పుగోదావరిజిల్లా విద్యార్థి సంఘం	100	0	0
రాష్ట్ర సభాసందర్భమున వేలం	72	10	6
,, కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల రైళ్ళ వసూలు	71	11	0
పశ్చిమగోదావరిజిల్లా విద్యార్థి సంఘం	63	8	0
విశాఖజిల్లా ,,	50	0	0
కృష్ణాజిల్లా ,,	35	0	0
,, యువజన సంఘం	28	6	0
కడప విద్యార్థి సంఘం	20	0	0
నెల్లూరు ,,	10	0	0
—మొత్తం	1308	0	9

— సంపాదకుడు.

వార్తలు పంపాలి

సోదరులారా!

ప్రథమసంచిక "నవయుగ"
సమర్పించాం. కాని ఈ సంచికలో
సంఘ కార్యకలాపాలనుగూర్చి హె
వార్తలు లేవు.. కారణం? మీ న
మాకు తగినన్ని వార్తలు రా
చెప్పక తప్పదు. పత్రిక రాష్ట్ర
తంగా నున్న విద్యార్థి, యువజన
మాల కృషిని ప్రతిబింబించేదిగా
లని మా కృషి. అందుకు మీ సం
ఏ కార్యక్రమమును అమలుపర
వెంటనే 'నవయుగకు' రిపోర్టుప
మరువకండి. మీ సంఘంనుండి
యుగ' కు ఒక విలేఖరిని నియ
చండి. విలేఖరి కార్డును మీ జిల్లాసంఘ
మీ విలేఖరి పేరును రికమెండ
మాకు పంపినచో వెంటనే పంపు
విద్యాలయాలలోని పరిస్థితులను గు
గ్రామజీవితములలో యువజనుల
కలాపములనుగూర్చి వార్తలు పం
మీవంతు. పత్రికను ఆకర్షణీయ
జేయుట మాసంపాదకవర్గం వ
ఇందుకు మాశక్తికొలది కృషి
తామని మా ప్రతిజ్ఞ. ఇక మీ ప్ర
ఎదురుజూస్తుంటాం.

ఇట్లు,

సంపాదకుడు

నవయుగ

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి, యువజన మాసపత్రిక

సంపుటి 1 | 1947 మార్చి | సంచిక 1

నవయుగరా !

తొలికోడి కూసింది
జగత్తంతా లేచింది
చీకట్లు తరుముతూ
క్రాంతు లెగజిమ్ముతూ
        యువభానుడే వచ్చెరా !
        నవధరిత్రే తెచ్చెరా !

తెల్లదొరల దోపిడీ
నల్లరాజుల రాపిడి
తల్లి భారతి నేమొ
తల్లక్రిందులు చేయ
        నవయుగ రణగర్జనే చేసెరా !
        గజగజ లోకాలు వణికాయిరా !

దేశదేశాలన్ని మాతృదేశాన్ని
నైచ్యంగా చిన్నచూపులు చూడ
బానిసలుగా మనము పడివుంటే
ఎట్లని పోరాట పొలికేక
        పెట్టిందిరా దిశలంట నవయుగ !
        ప్రభుత్వగుండె పెట్టున పగిలిందిరా !

పరప్రభుత్వము నంపి
ప్రజల ప్రభుత్వము తెచ్చి
వర్గభేదరహిత భూస్వర్గ
సంస్థాపనకు సాగిరమ్మని
        పరశురాముడిలాగ పిలిచిందిరా !
        శివమెత్తిన నవయుగ జనశక్తిరా ?

కులమత పక్షకక్షలన్నీ
కూకటేళ్ళతో కూల్చి స్వాతంత్ర్యం
శాంతి అభ్యుదయ త్రినేత్ర
నవధరిత్రియై విశ్వమంతా
        విఖ్యాత వెలుగులే విరజిమ్మెరా !
        నవయుగ నూత్నజగతికి నాందిరా !

తెలుగమ్మ దీవెనలు
అన్నపూర్ణ హారతులు
ముక్కోటి తమ్ముళ్ళ ఉక్కు
బల కార్యశూర ధీశక్తి
        వెలుగెత్తి చేయెత్తి పిలిచాయిరా !
        నవయుగను వేవేగ రమ్మనెనురా :

— గంగినేని

డిటెన్షన్ పిశాచి



చిత్రకారుడు: సూరన్న, బి. ఎ. ([illegible]సం॥) విద్యార్థి, ఎ. సి. కాలేజి, గుంటూరు

★ సంపాదకీయం

పౌరసత్వ హక్కులపై దాడి

సంవత్సరం క్రితం రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారం స్వీకరించుటకు పూర్వం ప్రజల జీవితాలను సుఖప్రదం జేయుటకు నూతన ప్రణాళికలను అమలు జరుపుతామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానాలు జేశారు. ప్రజా ప్రతినిధులు అధికారము స్వీకరించగనే, ప్రతివర్గం తమ కష్టాలు గట్టెక్కుతాయని ఆశించింది. మంత్రివర్గ కార్యక్రమంఎడ ఆతురతతో ఎదురు జూచారు. విసిగి వేసారి అన్నివర్గాల ప్రజలు-కార్మికులు, కర్షకులు - మధ్యతరగతిఉద్యోగస్థులు - విద్యార్థులు తమ హక్కుల సాధనకు ఆందోళనకు పూనుకొన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న జీవితవ్యయం-దీని వెనుకనున్న సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ పరిస్థితులను మరీ తీవ్రం జేశాయి.

మంత్రివర్గం ప్రజలలోని యీ అశాంతిని చల్లార్చుటకు వారికష్ట సుఖముల ఆలోచించి తీర్చుటకు బదులు నిర్బంధ విధాన ప్రయోగమునకు పూనుకుంది. సుఖ ప్రదమైన జీవనం కొరకు సాగించే ఆందోళననెల్ల నిర్దాక్షిణ్యంగా నిర్బంధ విధానంతో అణచ పూనుకుంది. ఈపంథా, పరిస్థితులను మరీ తీవ్రంజేయుటకే తోడ్పడిందిగాని - సమస్యల పరిష్కారమును, ప్రజా మంత్రివర్గంపై ప్రజలట్టిపెట్టిన విశ్వాసమును నిలుపుకొనుటకు తోడ్పడలా.

మంత్రివర్గంయొక్క ఈ పంథాను నిరంకుశోద్యోగులు, పోలీసుఅధికార్లు ప్రజాఉద్యమాల నణచుటకు బాగాఉపయోగించుకున్నారు. ప్రతిచోటా ప్రజాఉద్యమాలను రక్తపుటేరులలో ముంచెత్తారు. లాఠీఛార్జీలకు, అరెస్టులకు, టియర్ గ్యాస్ ప్రయోగమునకు అంతులేదు. తమనిరంకుశ చర్యలనెల్ల బలపర్చుకొనుటకు తప్పుడురిపోర్టులను సృష్టించారు. మంత్రివర్గం వీటినెల్లనమ్మింది. నిరాయుధులైన ప్రజలు కాల్చిచంపబడిన చోట్లసహితం అనధికార విచారణ జరుపుటను మంత్రివర్గం నిషేధించింది.

ఈ పరిస్థితులు చాలవన్నట్లు ప్రకాశం పంతులుగారి అధికారహయాములోనే "శాంతిభద్రతలు కాపాడుట" కని నూతనచట్టమొకటి బయటికి వచ్చింది. ఇది అన్నిరాజకీయ పక్షాలు నిరసించిన "దేశరక్షణ చట్టాన్ని" తలదన్నింది. పోలీసులకు ఈ చట్టప్రకారం సర్వాధికారములివ్వబడ్డవి. సమిష్టిజరిమానాలు విధించుటనుంచి ఆస్తులను స్వాధీనం జేసుకొనువరకు, వారంటు లేకుండా అరెస్టులుచేయుటకు, సోదాలుచేయుటకు, వార్తాపత్రికలపై ఇచ్ఛవచ్చిన నిర్బంధాజ్ఞలను పెట్టుటకు యీ నూతనబిల్లు పోలీసులకు అధికారాన్నిచ్చింది. అనుమానముపైననే ఒకవ్యక్తిని విచారణ లేకుండా ఎంతకాలమయినా డిటెయిన్ చేయవచ్చు. ప్రజల పౌరసత్వ హక్కులకొరకు పోరాడిన కాంగ్రెసు నాయకులే నేడు అధికారంలో వుండి యిట్టి శాసనాలను తయారుజేయుట విచారకం. ప్రజాప్రతినిధులే యిట్టిపంథాను అనుసరించుతుంటే సామ్రాజ్యవాదులకు ఇంక కావలసినదేమిటి? ఇట్టి శాసనాలను అనువుగా తీసుకుని రాష్ట్రంలో పోలీసురాజ్యం ఏర్పరుపబడింది.

ఈ నిర్బంధ విధాన ఫలితంగా రాష్ట్రంలోని ప్రజా సంస్థల కార్యకలాపాలు అసాధ్యం జేయబడ్డాయి. ఈ ప్రజా సంస్థల నాయకులనేకమంది విచారణ లేకుండ నిర్బంధింపబడ్డారు. ఇంక అనేకమందికొరకు పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులకు యీ బిల్లు యిచ్చిన నిరంకుశ అధికారాలను విచ్చలవిడిగా ఉపయోగించుట జరుగుచున్నది. బెజవాడ, ఏలూరు పట్టణములలో నేటికి 144 సెక్షను ప్రత్యక్షం. ఆర్డినెన్సును ఖండించుటకు బెజవాడలో యువజన, విద్యార్థి సంఘాలు ఏర్పరచిన సభపై లాఠీఛార్జీ జరుపబడింది. శనగల వెంకటేశ్వరరావు అను బెజవాడ విద్యార్థిని పోలీసులు పట్టుకొని చేతిపై బ్లేడుతో శిలువమార్కులాగా కోశారు. బురదపూశారు. ఇంకా అనేక పైశాచిక కృత్యాలు జరిపారు. ఇంతకీ యీ విద్యార్థి జేసిన నేరమేమిటి? ఊరేగింపులో పాల్గొనుటయే. అనేకచోట్ల విద్యార్థి, యువజన, రైతు, ట్రేడుయూనియను, కమ్యూనిస్టుపార్టీల కార్యాలయాలు సోదాలు జేయబడినవి.

ఈ నిర్బంధ విధానం యింతతో ఆగబోవుటలేదు. ఇది ప్రతివర్గంపైనను అమలుజరుపబడనున్నది. దేశభక్తియుతమైన విద్యావిధానంకొరకు పోరాటాలు జరిపిన విద్యార్థి

కేంద్రాలలోగూడ యీపోలీసురాజ్యం ప్రత్యక్షం 193 మంది విద్యార్థులు యీ విద్యార్థి సమ్మేళనలో అరెస్టుచేయబడ్డారు, బెజవాడ, బందరులలో విద్యార్థులపై లాఠీచార్జీలు చేయబడ్డాయి;

మంత్రివర్గంయొక్క ఈపంథాను ఉపయోగించుకొని సామ్రాజ్యవాదులు దేశంలోని తీవ్రవాద ఉద్యమములనెల్ల అణచబూనుకొన్నారు ఇప్పటికప్పుడే "హింసాచర్యలకు దిగిన కమ్యూనిస్టుల"కని తయారుచేయబడిన యీ బిల్లు క్రిందనే కాంగ్రెస్‌వాదులను నిర్బంధించుట ప్రారంభమైంది వివిధ రాష్ట్రములలో విద్యార్థి కాంగ్రెస్, ఫార్వర్డుబ్లాక్, సోషలిస్టుపార్టీ కార్యకర్తలుగూడ యిట్టినిర్బంధవిధానమునకు గురిజేయబడుచున్నారు అతివాదశక్తులు సామ్రాజ్యవాదుల కుట్రలను బయలుపర్చుచుట ప్రారంభించుటతో సామ్రాజ్యవాదులలో కలకలం ప్రారంభమయింది దేశం వీళ్లకుట్రలను గుర్తించి అంతిమపోరాటమునకు సన్నిద్ధమవక పూర్వమే అట్టి పోరాటమునకు నాయకత్వం వహించి నడుపు అతివాదశక్తులన్ను నిర్బంధవిధానంద్వారా తుడిచిపెట్టవలయునని సామ్రాజ్యవాదులప్లాను రోజురోజుకు చెలరేగుతున్న ప్రజా ఉద్యమాలయెడ మంత్రివర్గములు అనుసరించుచున్న పంథా, సామ్రాజ్యవాదులు తమ ప్లానులను అమలుపర్చుటకు బాగా తోడ్పడుతూ ఉంది. మన జాతీయోద్యమంపై తీరని దెబ్బ కొట్టుటకు చక్కని అవకాశమును ఏర్పరచింది.

యువకులు యీ నిర్బంధవిధానమును ఖండించుటకు ముందుకు రావాలి. నిర్బంధవిధానమును అమలుపరచుటలో సామ్రాజ్యవాదులు పార్టీ విభేదాలు పాటించరు ఈరోజు అతివాదులు - రేపు అపాయమనుకొన్న మితవాదులుగూడ యిదే శాసనాలక్రింద నిర్బంధింపబడతారు. పార్టీ కక్షలు మాని యీ నిరంకుశ శాసనాలను ఖండించాలి. కాంగ్రెస్ మంత్రివర్గం నిర్బంధ విధానమును బలపర్చు యీ పంథా నుండి మరలునట్లు ఆందోళనజేయాలి. పోలీసు నిర్బంధ విధానమును ఓడించుటకు, ప్రతివర్గంయొక్క న్యాయసమ్మతమైన కోర్కెలను యువకులం బలపర్చాలి అట్టి పోరాట శక్తుల కండగా ప్రజలను సమీకరించాలి; అప్పుడే నేటి ఆర్డినెన్సు రాజ్యమును ఆపగలం. ప్రజల పౌరసత్వ హక్కులను కాపాడగలం. ఇది స్వతంత్ర కాముకులైన యువకులందరి కనీసబాధ్యత.

★

మా మాట

ఆంధ్ర విద్యార్థులం, యువకులం మన వుద్యమాలను సమన్వయపరచి ముందుకు కొనిపోవుటకు మనకొక మాస పత్రిక యుండవలయునని చాలకాలమునుండి కలలు గంటున్నాం 1938 వ సంవత్సరములో విద్యార్థివుద్యమం తరపున పత్రికనొకదానిని నడుపుటకుప్రయత్నించినా, రెండు సంచికలతో ప్రచురణ కట్టిపెట్టవలసి వచ్చింది నేటి 'నవయుగ' ఆగమనంతో మన వుద్యమాలకు పత్రికలేదనే కొరతతీరింది. మనకలలు నిజమయ్యాయి

కాని, నేటిపరిస్థితులలో పత్రికా నిర్వహణ సులువైన సమస్యకాదు ఒకప్రక్క కాగితం కరువు, మరియొక ప్రక్క వెయ్యిప్రతులుదాటి ముద్రించరాదని 'నవయుగ' వెలువడకమునుపే ఈ నిర్బంధాలు, అన్నింటినీమించిన ఆర్డినెన్సురాజ్యం. ఎటుజూచినా నిర్బంధవిధానం తాండవించే యీ పరిస్థితులలో 'నవయుగ' ప్రచురణకు సాహసించాము ఆంధ్రవిద్యార్థులకు, యువకులకు 'నవయుగ' అంకితమైపోతే వారివుద్యమాలను ముందుకు కొంపోవటంలో 'నవయుగ' తనపాత్రను నెరవేర్చితే, 'నవయుగ'కు ఎట్టి అవంతరాలూ రావు ఈ నిర్బంధాలనూ, నిషేధాజ్ఞలనూ సరకుజేయక 'నవయుగ' ముందుకుపోతుంది ఆర్థికచిక్కులుండబోవు విద్యార్థి, యువజనుల ఐక్యతయే 'నవయుగకు' పుక్కు కవచం. ఈ మహాశక్తితోనే నిర్బంధాజ్ఞనలనెల్ల పటాపంచలు చేయగలుగుతుంది.

'నవయుగ' విప్లవయుగంలో ప్రచురించబడుతోంది ఎటుజూచినా కార్మిక, కర్షక సంస్థానప్రజా, విద్యార్థిపోరాటాలే ఈ మహావుద్యమ జ్వాలలతో భస్మీపటల మవకుండుటకు సామ్రాజ్యవాదులు నూతనకుట్రలు పన్నుతున్నారు తమతొత్తులైన సంస్థానాధీశులను పైకెత్తుచూ, సంస్థానాలలో పాతుకు పోజూస్తున్నారు రోజురోజుకు వ్యాప్తి నొందుచున్న కార్మిక, కర్షక పోరాటాలకు బెదరి, వాటిని రక్తపుటేరుల్లో ముంచెత్తుతున్నారు ప్లాను తరువాత ప్లాను ప్రకటించి హిందూ-ముస్లింల మధ్య అంతర్యుద్ధమును రెచ్చగొడుతున్నారు 'నవయుగ' ఈకుట్రలన్నిటినీ నిర్భయంగా బహిరంగ పర్చుతుంది. సామ్రాజ్యవాదులను, వారి తొత్తులైన సంస్థానాధీశులను సాగనంపుటకు జరుగు ప్రతి పోరాటాన్ని బలపర్చుతుంది ఇట్టి పోరాటాలలో విద్యార్థులు, యువకులు తమ పాత్రలను నిర్వర్తించు

నట్లు నవయుగ కృషిసల్పుతుంది స్వతంత్ర సముపార్జనకు భారతజాతి జరపవలసిన అంతిమ పోరాటమునకు యువకులను, విద్యార్థులను ఆయత్త పర్చుతుంది రాజీ మార్గాలగాక విప్లవ బాటను విద్యార్థి, యువజనులు అనుసరించునట్లు 'నవయుగ' కృషిసల్పుతుంది

నేడు మన సమాజంలో యువజనుల స్థితి అధ్వాన్నంగా వుంది కోట్లకొలది యువకులు విశ్రాంతి అంటేఏమిటో ఎరుగక పగలనక, రేయనక పొలములలోను, కార్మాగారములలోను శ్రమజేస్తున్నారు శ్రమకుతగిన ఫలితంశూన్యం విద్యావసతులు లేవు ఆటపాటల వసతుల విషయం యిక చెప్పపనిలేదు 'నవయుగ' ఇట్టియువకు లందరూ సంఘాల ద్వారా సౌఖ్య ప్రదమైన జీవితం కొరకు, వుచితవిద్యా సౌకర్యముల కొరకు జరుపు పోరాటములనెల్ల బలపర్చుతుంది. ఇట్టిపోరాటములకు అండగా ఇతర ఉద్యమాలు తోడ్పడునట్లు కృషి సల్పుతుంది

విద్యాలయములలోని విద్యార్థుల స్థితిగతులగూర్చి ఎంత తక్కువచెబితే అంతమంచిది ప్రభుత్వ యంత్రములో జాతీయనాయకులు అధికారంలోవున్నా అమలునందున్నది సామ్రాజ్యవాద విద్యావిధానమే నేటికీ రాజకీయ భావములు కల్గియుండుటదోషమే! పేరుకు విద్యాలయాలున్నా లోపల విద్యాబోధనకు అవసరమైన కనీస సౌకర్యములు శూన్యం. విద్యార్థుల దేశభక్తియుతమైన విద్యావిధానంకొరకు, విద్యాలయములలో ప్రజాస్వామిక సూత్రముల నమలు జరుపుటకు జరుగుప్రతిపోరాటమునూ 'నవయుగ' బలపర్చుతుంది. ఇట్టి ఆందోళన నంతనూ సక్రమ మార్గాన నడుపుటకు శక్తికొలదీ కృషిచేస్తుంది

ఇక్లేనేడు యువకులం నిరుద్యోగ రాక్షసికి బలికానున్నాం లక్షలు నిరుద్యోగులై బజార్లవెంట బయల్వెడలనున్నారు నిరుద్యోగ రాక్షసిని పోరాడుటకు నేడు వివిధ డిపార్టుమెంట్లనుండి తొలగింపబడుతున్న మధ్యతరగతి, కార్మిక. యువకుల హక్కులరక్షణకు 'నవయుగ' నిలబడుతుంది. నిరుద్యోగ రాక్షసికి యువకులు బలిగాకుండునట్లు 'నవయుగ' పాటుబడుతుంది

అంతర్జాతీయ యువజనసమాఖ్య నిర్మాణముతో యువజనోద్యమం నూతనదశలో ప్రవేశించింది ప్రపంచంలో వివిధదేశములలోని యువకులమధ్య సన్నిహిత సంబంధాల నేర్పరచుకోవాలనీ, తద్వారానూతన యుద్ధాలను సామ్రాజ్యవాద మురాలు రెచ్చగొట్టకుండా జూడవలయుననెడి భావాలు యువజనులలో రోజురోజుకు బలపడుతున్నాయి. 'నవయుగ' ఇట్టి ఉన్నతాశయములతో ప్రపంచ యువకుల ఐక్యత నిర్మించుటకు ఇతరదేశముల యువజన వుద్యమాలనుగూర్చి, వాటి పోరాటములనుండి ఆంధ్ర యువకులం పాఠములుతీసికొని మనస్వతంత్ర పోరాటమును ముందుకు గొనిపోవుటకు 'నవయుగ' కృషిసల్పుతుంది

ఒకటేమిటి ! 'నవయుగ' దేశాభ్యుదయమునకు యువజన, విద్యార్థి వుద్యమాభివృద్ధికి తోడ్పడు ప్రతి చర్యను, మార్గమును బలపర్చుతుంది విద్యార్థి యువకులు ఆమార్గమును అనుసరించునట్లు జూస్తుంది ఇట్టి పంథాను అనుసరించుటలో 'నవయుగ'కు పార్టీ, పక్షవిభేదములు వుండవు వున్నతాశయాలకు విద్యార్థి యువజనులను ఐక్యముచేయు మార్గమును అనుసరించుటయే 'నవయుగ' పంథా ఇదే నవయుగ నిర్మాణమునకు 'నవయుగ' అనుసరించు రాజబాట ఈ కార్యక్రమమును అనుసరించి ముందుకుపోవు 'నవయుగ' కృషికి విద్యార్థి యువజన సోదరులు తోడ్పడతారని ఆసిస్తున్నాము.

(7వ పేజీ తరువాయి)

విజయవంతముగా నడచుగాక !

సుప్రసిద్ధ ఆంగ్లదినపత్రిక 'హిందూ' సంపాదకులు కె శ్రీనివాసన్ గారు

13వ తేదీ మీజాబుకు వందనములు. మీపత్రిక విజయవంతముగా నడుచుగాక యని ఆశీర్వదిస్తున్నాను

కె శ్రీనివాసన్

★

సోదరకలహాలకు పూనుకొంటున్న రత్నగర్భ సంతతికి మార్గం చూపాలి

అభ్యుదయ రచయితా—కవితా విమర్శకులైన డాక్టరు రాంబాబుగారు.

"నవయుగ"కు స్వాగతం!

అస్వతంత్ర బాధనుమరచి, నిరంకుశ ప్రభుత్వ మాయోపాయాల్లోపడి సోదర కలహాలకు పూనుకొంటున్న రత్నగర్భ సంతతికి-యువజన, విద్యార్థి, పురోగాములకు, సరైన విశ్వశ్రేయో దాయకమగు మార్గం చూపుతూ, విద్య, విజ్ఞాన ఆరోగ్య, సాహిత్య, రాజకీయ, సాంఘికరంగాల్లో అభ్యుదయ పథం స్పష్టీకరిస్తూ, చైతన్య జ్యోతితో ప్రజలను ముందుకు తీసుకుపోతూ, "నవయుగ" ప్రజాభిమానాన్ని చూరగొంటుందని ఆశిస్తున్నాను.

డాక్టరు రాంబాబు.

సందేశాలు

ఆంధ్ర యువజన, విద్యార్థుల మాసపత్రికగా
వెలువడు 'నవయుగ' ను ఆహ్వానించుతూ
పెద్దలు పంపిన సందేశాలు.

★

సర్వసమానతపై ఆధారపడిన నూతన యుగాన్ని నిర్మించండి

సుప్రసిద్ధ నాటక కర్త, విమర్శకులు అయిన శ్రీ గోపాలరాయ శర్మగారు.

ఆంధ్ర యువజన విద్యార్థులోక పత్రిక నడుపుతున్నందుకు సంతోషించుచున్నాను. నేడు జీవిత రంగంలోని ప్రతి సమస్యమీద నిర్మాణ యుతమైన నాయకత్వమెంతో అవసరం. కాని మన దురదృష్ట వశాత్తు మన నాయకులు నాయకత్వం వహించడంలో విఫలులయ్యారు. దారిద్ర్యము, ధనిక తత్వమును రూపుమాపి సర్వసమానతపై నాధారపడిన ఒక నూతన యుగాన్ని నిర్మించవలసిన బాధ్యత స్వాతంత్ర్య పోరాటంలో నాయకత్వం వహించి ప్రజలను నడుపవలసిన బాధ్యత నేటి యువకులపైన, విద్యార్థులపైన ఆధారపడి యున్నది. "నవయుగ" యిందుకు తోడ్పడ గలదని హృదయ పూర్వకంగా నమ్ముచున్నాను. కాళిదాసకవి అన్నట్లుగా "మనం వయస్సునందుపిన్నవారమైనా విజ్ఞానమునందు ఆత్మశక్తియందు కూడ పిన్నవారముకాదు"

గోపాలరాయశర్మ.

★

ఆంధ్రసంస్కృతికి ఉత్తేజన మిచ్చుగాక

ఆంధ్రవాఙ్మయ పితామహులయిన శ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు.

మీరు ఈనవయుగంలోని ఆంధ్రయువకులా, ఆంధ్రవిద్యార్థులా అభ్యుదయమునకై చేయు ప్రయత్నాలను అత్యధికానందంతో అభినందిస్తున్నాను.

తమ ఈ 'నవయుగ' జయావహంగా ఆంధ్రప్రజలకును, ఆంధ్రసంస్కృతికిని ఉత్తేజనమిచ్చుగాక. ముఖ్యంగా 'నవయుగ' విజ్ఞానదృష్టికి దూరమైన పల్లెటిప్రాంతాల ప్రజలను సమీకరించి వారి అభివృద్ధికి సర్వతోముఖంగా పాటుపడవలెనని నా అభిలాష.

'నవయుగ' లాంటి పత్రికలు వందలూ వేలూ బయలుదేరినా, తరుగని కార్యజాతం ఈనాటి ఆంధ్రదేశంలోవుంది. కాబట్టి మరో పత్రికకూడా ఎందుకూ ?-అనే ప్రశ్న రాదనే నానమ్మకం. అయితే 'నవయుగ' ప్రవర్తకులు కార్యసిర్వాహణోత్సాహంలో చిరస్థాయినొంది-శాశ్వతంగా ఉపకరించగల-ప్రాచీనయుగపు సంస్కృతి చిహ్నములు-అంతరింపనట్లు శ్రద్ధవహింపవలసి యున్నది. దీనిని తాము మరచిపోవరని నా విశ్వాసం.

పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి.

★

మీ సానుభూతి మా కానందాన్ని కలిగించింది, కాని మీ ఐక్యత మమ్మల్ని మహదానందంలో ముంచెత్తుతుంది

భారత దేశములోని వీట్‌నామ్ రిపబ్లికన్ ప్రతినిధి
మో-తే-చౌ గారు

మిత్రమా !

మీరు 20 వ, తేదీన వ్రాసినజాబు చేరింది. మా దేశం కోసం మీరు తీసుకున్న శ్రద్ధాశ్రమలు నన్ను ముగ్ధుణ్ని చేశాయి. ఇండో-చైనాలో స్వాతంత్ర్యంకోసం ప్రాణాలను త్యాగంచేసే ధీర హృదయాలకు మీ కృషి చేరుతోంది. పీడిత మానవజాతుల మధ్య అగాధాలులేని ఐక్యతుందనేది నగ్నసత్యం. ఒకే అదర్శ ఆశయాలకోసం రణరంగానికి బానిసజాతులు చేయి, చేయి కలిపి ముందుకుపోవుట ఏమహాశక్తి అయినా అడ్డగించలేదు.

మీ 'నవయుగ' ప్రథమసంచికకు నాసందేశాన్ని పంపించమని అడిగారు. మీ పత్రిక పేరే మన మనుసరించవలసిన సరియైన మార్గమును సూచించుతుంటే నేజెప్పేదేమిటి ? ఈ నవయుగం, ప్రజాయుగం. ఐక్యత సౌభ్రాతృత్వంతో స్వాతంత్ర్యపోరాటం సాగించి బానిస సంకెళ్ళను భేదించి తమను, తాము మానవాభ్యుదయంకోసం పరిపాలించుకొనుటకు పోరాడే నవయుగమిది. విద్యార్థుల విధ్యుక్తధర్మం.

ప్రపంచ యువక ప్రతినిధులకు మా స్వాగతం

ఫిబ్రవరి 10, భారత విద్యార్థులకు, యువకులకు మరుపు రాని దినం 4 కోట్ల 60 లక్షలమంది ప్రపంచ యువకులకు ప్రాతినిధ్యం వహించు ప్రపంచ యువజన సమాఖ్య భారత దేశంలోని వివిధ వర్గయువకుల జీవిత పరిస్థితులను పరిశీలించుటకు పంపిన రాయబారవర్గం, భారతదేశంలో అడుగిడిన రోజది ప్రపంచయువజన సమాఖ్య, బానిసప్రజల స్వాతంత్ర్యమునకు, పుట్టిననాటినుండి కృషిసలుపుతోంది బానిసదేశములలోని విద్యార్థుల, యువకుల పోరాటములను గూర్చి ప్రచారంచేయుటకు, స్వాతంత్ర్యదేశములలోని యువకులు బానిసప్రజల స్వాతంత్ర్య ఉద్యమములను బలపర్చుటకు "కలోనియల్ బ్యూరో" అను ఒక ప్రత్యేక కమిటీని నియమించింది దక్షిణాఫ్రికాలో ఫాసిస్టుస్మట్సు భారతీయుల కనీస పౌరహక్కులను ధక్షించుచున్నప్పుడు ప్యారిస్‌లో సమావేశమైన ప్రపంచ యువజనసమాఖ్య స్మట్సు ప్రభుత్వచర్యను ఎలుగెత్తి ఖండించింది భారతీయుల పోరాటమును బలపర్చింది ప్రతి స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలపర్చు మచ్చలేనిచరిత్ర యుండబట్టే ప్రపంచ యువజన ప్రతినిధి వర్గమును ఆహ్వానించుచు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లక్నోలో యిట్లు ప్రశంసించుట జరిగింది "పక్షములతోను, ద్వేషములతోను చీలిపోయి యున్న యీప్రపంచంలో ప్రపంచ యువజన సమాఖ్యలాంటి సంస్థలు ఉద్భవించటం ఎంతేని శుభసూచకం ప్రతినిధి వర్గంలో సభ్యులుగా యిచ్చటకు వచ్చినవారందరూ మిత్ర రాజ్య సమితిలో భారతీయ పోరాటాన్ని బలపర్చిన దేశములకు చెందినవారని చెప్పుటకు సంతోషించుచున్నాను " ఇదే సభలో శ్రీమతి విజయలక్ష్మి దక్షిణాఫ్రికా భారతీయుల పోరాటమునుబలపర్చుచు ప్రపంచ వజనసమాఖ్య వివిధ దేశములలో జరిపిన ఆందోళనకు ప్రత్యేక అభివందనములు తెలిపింది. ఇట్టి చరిత్రవెనుకగల ప్రతినిధివర్గం ఎచ్చటకు వెళ్ళినా పార్టీభేదములు మరచి అన్నివర్గముల నాయకులు, యువకులు ఆహ్వానించుట ఆశ్చర్యమా !

ప్రజానాయకుల ఆతిధ్యం

ప్రతినిధివర్గం భారతదేశంలో దిగీదిగటంతోనే పండిత నెహ్రూ వారినాహ్వానించాడు ప్రతినిధివర్గం భారతదేశంలో వివిధ విషయములను పరిశీలించుటకు తాచేతనైనంత సహాయమంతయుచేయ మాటయిచ్చాడు ఒకపూట ప్రతినిధి వర్గంతో విందారగించి తనచే నూతనంగా రచింపబడిన (discovery of India) అను గ్రంధమును ప్రతినిధివర్గ సభ్యులకు బహూకరించాడు ప్రతినిధివర్గం కలకత్తాలో జరిగిన అఖిలభారత ట్రేడ్‌యూనియన్ మహాసభకు హాజరైనారు. వీరి నాహ్వానించుటకు ఏర్పాటుచేయబడిన 15 వేల మంది విద్యార్థుల, ప్రజల సమావేశమునకు అధ్యక్షత వహించుచు శ్రీ యస్ ఎ. డాంగే యిట్లు అహ్వానించాడు. "ఈ ప్రతినిధివర్గ సభ్యులు ఇతర పరాయిదేశస్తులుగా మనదేశమునకు వచ్చినవారుకాదు వీరొక ఉత్తమరకమైన వ్యక్తులు మన స్వాతంత్ర్య పోరాటమునకు సహాయం చేయుటకు ప్రపంచ శాంతికి కృషిచేయుటకు యీ ప్రతినిధివర్గం వచ్చింది."

ఇట్లే ప్రతినిధివర్గం కాలిడినచోటనెల్లా వివిధ వర్గములకు సంబంధించిన వ్యక్తులు ముందుకొచ్చారు లక్నోలోని స్వాగత సభకు లక్నో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ మహారాజ్‌సింగ్ అధ్యక్షత వహించుచు ఇట్లు అన్నారు.

"ప్రపంచ యువజన ప్రతినిధులుగా మన ముందున్న వ్యక్తులనుచూస్తే ప్రపంచంలోని ప్రజాస్వామ్య భావములతో నిండియున్న యువకులెల్ల, స్వాతంత్రముకొరకు పోరాడుచున్న భారత ప్రజలవెనుక సమీకరింపబడుతున్నారని స్పష్టమవుతుంది "

'చదవటం' మాత్రమే అసలు సరియైనదికాదు. విజ్ఞాన మందిరద్వారం ధనతృష్ణతో మూసివేయబడింది. నీవు నీ కుటుంబం ఆకలితో అల్లాడుతుంటే నీవెట్లు చదువగలవు? వలసదేశ యువకులు విజ్ఞానమార్గ అడ్డుకట్టల్ని తెగగొట్ట టానికి సర్వత్యాగాలు చేయడం తప్ప వేరే మార్గంలేదు అనైక్యతే మీ అపజయాలకు మూలకారణం. నిన్ను దోచు కొని అణచేవారే నీ గర్భశత్రువులుకాని, నీ దేవుడిలాగే ఇంకో దేవుణ్ని పూజించేవారు నీకు శత్రువులుకారు. ఒకే దోపిడీకి గురిఅయ్యే మీరంతా ఒకే ఆశయంకోసం పోరాట మున ఐక్యమవ్వండి. నీ హక్కులను హతమార్చేవారే నీ పగవాండ్లు. ఒకే ఆదర్శాలతో నిండిన మీరు అర్థంలేని అనవసర ద్వేషాలతో విడిపడరాదు మా పోరాట సాను భూతి ప్రదర్శన సందర్భంలో మీరు, మేము ఏ మతానికి ఏ జాతికి చెందామనే ఆలోచన లేకుండానే మీఅంతట మీరే వాలంటీర్లుగా ముందుకొచ్చారు కలకత్తా వీధుల్లో రక్తాన్ని చిందించారు అదే దృక్పథాన్ని మీదేశంలో మీ సోదరుల ఎడల ఎందుకు ప్రదర్శింపరు ? మీ సానుభూతి మా కానం దాన్ని కలుగజేస్తుంది. కాని మీలో మీరు నిర్మించే మహ త్తర ఐక్యత మమ్మల్ని మహదానందంలో ముంచెత్తగల్గు తుంది ఎందుకంటే మీరు మాకిచ్చే సహాయ సానుభూతులు బలాబలాలు మీ దేశంలోని ఐక్యతమీదనే ఆధారపడి వుంటాయి.

మీ జీవితోన్నతికి పోరాడను ఐక్యంకండి! ఎలా పోరా డాలో, జీవితభృతినెలా సంపాదించాలో తెలిసికోవటం నేర్చుకోండి!

ఇదే నా స్నేహపూర్వక సలహా

మిత్రుడు,
మో—తే—చా

★

అంతిమపోరాటానికి 'నవయుగ' ఒక ఆయుధం

'ది స్టూడెంట్' పత్రికా సంపాదకులు సుబ్రతసేన్ గుప్తగారు

"ఆంధ్రరాష్ట్ర విద్యార్థిఫెడరేషన్, 'నవయుగ'మాసపత్రి కను నడిపే శక్తిసామర్థ్యాలను సమకూర్చుకోగలిగినందుకు అఖిలభారతవిద్యార్థి ఫెడరేషన్ ఎంతగానో గర్విస్తోంది తమ న్యాయమైన హక్కులకోసం, ప్రజాతంత్ర విద్యావిధాన సం స్థాపనకోసం, హైదరాబాద్ ఆంధ్ర విద్యార్థులు ప్రతిష్ఠాపించిన పోరాటాలను గమ్యస్థానానికి గొంపోవటంలో 'నవయుగ' ఇతోధికంగా కృషిసల్పుతుందని నా దృఢనమ్మకం.

బ్రిటిషు సామ్రాజ్యవాదుల "విభజించి పాలించు" విధాన ప్రమాదాన్ని విద్యార్థులకు కనువిప్పు అయ్యేటట్లు విద్యార్థి ఫెడరేషన్ 'నవయుగ' ద్వారా ఎక్కువగా కృషి గావిం చాలి

బ్రిటిషు సామ్రాజ్యవాదుల విచ్ఛిన్నకర చర్యలకు వ్యతి రేకంగా, అంతిమపోరాటానికి సన్నిద్ధపడే శ్రామికుల పోరా టాలకు అండగా విద్యార్థిలోకాన్నంతటినీ సంఘటితపర్చాలి ఈ కార్యసాధనకు 'నవయుగ' ఒక శక్తివంతమైనసాధనం

'నవయుగ' నాల్గుకాలాలపాటు వర్ధిల్లాలి!
ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్ జిందాబాద్!

సుబ్రతసేన్ గుప్త

★

మనరక్తాన్నిఓడ్చి స్వాతంత్ర్యాన్ని సాధించాలి

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి ఆనంద భట్టాచార్యగారు

'నవయుగ'కు సుస్వాగతం భారతదేశం జ్యోతిర్మయ నవయుగానికి పయనిస్తోంది విద్యార్థులు తమ మనో గతాభిప్రాయాలు స్వేచ్ఛగా వెలిబుచ్చబోతే పోలీసులాఠీలు, బులెట్లు ప్రత్యక్షమవుతుండగా, కష్టపడే కార్మిక, కర్షకులకు కడుపునిండా తిండే కరువైనప్పుడు, యువకులముందు నిరు ద్యోగపిశాచం తాండవమాడుతూండగా పోరాటం అవస రమా ? లేదా ? అని మీనమేషాలు లెక్కించటమెట్లా ? సర్వతోముఖ పోరాటాన్నిసల్పి, మనరక్తాన్ని ఓడ్చి స్వాతంత్ర్యం సాధించాలి

స్వాతంత్ర్యపోరాట ప్రారంభం ముందెప్పుడోకాదు. పొలంలోని కర్షకుడు, ఫ్యాక్టరీలోని కార్మికుడు, విద్యా లయంలోని విద్యార్థినేడే తనపోరాట శంఖారావాన్ని పూరిం చాడు.

ఆంధ్రవిద్యార్థి, కార్మిక, కర్షక ప్రజానీకం తమగర్భ శత్రువులకు వ్యతిరేకంగా, తమన్యాయమైన హక్కులకోసం ప్రారంభించిన ఐక్యవీరోచిత పోరాటాలకు చేయూతగా ఆంధ్రవిద్యార్థి లోకాన్నంతటినీ 'నవయుగ సంఘటిత పర్చుతుందని ఆశిస్తున్నా

భవిష్యత్తు భారతయువకులసొత్తు!
విప్లవశక్తులు వర్ధిల్లాలి! సామ్రాజ్యవాదం నశించాలి!

భవదీయుడు
ఆనందభట్టాచార్య

(మిగతా 6వ పేజీలో)

ఐక్య ప్రదర్శనలు

ప్రపంచ విద్యార్థి ప్రతినిధులను ఆహ్వానించుటలో భారత విద్యార్థిసంస్థలు తమ విభేదాలను మరచిపోయాయి. ఒకటై కృషిసల్పాయి. ఢిల్లీలో విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసు, ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులతో కలసి ఒక కమిటీ ఏర్పరచబడింది లక్నోలో విద్యార్థి సంస్థల ప్రతినిధులందరూ కలసి ఒకే సభలో ప్రతినిధివర్గమును ఆహ్వానించారు. ప్రతినిధివర్గం ఢిల్లీనుండి కలకత్తాకు ప్రయాణముచేయుచుండగా త్రోవపొడుగునా ఆహ్వానాలే అన్నిచోట్లా పౌరులు, విద్యార్థులు, కార్మికులు ఐక్యంగా తమ తమ సంఘముల బ్యానర్లతోవచ్చారు అసన్‌సాల్‌లో ప్రతినిధివర్గమునకు స్వాగతమిచ్చుటకు ?00 మంది విద్యార్థులు విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసు ఆధ్వర్యమున స్కూలులో సమ్మెచేసి, స్టేషనుకు హాజరైనారు. గయాస్టేషనులో ఉత్తర హిందూదేశపు చలిబాధనుకూడ లెక్కచేయకుండా తెల్లవారుజామున 5 గంటలకు యువజనప్రతినిధుల నాహ్వానించుటకు 3000 మంది ప్రజలు, విద్యార్థులు, కాంగ్రెసు, లీగు, కమ్యూనిస్టు పతాకములతో హాజరైనారు 12 సంస్థల తరఫున ఐక్యంగా ప్రతినిధులకు స్వాగతం యివ్వబడింది


చరిత్రాత్మకమైన ఘటన

యువజన ప్రతినిధివర్గమును ఆహ్వానించుటకు కలకత్తాలో వివిధసంస్థలు కలసి కమిటీని ఏర్పరిచాయి. సభకు 5000 ప్రజలు హాజరైనారు అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ సభ్యుడైన 'దేబుబోసు', జనవరి 21 వీట్‌నామ్ దినోత్సవ సందర్భమున పోలీసు తుపాకీ గుండ్లకు గురియైన 'ధీరరంజన్' శరీరమునుండితీసిన తుపాకిగుండును ఫ్రెంచి ప్రతినిధి అయిన "జీన్ యీ చేషయ్యర్"కు బహూకరించుచు యిట్లుపన్యసించాడు "

"కలకత్తా విద్యార్థులమైన మేము, యీతుపాకి గుండును మీ దేశము తీసుకొనివెళ్ళి ఫ్రెంచి యువకులకు చూపమని కోరుచున్నాము కలకత్తా విద్యార్థులు వీట్‌నామ్ ప్రజల స్వాతంత్ర్యముకొరకు ఎట్లు రక్తమునుధారపోసినారో చెప్పి అట్లే ఫ్రెంచి యువకులుకూడా చేయాలని ఆశించుచున్నామని చెప్ప కోరుతున్నాము." ఉద్రేకంతో ఫ్రెంచి ప్రతినిధి దేబుబోసును కౌగలించుకొని కరతాళధ్వనుల మధ్య యిట్లు ఉపన్యసించాడు

"మీ స్వతంత్రపోరాటమును అతిశ్రద్ధతో గమనించు ఫ్రెంచి యువకవర్గము తరపున మీకు అభివందనములు అందజేయుచున్నాను. ఫ్రెంచిసైన్యము వీట్‌నామ్ స్వతంత్ర ఉద్యమమును అణచజూస్తున్నది. కనుక ఫ్రెంచి ప్రజలకు స్వతంత్రమునుగురించి మాట్లాడుటకు ఎట్టి హక్కు లేదని మీరు భావించుతారని నేను తలుస్తా—కాని నేను

(మిగతా 18 వ పేజీలో)



కలకత్తా కార్మికపేటలలోని కూలీల నికృష్టజీవితాన్ని ప్రపంచ యువజన ప్రతినిధులు పరిశీలించుచున్న దృశ్యం

మీకు ఒక విషయమును స్పష్టంచేయతలచా. నేడు వీట్‌నామ్‌లోని పోరాటమును ఫ్రెంచియువకులు కోరుటలేదు. ఇది ఫ్రెంచిసామ్రాజ్యవాదుల మురా కుట్రమాత్రమే కొద్దివారాల క్రితమే ప్యారిస్‌లో ఫ్రెంచి యువజనసంఘములన్నియూ వీట్‌నామ్ స్వతంత్ర ఉద్యమముపై దాడిని ఖండించుచూ తీర్మానించినవి ఫ్రాన్సుయొక్క శాంతి, స్వాతంత్ర్యము మేము పవిత్రమైనదని గుర్తించుతాము గనుక వీట్‌నామ్ యొక్క స్వతంత్రమునుగూడా ఫ్రెంచియువకులు పవిత్రమైనదిగా గుర్తించుతారు" యువజనప్రతినిధివర్గం కలకత్తా నుండి ఫిబ్రవరి 19 న బయలుదేరి మద్రాసువెళ్ళారు ఆంధ్ర దేశంలో మెయిల్ ప్రవేశించినది మొదలు ప్రతి స్టేషన్‌లోను స్వాగతమే విచారకరమైన విషయ మేమంటే విద్యార్థి కాంగ్రెసుప్రతినిధులు అనేకచోట్ల ప్రపంచ యువజనప్రతినిధులను ఆహ్వానించుటకు తిరస్కరించారు స్టేషన్‌కు వచ్చిన చోటల్లా ఐక్యంగా యితర సంఘములతోపాటు ఆహ్వానించుటకు కూడా అంగీకరించలేదు ఈపద్ధతి ప్రపంచ యువజన ప్రతినిధులముందు మన విభేదములను ప్రదర్శించు కొనుట తప్ప మరెందుకూ తోడ్పడదు విజయనగరం, విశాఖపట్టణాలలో విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసు సభ్యులు వేర్వేరుగా ఆహ్వానించారు సామర్లకోటలో విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి కాంగ్రెసు నిమ్నజాతి విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థులు ఆహ్వానించారు ప్రతినిధులకు కొన్ని బహుమతుల నిచ్చారు రాజమండ్రి పట్టణంలోని 12 సంఘముల తరఫున 500 మంది స్టేషనుకువచ్చి ఆహ్వానించారు గోదావరి, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు, పవరుపేట, తెనాలి, బాపట్ల, మున్నగు చోట్ల నడిరేత్రయినా వందల కొలది యువకులు విద్యార్థులు యువజన ప్రతినిధులకు స్వాగత మిచ్చుటకు వచ్చారు. బెజవాడలో విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు, వెయ్యిమందికి మించి స్టేషనుకు వచ్చారు బాపట్ల మొదలుగాగల ప్రాంతములలో నడిరేయి అగుటచే కొందరు ప్రతినిధివర్గమును చూడలేక నిరాశతో తిరిగి పోవలసి వచ్చినదికూడా

దేశమంతటా, అన్నిపక్ష నాయకులనుండి, విద్యార్థియువకులనుండి, యింతప్రేమకు, గౌరవమునకు పాత్రులయిన యీ యువజన ప్రతినిధులెవరు ?

1. మారియస్ ఎలిసెన్ (డెన్మార్కు)

ప్రతినిధివర్గనాయకుడు జర్మనులకు వ్యతిరేకంగా జరిపిన డెన్మార్కు ప్రజల పోరాటములో ప్రముఖనాయకులలో ఒకడు. 'Information' (వార్త) అనే రహస్య పత్రికను స్థాపించాడు 1944 అక్టోబరులో పట్టుబడి 1945 మే వరకు జర్మన్ల క్రింద నిర్బంధంలో వుంచబడ్డాడు. నేడు 'Information' అనే యువజన దినపత్రికకు సంపాదకుడు. రాడికల్ యూత్ సంఘ సభ్యుడు.

2. ఓల్గా చక్ చోట్నికా (సోవియట్ యూనియన్)

సోవియట్ బాలబాలికల దినపత్రికయైన "కంసోమాలస్కాయా ప్రవడా"యొక్క మాజీ సంపాదకురాలు యుద్ధ విలేఖరిగా అనేక యుద్ధరంగాలలో సంచారం చేసింది. ప్రపంచయువజన సమాఖ్యనిర్మాణమునకు ఎన్నుకొనబడిన కమిటీలో సోవియట్ ప్రతినిధి, నేడు ప్రపంచ యువజన సమాఖ్యచే నడుపబడు World youth రష్యన్ భాషా ముద్రణకు సంపాదకురాలు

3. రిజ్‌కోటియోర్ (యుగోస్లావియా)

యుద్ధానికి పూర్వం విద్యార్థి ఉద్యమంలో ముఖ్య కార్యకర్తలలో ఒకడు. జర్మనుల చేజిక్కి 2½ సం॥ శిక్ష అనుభవించాడు పారిపోయి టిటో గెరిల్లాలలోచేరి పోరాడాడు 'కెప్టెన్' గౌరవమును సంపాదించాడు ఇంజనీరింగు కళాశాలలో తిరిగి చేరాడు ప్రపంచ విద్యార్థిసంఘ కార్యవర్గసభ్యుడు, 20 లక్షల యుగోస్లావియా యువకుల ప్రతినిధి

4. జీన్ లూటిషయిన్ (ఫ్రాన్సు)

కార్లపరిశ్రమలోని మెకానిక్కు యుద్ధకాలంలో జర్మనులతో పోరాడిన (Young Peopel's Association) నాయకుడు 1942 విషీ పోలీసులచే పట్టుబడి 2 ఏండ్లు జైలుజీవితం గడిపాడు. 1944 లో జర్మన్ నిర్బంధంలో నుంచబడ్డాడు

ప్రజాస్వామిక ఫ్రెంచి యువజనసంఘ నాయకులలో ఒకరు 3 లక్షల ఫ్రెంచియువకుల ప్రతినిధి.

ఈ ప్రపంచ యువజన ప్రతినిధివర్గం మార్చి 19,20లో మన ఆంధ్రదేశం రానున్నారు వారికిదే. మా సుస్వాగతం. ఆంధ్ర విద్యార్థులకు, యువకులకు ఐక్యమై ప్రతినిధివర్గాన్ని ఆహ్వానించమని యిదే మా విజ్ఞప్తి

△

ఆంధ్ర విద్యార్థి యోధుల్లారా!

క్రర్కశ పోలీస్ కసాయిపాలనపు
లారీదెబ్బకు గుండెలు యిచ్చి
నేటి బాలురకు ప్రాణమున్నదని
రుజువొనరించిన అజేయులారా
ఆంధ్ర విద్యార్థి యోధుల్లారా!
కలకాలం వర్ధిల్లండోయ్!!
అతినికృష్టపు పడపోతతో.
వెతజెందిన విద్యార్థి జాతికి
ప్రతి విద్యార్థి కిశోరు ప్రాణం
వికసించే స్వేచ్ఛా కుసుమం

"మేల్కొన్నది విద్యార్థి జాతిని
చుల్కనగా చూస్తారా?
ఇదుగో మాకవోష్ణ రక్తపు
నిర్ఝరిలో ముంచేస్తాం"
అంటూ నిరంకుశ పోలీస్
మర తుపాకులను
నల్లపాషాణ గువ్వ రాళ్ళతో
చిపుకుచిపుకుమని తూట్లొడిచారా?
ఆంధ్ర విద్యార్థి యోధుల్లారా!
కలకాలం వర్ధిల్లండోయ్!!

అన్నదమ్ము లొండొరులూ
ఐక్యబాట విడనాడీ
పెడదారులు బడితే
పడపోత పిశాచమ్
నాశన మౌతుందా?
పీల్చిపిప్పి జేస్తుందని
కలవండని ఘోషిస్తూ
లారీలకు గుండె లొగ్గారా?
ఆంధ్ర విద్యార్థి యోధుల్లారా!
కలకాలం వర్ధిల్లండోయ్!!
బాలురు బాలికలు
కరము కరము కలిపి
కాంగ్రెసు ఫెడరేష
నైక్య శక్తికిక నడ్డులేదని
విద్యార్థ్యుద్యమ ప్రూతచరితలో

రక్తంతో రాసారా?
శక్తెంతో చాటారా?

సమస్త బాలుర హృదయాల్లో
ఆరని మా ఆశాజ్యోతులు
చావులేని చిరంజీవులోయ్
ఆంధ్ర విద్యార్థి యోధుల్లారా,
కలకాలం వర్ధిల్లండోయ్!!

మీచేసిన రక్తతర్పణకు అంజలి
మీత్యాగానికి గుండెదెబ్బకు జోహార్లు

కలకాలం వర్ధిల్లండోయ్!
ఆంధ్ర విద్యార్థి యోధుల్లారా!!

— వేంపాటి వెంకట్రామారావు

★

మేల్కోవోయ్!

ఆంధ్రయువకుడా మేల్కోవోయ్!
భారత జాత్యభ్యున్నతికై
పరపీడనా విమోచనకై
నిరంకుశత్వపు నిర్మూలనకై
స్వరాజ్యంపు సముపార్జనకై
ఆంధ్ర యువకుడా మేల్కోవోయ్
అంధత్వాన్నే ఛేదించోయ్
ప్రజామంత్రులే పరిపాలించే
ప్రస్తుత మద్రాస్ రాజధానిలో
ఆంధ్ర ప్రజలే సౌఖ్యాన్నొందా?
ఆంధ్రరాష్ట్రం నిర్మించగనూ
ఆంధ్ర యువకుడా మేల్కోవోయ్
అజ్ఞానాన్నే విడనాడోయ్
ఆంధ్ర యువకుల నందరినీన్నీ
ఐక్యబాటనే నడిపేటట్టీ
యువజనోద్యమం నిర్మించగనూ
"నవయుగ"పత్రిక సాయంబందీ
నవయువకుడా మేల్కోవోయ్
"నవయుగ"పత్రిక అందుండోయ్
డిటెన్షన్లనే నిర్మూలింపా
విద్యార్థుల్నే ఐక్యంచేయా
బానిసవిద్యనె పడద్రోయంగా
భారతమాతకే స్వేచ్ఛన్ గూర్చా
ఆంధ్రవిద్యార్థి మేల్కోవోయ్
అంధత్వాన్నే ఛేదించోయ్
భారత స్వతంత్ర పోరాటంలో
వీరపాత్రనే ధరియించంగా
యువకులనందరి మేల్కొల్పంగా
"నవయుగ"పత్రిక సూక్తులతోటి
వీరయోధుడా మేల్కోవోయ్
పోరాటంలో కురకాలోయ్

— అట్లూరి రంగారావు

ఆంధ్ర యువకుల అభివృద్ధి

సామ్రాజ్యవాదాన్ని భారతదేశాన్నుండి తరిమివేయాలనే దీక్షఎక్కువైంది ఈ దీక్షతోనే యువకులంతా 1930 సత్యాగ్రహవుద్యమంలో జైళ్ళకువెళ్ళారు జైళ్ళలో ఉత్తర దేశ విప్లవవాదులతో పరిచయంగల్గింది అతివాద భావాలను అర్థంచేసుకున్నారు దేశమంతటా ఉవ్వెత్తుగా లేచిన స్వాతంత్ర్యోద్యమం పొంగిచల్లారింది యువకులలో రగుల్కొనివున్న స్వాతంత్ర్యాగ్ని చల్లారలేదు. జైళ్ళనుండి బయటకువచ్చారు బ్రిటిష్ ప్రభుత్వాన్ని సాగనంపాలనే పట్టుదల సడలలేదు. ఒకప్రక్క ప్రపంచంలో ఆరవభాగమైన సోవియట్ రష్యాలో పంచవర్ష ప్రణాళికలద్వారా యువకులు ఎంతో ఆదర్శప్రాయంగా ముందుకుపోతున్నారు రెండవ ప్రక్క చైనాలోని యువకులు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన యువజనోద్యమాన్ని నిర్మిస్తున్నారు. పైరెండుదేశాల యువకులలోని అభివృద్ధి కరమైనమార్పు ఆంధ్రాయువకులను ఆకర్షించింది.

జైళ్ళలో అతివాదుల పరిచయంవల్ల కలిగిన విప్లవ భావాలతో ఆంధ్రాలో యువజనోద్యమానికి శంఖుస్థాపన జరిగింది 1935 సెప్టెంబరులో ప్రథమ ఆంధ్రరాష్ట్ర యువజన మహాసభ విశాఖపట్నంలో జరిగింది. ఆంధ్రలో సంఘటిత యువజనోద్యమానికి పునాది వేయబడింది

ఆటల కార్యక్రమం

ఆనాడు ఆంధ్ర యువకులు అనేక దురభ్యాసాలకు పాల్పడి ఉండేవారు నైతిక పతనం కోడిపందాలు, గొర్రె పొట్టేళ్ళ పందాలు, జూదాలు యువకులకు నిత్యకృత్యాలై ఉండేవి వాటినుండి యువకులను స్వతంత్ర ఉద్యమం వైపుకు మరల్చాలి అనే నినాదంతో ఆటలకార్యక్రమం యువజనసంఘ కార్యక్రమంలో ఒకప్రధాన భాగంగా తీసుకోబడింది అప్పటినుండి అన్ని యువజనసంఘాలు ఆటల కార్యక్రమాన్ని అమలు జరుపుతూవస్తున్నాయి ఆటలు ఆడడం దినచర్య అయింది, ప్రతిగ్రామ యువజనసంఘం ఆటలను ప్రాక్టీస్‌చేసి పోటీలలో పాల్గొనడంద్వారా స్థానిక తత్వాలు దూరం అయాయి యువజనసంఘం ద్వారా తాము అభివృద్ధికి పోగలమని గ్రహించారు. ఆటల కార్యక్రమం తప్పక జయప్రదం చేయాలనే పట్టుదల హెచ్చింది ఈ పట్టుదల మూలంగానే ఆంధ్రలో యువజనసంఘాల ఆధ్వర్యాన ఆటలపోటీలు దిగ్విజయంగా జరుగుతున్నాయి

మనజాతీయ ఆటలైన చెడుగుడు ఉప్పుపట్టి, కొక్కొ మొదలైనవాటిలో నిపుణతను అభివృద్ధిచేసి మన జాతీయ సాంప్రదాయాలను నిలబెట్టాలనే దీక్షతో యువజనసంఘాలు పని చేస్తున్నాయి చెడుగుడు మోటుఆటఅయినా యువకులు ఆ ఆటను సరిదిద్ది కొత్తపద్ధతులలో ప్రాక్టీస్‌చేసి ఎంతో నిపుణతను పెంచారు కొత్తపద్ధతులను అమలులోకి తేవాలనే ఉద్దేశ్యంతో కృష్ణాజిల్లా యువజనసంఘం "ఆటల — నిబంధనలు" అనే పుస్తకాన్ని 1941 లో అచ్చువేసింది దాదాపు 2000 ప్రతులు అమ్ముడుపోయాయి 1946 సంవత్సరంలో జరిగిన ఆటలపోటీలలో ఆంధ్రదేశం మొత్తంమీద 1500 టీములవరకు పాల్గొన్నాయి యువజన సంఘాల ఆటలపోటీలను చిన్నచూపు చూసేవారు సహితం పోటీలలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. అన్ని పోటీలలోను మొత్తం 4000 మంది ఆటగాండ్రు పాల్గొన్నారు. వ్యాపారదృష్టితో పెట్టబడే చెడుగుడు పోటీలన్నీ దాదాపు లేకుండా పోయాయి. పట్టణాల్లోని యువకులు సహితం మోటు ఆట అనుకునే చెడుగుడిని నూతన పద్ధతులతో ఆడి ఆటలపోటీలలో పాల్గొంటున్నారు. బలమైన ఉద్యమం గల కృష్ణాలో యువజన సంఘం ఒక అడుగుముందుకు వేసింది యువకులను దారుఢ్యంగల వారినిగా చేసేందుకు "దేహదారుఢ్య పోటీలను" ఏర్పాటుచేసింది పోటీలలో మొత్తం 200 మంది పాల్గొన్నారు 40 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు దేహదారుఢ్యపోటీలను ఇంకా ఎంతో ముందుకు తీసుకుపోవాలనే దీక్షతో యువజన సంఘాలు పనిచేస్తున్నాయి

రాత్రి పాఠశాలలు

సమాజంలోని నిరక్షరాస్యతా నిర్మూలనకోసం యువజన సంఘాలు గత 10 ఏండ్లనుండి పని చేస్తున్నాయి పిన్నలు పెద్దలు అనే భేదంలేకుండా అందరూ చదువుకోవాలనే నినాదం ప్రచారం చేయబడుతోంది. రాత్రిపాఠశాలలలో 2 నెలలలోనే చదవడం, వ్రాయడం రావాలనే పట్టుదలతో "మనపాఠాలు" అనే పుస్తకాన్ని కృష్ణాజిల్లా యువజన

వైపు పురోగమిస్తున్నారు ★

వేములపల్లి వెంకటదాసు,
ఆంధ్ర యువజన సంఘ ఆర్గనైజరు.

సంఘం ప్రచురించింది. కొద్దిలోపాలున్నా యీ పుస్తకం రాత్రిపాఠశాలలకు ఎంతో ఉపయోగపడింది. రెండవ భాగాన్ని ప్రచురించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి 46 వసం॥లో ఆంధ్రరాష్ట్రం మొత్తంమీద 150 గ్రామాల్లో 200 రాత్రిపాఠశాలలలో చదువు చెప్పబడింది మొత్తం 4000 మంది చదువుకున్నారు ఇందులో 500 బాలురు, మిగతావారు పెద్దలు, యువకులు. పై కార్యక్రమం వర్షాకాలంలో యువకులకు తీరుబడిగా ఉండే రోజులలోనే అమలుజరుపబడుతోంది వేసవికాలంలోకూడ రాత్రి పాఠశాలలను ఏర్పాటుచేయాలనే దీక్షతో యువజనసంఘాలు కార్యక్రమం వేసుకున్నాయి

సంక్రాంతి కార్యక్రమం

సంక్రాంతి పండుగ సందర్భంలో యువకులలో ఉన్న దురభ్యాసములను పోగొట్టి, అభివృద్ధి వైపుకు మరల్చాలి అనే పవిత్రాశయంతో యువజన సంఘాలు గత 4 ఏండ్ల నుండి పనిచేస్తున్నాయి. ఆఉద్దేశ్యంతోనే యువకులకు శారీరక, వైజ్ఞానిక కార్యక్రమం ఇవ్వబడింది సంక్రాంతి ఒక పర్వదినం అదేరూపంలో మనపెద్దలు ఆచరిస్తూ వచ్చారు. కాని రానురాను పర్వదినం సమాజ జీవనంలో ప్రమాద దినంగామారింది తాగడం, జూదమాడడం, కోళ్ళ, గొర్రెల పందాలు వేయడంగా మారిపోయింది దురలవాట్లనుండి ప్రజలను మరలించి పర్వదినంగా చేయాలనే ఉత్కృష్టాశయంతో పైకార్యక్రమం అమలు జరుపబడుతోంది 47 జనవరి 13, 14 వతేదీలలో జరిగినసంక్రాంతి కార్యక్రమంలో దాదాపు 400 టీములు ఆటలలో పాల్గొన్నాయి 2 లక్షల మంది ప్రజలుచూచి. ఆనందించారు. కొన్నిగ్రామాలలో పూర్తిగా కోడి పందాలు, జూదాలు మొదలైనవి ఎత్తివేయబడ్డాయి ఈవిధంగా యువజనసంఘాలు మొత్తం సమాజ జీవితాన్నే కొత్తరూపంలో సరిదిద్దటానికి కృషిచేస్తున్నాయి. గ్రామాలలోని పెద్దలు చాలామంది ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదించి జయప్రదం చేయడానికి చేయూత నిస్తున్నారు.

వైజ్ఞానిక కార్యక్రమం

నాటకాలు. బుర్రకథలు, చిత్రవిచిత్ర వేషాలద్వారా ప్రజలలో ఉన్న మూఢఆచారాలను, మూఢభావాలను తొలగించాలి ప్రజల నిత్య జీవితానికి అవి ఎలా అడ్డువస్తున్నాయో నిరూపించుతూ అనేక నాటకాల ద్వారా. చిత్రవేషాలద్వారా ప్రచారం చేయబడుతోంది. ఎన్నోవేలమంది ప్రజలు వీటిని చూచి ఆనందిస్తున్నారు. వితంతువులుకూడా వివాహం చేసుకోడానికి హక్కుందని ఆచరణలో నిరూపించి, ఆ ఆశయంకోసం సర్వస్వాన్ని త్యాగంచేసిన కందుకూరి వీరేశలింగంగారి 'ప్రహసనాలు' మొదలుకుని, ఈనాడు సమాజంలో ఎన్నో రకాలుగా ఆటంకంగా వున్న జమీందారీ సమస్యను నిరూపించే "ముందడుగు" వరకు ప్రదర్శింపబడుతున్నాయి ఈ ప్రదర్శనాలను ఉత్సాహంతో చూడటమే కాకుండా ఇవన్నీ తమనిత్యజీవిత సమస్యలని ప్రజలు అర్ధం చేసుకున్నారు

ఇంతమందిప్రజలు ఎంతోఉత్సాహంగా చూడడం మద్రాస్ గవర్నమెంటు వారికిగిట్టలా. వెంటనే, రైతు జీవితాన్ని చిత్రించే ముందడుగునాటకంపై నిషేధంఅనే ఆయుధాన్ని సంధించారు ముందడుగును ఎక్కడా ప్రదర్శించరాదంటూ తాము ఒక ఘనకార్యం చేసామని భుజాలుఎగురవేశారు కాంగ్రెస్ మంత్రివర్గం హయాంలోనైనా నిషేధం పోతుందని ప్రజలు విశ్వసించారు నిషేధం తొలగించాలని ఆందోళన చేసారు రాయబారాలు నడిపారు. కాని కాంగ్రెస్ మంత్రివర్గం ససేమిరాఅంది యువజనసంఘాలు యీ నిషేధంమీద యీనాటికీ ఆందోళన చేస్తూనే ఉన్నాయి. ఈనాడు ఆంధ్రదేశంలో మొత్తంమీద 150 వైజ్ఞానికదళాలు యువజనసంఘ ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్నాయి. అనేక కళారూపాలను ఆకళింపుచేసుకుంటున్నాయి.

వర్ధంతులు

ఆంధ్ర సంస్కరణోద్యమంలో ప్రధాన భాగస్వామియై వితంతు వివాహాలకోసం తన సర్వస్వాన్ని త్యాగంచేసిన యుగపురుషుడు కందుకూరి వీరేశలింగంగారి వర్ధంతులు ప్రతిసంవత్సరం యువజన సంఘాల ఆధ్వర్యాన జరుపబడుతున్నాయి.

పూర్వంనుండి ఆమహాత్యాగి ఏ ఆదర్శాలకోసమై నూతన వాఙ్మయాన్ని సృష్టించాడో, ఆ వాఙ్మయంలో ఒక భాగమైన ప్రహసనాలను పై వర్ధంతి సందర్భంలో స్థానిక యువజన సంఘాలు అనేకచోట్ల ప్రదర్శిస్తున్నాయి ప్రహసనాలు ప్రజల మూఢభావాలను పోగొట్టడానికి చక్కగా ఉపయోగపడుతున్నాయి

కలియుగ భీముడని ప్రపంచఖ్యాతిపొంది బలంలో సాటిలేని యశస్సుపొందిన కోడిరామమూర్తిగారి వర్ధంతికూడా ప్రతిసంవత్సరం యువజన సంఘాలు జరుపుతున్నాయి **47** జనవరిలో జరిగిన వర్ధంతికి ఆయనజీవితాన్ని అచ్చువేసి 1500 పుస్తకాలవరకు అమ్మడం జరిగింది ఈ మహాబలుని పేరుతో వ్యాయామశాలలుకూడ తెరువబడి స్థానిక యువజన సంఘాల అధ్వర్యంక్రింద నడుపబడుతున్నాయి

ఆంధ్ర వాఙ్మయానికి నూతన రూపురేఖలను తీర్చిదిద్దిన యుగపురుషులు గిడుగు, గురజాడవారి వర్ధంతులుకూడ జరుపబడుతున్నాయి పైవారు ఏ యే ఆశయాలకోసం పునాదులు వేసారో ఆ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి యువజనసంఘాలు అహర్నిశలు పాటుబడుతున్నాయి.

బాలసంఘాలు

బాలబాలికలలో ఉన్న చిన్న చిన్న దోషాలను పోగొట్టి అభివృద్ధిపర్చాలిఅనేవుత్తమ ఆశయంతో 1940 నుండి ఆంధ్రదేశంలో బాలసంఘాలు నిర్మింపబడ్డాయి యువజనసంఘాల అనుబంధ సంస్థలుగానే నడుపబడుతున్నాయి అనేక గ్రామాలలో బాలబాలికలు దురభ్యాసాలను పోగొట్టుకొని క్రొత్త క్రొత్త కళారూపాలను నేర్చుకున్నారు బుర్రకథలు, నాటకాలు చిత్రవిచిత్ర వేషాలు సమిష్టిగానం, మొదలైన వాటిని ఆకళింపు చేసుకొని లక్షలకొలది ప్రజలలో ప్రచారం చేస్తున్నారు ఆటలలోకూడ ఎన్నో కొత్త పద్ధతులను కనిపట్టి నిత్య కార్యక్రమంలో ప్రాక్టీస్ చేస్తున్నారు పైకార్యక్రమంతోపాటు శ్రద్ధగా చదువుకోవాలి, శుభ్రముగా ఉండాలి, అనే నినాదాలతో బాల సంఘాలు మొదటినుంచీ పనిచేసాయి జయంపొందాయి బాలసంఘాలను వ్యతిరేకించిన పెద్దలుకూడ యీనాడు వాటిని ఆశీర్వదించి చేయూతనిస్తున్నారు కొన్ని బాలసంఘాలు వ్రాతపత్రికలను నడుపుతున్నాయి వాటిని అన్ని స్థానిక బాలసంఘాలకు పంపుతున్నాయి సంవత్సరచందాలుకూడ ఏర్పాటుచేశాయి

ఈనాటిస్థితి

ఆంధ్ర యువజనోద్యమనిర్మాణం దినదినాభివృద్ధి చెందుతోంది ఈనాడు కృష్ణా,గుంటూరు, ప॥గోదావరి. తూ గోదావరిజిల్లాలలో జిల్లాసంఘాలేర్పడి పనిచేస్తున్నాయి. పై జిల్లా సంఘాలేకాక హిందూ--ముస్లిం ఐక్యచిహ్నంగా, ఆంధ్ర యువకులందరకూ ఆదర్శప్రాయంగా నడుపబడుతోంది కర్నూలులోని ఐక్యయువజనసంఘం నెల్లూరు, విశాఖపట్నంజిల్లాల్లోకూడా కొన్నితాలూకాలలో స్థానిక యువజన సంఘాలేర్పడి పనిచేస్తున్నాయి మొత్తం 30 000 సభ్యత్వంతో 600 స్థానికసంఘాలతో ఆంధ్ర యువజనోద్యమం పనిచేస్తూఉంది జిల్లాసంఘాల ఆఫీసులు, తాలూకా సంఘాల ఆఫీసులుకూడా ఏర్పరచబడి పనిచేస్తున్నాయి వెనుకబడిన జిల్లాలకు, తాలూకాలకుకూడా ఉద్యమం వ్యాపిస్తోంది ఆంధ్రదేశంలోని గ్రామగ్రామానాయువజనసంఘాల్ని స్థాపించాలనే దీక్షతో పనిచేయ కంకణం కట్టుకోవాలి అహర్నిశలూ పాటుబడి ఐక్య యువజనోద్యమాన్ని నిర్మించాలి

ముగింపు

కాంగ్రెస్ మంత్రివర్గం వచ్చింది యువకుల అభివృద్ధికి పాటుపడుతుందని ఆశించాం, వయోజన విద్యాప్రచారం మీద, వలంటీర్ దళాలమీద, ముందడుగుమీద ఉన్న నిషేధాన్ని తొలగిస్తుందని ఉవ్విళ్ళూరాం కాని అభివృద్ధికి పాటుపడడం లేకపోగా అడ్వైజర్ల తెలివితక్కువ నిషేధాలను తొలగించక పైపెచ్చు సమర్థించింది యువజన సంఘాల తరపున మంత్రివర్గం దగ్గరకు మద్రాసువరకు రాయబారాలు నడుపబడ్డాయి. కాని ఫలితం సున్న అయింది పాతనిషేధాలు తొలగించకపోగా కొత్తవాటిని పెడుతోంది కాంగ్రెస్ మంత్రివర్గం. ప్రజలను రక్షించడానికి ప్రజారక్షణ చట్టంప్రవేశపెట్టింది ప్రజారక్షణ ఏమీలేకపోగా యువజనుల పౌరసత్వహక్కుల భక్షణమాత్రం పైచట్టంవల్ల జరుగుతుంది. పూర్వంనుండికాంగ్రెస్నాయకులు జాతీయసైన్యాన్ని తయారుచేస్తాం, బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశాన్నుండి పంపివేస్తామనిచెప్పారు జాతీయ సైన్యాన్ని తయారుచేయకపోగా వలంటీర్కోర్కు ఉన్న కొద్దిఅవకాశాలను — డ్రిల్లు నేర్చుకొనడం మొదలైనవాటిని తుడిచిపెట్టింది ప్రజామంత్రివర్గం ప్రజారక్షణ చట్టంద్వారా, యీనాడు యుగోస్లోవియా ఇండోనేషియా, వీట్నాంలలోని యువకులు ఎన్ని భేదాభిప్రాయాలున్నా ఐక్యమై దేశ భవిష్యత్తుకోసం, పోరాడుతున్నారు ఆంధ్రా యువకులంకూడా ఎన్ని రాజకీయ భేదాభిప్రాయాలున్నా దేశభవిష్యత్తుకోసం, విశాలాంధ్రలో యువకుల అభివృద్ధికోసం ఐక్యమై, పౌరసత్వహక్కులకు భంగం కలిగించే ప్రజారక్షణచట్టాలను ఉపసంహరించుకునేలాచేసి, వెనుకనుండి నాటకమాడించుచున్న సామ్రాజ్యవాదాన్ని వెంటనే బ్రిటిష్దీవులకు పంపాలి పంపగలం అనే ధీమాతో పనిచేయాలని కోరుతున్నాను

వీరగాథ

పరారీ

అనువాదం జగ్గయ్య

1946 మార్చిలో ఫాసిస్టు ఫ్రాంకో జైలునుండి తప్పించుకొని, ఫ్రాన్సుదేశం చేరుకొన్న, 23 సంవత్సరాల స్పానిష్‌యువతి అడిలైడ్ అబార్కా సాహసచరిత్ర. స్పానిష్ విద్యార్థుల ప్రతినిధిగా ప్రేగులో జరిగిన ప్రపంచ విద్యార్థిమహాసభకు హాజరయింది. ఫ్రాంకో మురాను కూలద్రోయుటకు యువజనోద్యమమును నిర్మించి, నడుపుచున్న ధీరయువతి

★

'లావాంబా' ప్రాంతమంతా దాదాపు నిర్మానుష్యమై పోయింది. పోలీసువాళ్ళు—ఇళ్ళు సోదాచెయ్యడం, దోవన పొయ్యేవాళ్ళను ఆపి ప్రశ్నలవర్షం కురిపించడం — ఏమిటో హడావిడిగా తిరుగుతున్నారు. బార్సెలోనా పోలీసు ప్రధాన కార్యాలయం ఉన్న 'వయాలయెటానా' ప్రాంతం మాత్రం చాలా సమ్మర్దంగానూ గందరగోళంగానూ ఉంది. కిటికీలు తలుపులూ అన్నీ మూసేసి — పెద్దరాక్షసిలా కనిపిస్తోన్న ఆ నల్లటి భవనంనుంచి — సాయుధులైన పోలీసులూ ఫాసిస్టు కర్మచారులూ బయటికొచ్చారు.

చుట్టుపట్ల వీధులన్నీ బందుచెయ్యబడ్డాయి. ఎక్కడివాళ్ళనక్కడే ఆపివేశారు. ట్రాముల్లోంచి ప్రయాణీకుల్ని ఎక్కడివాళ్ళనక్కడే దింపివేశారు. 'లాస్ కోర్ట్స్ మెట్రో స్టేషన్' దారికూడా మూసివెయ్యబడింది. ఒక్క సన్యాసినులు (నన్స్) మాత్రం వెళ్ళడానికి అనుమతించారు.

గెరిల్లాలు! గెరిల్లాలు!! స్పానిష్ ప్రజలంతా గుసగుసలాడ్డం సాగించారు. అయితే ఏం జరుగుతోంది? గెరిల్లాల ముట్టడా? కాదు కాదు. యుద్ధం రహస్య యుద్ధం!! ఫాసిస్టు దుండగీంద్రపై అకుంఠిత దీక్షతో రిపబ్లికనులు సాగించే ధర్మయుద్ధం!

ఇవాళ జరిగిన సంఘట్టనకూడా ఈ ఉజ్జ్వల సమరంలో ఒక ఘట్టంమాత్రమే!

1946 మార్చి 6వ తేదీ రాత్రి తొమ్మిది గంటలకు — ప్రత్యేకం స్త్రీలకోసం నిర్మించబడ్డ 'లాస్ కోర్ట్స్' జైలుఖానాలో ఆదుర్దాగా సైరన్ మ్రోగింది. కారణం ఆవేళ ఫాసిస్టు దుండగీంద్ర పన్నాగాలన్నీ ఒకానొక యువతి చేతిలో భగ్నం కావడమే!

స్పానిష్ సంయుక్త సోషలిస్టు యువజన పక్షానికిచెందిన 'అడిలైడ్ అబార్కా' పరారై పోయింది!

ఫాసిస్టు నాయకుడైన ఫ్రాంకో మాడ్రిడ్ నగరంలో అడుగుపెట్టినప్పటికి అడిలైడ్ పదహారేండ్ల పడుచు. సోషలిస్టు యువజన పక్షానికి చెందిన ఈమె వెంటనే రహస్య పోరాటంలో పాల్గొన్నది. కాని దురదృష్టవశాత్తు త్వరలోనే పట్టుబడ్డది. ఫాసిస్టుపార్టీ గెలిచిన ఒకనెల రోజులకల్లా-ఫ్రాంకో అనుచరులీమెయింట్లో ప్రవేశించి-ఈమెను అరెస్టు చేశారు. జబ్బుతో మంచంపట్టిన తల్లిదగ్గరకెళ్ళి, యిలాంటి అరెస్టులు చాలాసామాన్యమైనవనీ తాను త్వరలోనే తిరిగి వస్తాననీ ధైర్యంచెప్పి-ఆమె వాళ్ళతో వెళ్ళిపోయింది.

మాడ్రిడ్ నగరంలో స్త్రీలకై ప్రత్యేకం నిర్మించబడ్డ 'వెంటాస్' జైలుకే అడిలైడ్‌ను నేరుగా తీసుకెళ్ళారు. అప్పటికే ఆవిశాల కారాగారంలో పది, పన్నెండువేలమంది ఖైదీలు క్రిక్కిరిసి ఉన్నారు. ఫాసిస్టు దౌర్జన్యానికి గురియైన అభాగ్యులతో మరొక్కరైనా నివసించడానికి వీల్లేనంత సమ్మర్దంగా ఉందా ప్రదేశం.

అక్కడ రాజకీయ ఖైదీలనుకూడా సామాన్య నేరస్థులతోనూ వ్యభిచారిణులతోనూ కలిపి ఉంచుతారు. ఫాసిస్టు వ్యతిరేకుల నైతికశక్తిని భగ్నంచేయడానికై ఫ్రాంకో అనుచరులు జాగరూకతతో ఆలోచించి పన్నిన పన్నాగమది. వ్యభిచారిణులు సైతం [illegible] రాపాడించేవి. కొందరు రాజకీయఖైదీలు అంటురోగాలకులోనై బాధపడేవారు. కాని వాళ్ళ నైతికబలాన్ని పరిపూర్ణంగా విచ్ఛిన్నంచేయడమే ఫాసిస్టుల పరమాశయం. [illegible] గర్భవతులైన ఫాసిస్టు వ్యతిరేకులందరూ యీపరీక్షల్లో జయప్రదంగా నెగ్గగలిగారు.

అడిలైడ్ సహవాసినులు కూడా ఇంచుమించు ఆమె వయసువాళ్ళే! వారిలో అందరికంటె చిన్నఆమెకు పద్నాలుగేళ్ళు! పెద్దఆమెకు ఇరవైయేళ్ళు!! స్పానిష్ న్యాయశాస్త్రంప్రకారం 'మైనరు' దాటనివాళ్ళను ఖైదుచెయ్యకూడదు. కాని, ఖూనీలు చేసేవాళ్ళకు, దొంగచాటుగా

గొంతులుపిసికి చంపేవాళ్ళకు న్యాయమేమిటి ? 'కాథొలిక్' మతస్థుణ్ణని ప్రగల్భాలు కొట్టుకునే ఫాసిస్టు ఫ్రాంకోకూ, న్యాయానికీ చుట్టరికమేమిటి ?

అడిలైడ్ సైనిక న్యాయస్థానంలో హాజరుకావలసిన తరుణం ఆసన్నమైంది కాని ఆమెకంటె ముందు, సోషలిస్టు యువజనపక్ష సభ్యులైన మరికొందరిని విచారించడానికై, న్యాయస్థానం ప్రత్యేకసమావేశం జరుపబడింది

అంతా ఇరవై ఏండ్లకుపైబడని పదముగ్గురు బాలబాలికలను అపరాధులుగా నిరూపించారు వారిలో అడిలైడ్ స్నేహితురాలు 'బ్లాంకా' అనే యువతికూడా ఉంది పరస్పర చుంబనాలతో స్నేహితురాండ్రిద్దరూ కడసారి వీడ్కోలుపుచ్చుకున్నారు విచారణ సమయంలో అధికారులు సామాన్య న్యాయసూత్రాలనుకూడా త్రోసిపుచ్చారు ముద్దాయిల పక్షన వాదించుకోడానిక్కూడా అనుమతించలేదు చిట్టచివరకు ముక్కుపచ్చలారని ఆ బాలబాలికలనందరినీ కాల్చి చంపివేయాలని తీర్పుచెప్పారు తీర్పు విన్నప్పుడు వారిలో ఒక్కరూ చలించలేదు అందరూ ధైర్యంగా గంభీరంగా నిలబడ్డారు

దయాదాక్షిణ్యాలు కరువైపోయినాయి ఆఖరుకు అప్పీలు చేసుకోడానిక్కూడా వీల్లేదు మరునాడే శిక్ష అమలు జరిపే రోజు మానవజీవితానికే పరమలక్ష్యమైన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జీవితంమీద మమకారం మాసిపోని ఆ వీరయువజనుల మనోభావాలెలా ఉంటాయో యెవరు ఊహించగలరు ? స్వాతంత్ర్యంకోసం జరిపే పోరాటంలో మరణించడమంటే, స్వాతంత్ర్యలక్ష్యాన్ని సమీపించడమే కాగలదు మృత్యువంటే వారెన్నడూ భయపడరు స్వాతంత్రాన్ని సాధించలేదన్న ఆవేదన ఒకటే వారిహృదయాలను కలవరపెడుతుంది

అవును, అదే వారి హృదయావేదన దీనినేవారు తమ సహచరులకిచ్చిన సందేశంలోకూడా వ్యక్తీకరించారు

"కామ్రేడ్స్ ! దీక్షతో కార్యసాధనకు పూనండి శత్రువులపై పగ సాధించండి ఈ ప్రజాద్రోహులను నిర్మూలం చేయండి ! కలియుగ రాక్షసులపట్ల ద్వేషాగ్నిని త్రేతాగ్నివలె మీ హృదయాల్లో ప్రజ్వలింపజేయండి ! కామ్రేడ్స్ ! విజయాన్ని సాధించండి ! స్వేచ్ఛ లభిస్తేనే సౌఖ్యం లభిస్తుంది "

మరునాడు ఉదయం ఆరు గంటలకు, ముద్దాయిల నందరినీ బయటకు తీసుకొచ్చారు త్రోవపొడుగునా, వాళ్ల పాటలు పాడుతూనేఉన్నారు వధ్యస్థానానికి రాగానే, తోడేళ్ళవలె కాచుకొని కూచొన్న ఫాసిస్టు హంతకులు కన్పించారు ఒక్కక్షణం నిశ్శబ్దం ఆవరించింది తిరిగి పాట ఆరంభమైంది, ఈసారి నలుదిక్కులా వేలకొలది గొంతుకలు — ఏకస్వరంతో పాట నందుకున్నాయి "కామ్రేడ్స్ ! సెలవు ఆ దుర్మార్గులు మీకంఠాలనునులిమివేసినా — మే మందరమూ ఐక్యకంఠంతో మీ స్వేచ్ఛాగీతికలను గానం చేస్తాం "

ఒక్కసారిగా తుపాకులు మ్రోగినై పదమూడు యువకదేహాలు నేలకొరిగినై మిగిలింది ఒకర్తే ! ఇంకా ఆమెవంతు రాలేదు ఆమె "బ్లాంకా" ! దూరాన కిటికీలోంచి అడిలైడ్ తన స్నేహితురాలిని చూచి — ఆశతో పెద్దపెట్టున అరిచింది వాళ్ళకు నిజంగా కనికరం కలిగిందా ? కాని బ్లాంకా నిశితంగా ఆ హంతకులవంక జూచి " మీరు నన్ను కాల్చివెయ్యరా ? " అని ప్రశ్నించింది వెంటనే అక్కడ కాపలాకాసే ఓ హంతకురాలు - తన రివాల్వరు బయటకులాగి టప్ న ప్రేల్చింది ఇంకా దగ్గరగా వెళ్ళి మళ్ళా పేల్చింది ఆమెకూడా కాథొలిక్‌మతస్థురాలే !

తరువాత విచారణ అడిలైడిదే ! కాని సోషలిస్టు యువజనపక్షానికి చెందిన పదముగ్గురు బాలబాలికలను కాల్చివేయడంతో మాడ్రిన్‌నగరంలో తీవ్రసంచలనం బయలుదేరింది తద్వ్యతిరేకంగా ప్రదర్శనాలుకూడ జరిగాయి చివరకు పోలీసులుకూడా జోక్యం కల్పించుకోవలసివచ్చింది అందువలన అడిలైడ్ ప్రాణరక్షణ జరిగినా - ముప్పయ్ ఏండ్ల కఠిన శిక్షమాత్రం తప్పలేదు

ఆ క్షణంనుండీ అడిలైడ్ ఒక జైలునుండి మరొక జైలుకు యాత్రలు సాగించి, సాగించి చివరకు బార్సిలోనా చేరుకొంది ఈ ప్రయాణాలన్నింటిలోనూ, జంతువుల్ని తీసికెళ్ళే ట్రక్కుల్లో ఆమె నెక్కించి - అన్నివైపులా తలుపులు గట్టిగా మూసేసేవాళ్ళు ఫాసిస్టు పరిపాలనంలో ఇలాంటి భయంకర వ్యాపారం సర్వత్రా సామాన్యంగానే కొనసాగుతుండేది ఒకప్పుడొక గర్భవతియైన యువతిని అరెస్టుచేశారు కొన్నాళ్ళకామె జైల్లోనే ప్రసవించింది ఇలాగే ఒక జైలునుండి మరొక జైలుకు మార్చడంలో— ఆ దీర్ఘప్రయాణాల్లో బిడ్డకూడా తల్లివెంట ఉంటూండేది కాని త్రోవపొడుగునా - దయాదాక్షిణ్యాలులేని జైలు అధికారులామె చేతులకు సంకెళ్ళు తగిలించి, బిడ్డకు పాలిచ్చుకోడానికి వీల్లేకుండా చేశారు తత్ఫలితంగా ఆ పసికందు ఆకలితో అలమటించి చనిపోయింది

సామాన్యంగా పిల్లల్నిగూడా తల్లుల్తోపాటే ఖైదుచేసి కొట్లోఉంచేవాళ్ళు అసలు కుటుంబంమొత్తాన్నే అరెస్టు

చేయడం పరిపాటిగా ఉండేది ఈవిధంగా ప్రతిరోజూ సగటున ఆరుగురు ఏడుగురు పిల్లలు చచ్చిపోతూ ఉండేవారు

ఈఖైదీలనందరినీ ఒకజైలునుండి మరొకజైలుకు మజిలీలమీద దాటవేస్తూండేవారు ఒక్కొక్క మజిలీలో ఇరవై ఒక్కరోజు లుంచేవారు ఆ సమయంలో ఈస్త్రీఖైదీల నందరినీ- మూడు నాలుగు వందలమందినికలిపి- ఒకచిన్న గదిలో త్రోసేవారు అదంతా ఓ నరకకూపంగా ఉండేది త్రాగేందుకు గుక్కెడు మంచినీళ్ళయినా ఇచ్చేవారుకాదు ఆలాంటి రౌరవనరకంలో వాళ్ళంతా ఎలా అల్లాడిపోయేవారో ఊహించడానికూడా శక్యంకాదు రోజుకు అనేకసార్లు ఖైదీలందరూ 'రోల్ కాల్' (హాజరునామా) విధిగా చెప్పాలి అంతేకాదు మరింత ఘోరవిషయం ఖైదీలందరూ కలిసి పాడాలి అధికారులు బలవంతాన వాళ్ళచేత ఫాసిస్టు గీతాలు స్వీయస్తుతిగీతాలు పాడించేవాళ్ళు చేతులుచాపి 'సెల్యూట్' చేయించుకొనేవాళ్ళు అలాచేయనివాళ్ళకి అధోగతే ?" పాటలుకాగానే అందరూ ప్రార్థనచేయాలి అక్కడ కాపలాఉండే సన్యాసినుల అధ్వర్యాన ఖైదీలందరూ గంటల తరబడి ప్రార్థనలుచేయాలి ఇదీ జైళ్ళదుస్థితి

'సెయింట్ సెబాషియన్' లోని 'సాట్యురారన్' జైలులో ఒకనాడు కావలావున్న సన్యాసిని ఖైదీలందరకూ ఏవేవో పనులు ఒప్పగించిందట అప్పుడే కొత్తగా అరెస్టుచేయబడ్డ ఒకస్త్రీఇదంతాచూచిఆశ్చర్యంగాదవడలు నొక్కుకుందట వెంటనే సన్యాసిని ఆమెమీద విరుచుకుపడి— ఆమెను తీసుకెళ్ళి గాలీ, వెలుతురూ లేని నేలకొట్టులో పడవేసిందట పాపమా అభాగిని అక్కడ ఊపిరితిత్తులు చెడిపోయి కొద్దిరోజులకే మరణించింది ఈ క్రౌర్యమంతా, ఫ్రాంకో పరిపాలనలో ధర్మరక్షణ పేరిట చెల్లుబడి అవుతున్నది !

అడిలైడ్ బార్సిలోనా చేరకముందు అనేకజైళ్ళకు మార్చబడింది బార్సిలోనాలో ఆమె యంగ్ సోషలిస్ట్సు'కు చెందిన 'విక్టోరియా పుయోలార్'ను కలుసుకుంది 1939 నుండీ విక్టోరియా ఫ్రాన్సుదేశంలో శరణార్థినిగా ఉంది జర్మనులపై జరిగిన యుద్ధంలోకూడా ఆమెపాల్గొన్నది ఆదేపోరాటాన్ని కొనసాగించడానికై ఆమె 1943లో తిరిగి స్పెయిన్ చేరుకున్నది 1945 జూన్ 20వ తేదీన ఆమె 'సోషలిస్టు యువజన' పక్షానికిచెందిన ఒకమిత్రురాలిని చూడడానికివెళ్ళింది కాని, కాలం, కర్మం కలిసిరాక ఆమెకక్కడ పోలీసులుప్రత్యక్షమైనారు వాళ్ళామెను వెంటనే'లాస్‌కోర్ట్స్' జైలుకు తీసుకువెళ్ళి-కాల్చి బాధించారు ఇలా ఖైదీలను కాల్చి బాధించడం వాళ్ళకు వినోదంగా ఉండేది వాళ్ళు పట్టుపడ్డ గెరిల్లాసైనికులను కాల్చి, కాల్చి చంపేసేవాళ్ళు అలాచనిపోయినవాళ్ళ దుస్తులు జైలు గోడలనిండా వ్రేలాడుతూ, నెత్తురు చిమ్ముతుండేవి ! తీర్పులు చెప్పటం, శిక్షలు అమలు జరపడం—అంతా జైలు ఆవరణలోనే జరిగేవి ! గెరిల్లా యోధుల్ని అడవిమృగాలవలె గొంతు పిసికి చంపేవాళ్ళు !

ఒక్కొక్కప్పుడీ చిత్రవధలు, ఖైదీలందరి ఎదుటా ప్రదర్శిస్తూ ఉండేవారు అడిలైడ్, విక్టోరియాలు కూడా ఈఘోర పాతకాలను చూడక తప్పలేదు ఒకసారి 'ఫ్రాన్సిస్కో సెర్రాట్' కూడా ఇదే దుర్గతి సంభవించింది కాని అతడు అణుమాత్రమైనా చలించకుండా నిర్లిప్తంగా మృత్యువు నెదుర్కొంటంచూస్తే-పాసిస్టులకే దిగ్భ్రమ కలిగింది చిత్రవధకు ముందాత డొక్కసారి ఉచ్చైస్వరంతో- "ప్రజాస్వామికం వర్ధిల్లుగాక !" అని గర్జించినప్పుడు, అధికారుల గుండెలు ఝల్లు మన్నాయి

1946 ఫిబ్రవరి 2 వ తేదీన విక్టోరియాను మాడ్రిడ్‌లోని వెంటాస్ జైలుకు మార్చారు ఈసమయాల్లో సామానులు మోసుకు వెళ్ళేందుకు వీలుగా, కాపలావాళ్ళు ఖైదీల చేతి సంకెళ్ళు ఊడతీసేవాళ్ళు విక్టోరియాకు మంచి అదును దొరికింది బహిరంగమైన స్టేషన్లో కావలావాళ్ళు ఏమరి ఉండడం కనిపెట్టి-ఒక్క క్షణంలో 'చట్' న దూకింది చుట్టూ ఉన్న ప్రజలిదంతా చూస్తూనే ఉన్నారు వెంటనే గ్రహించారు పోలీసులామెవెంటబడకుండా నిరోధించారు విక్టోరియా ఒక ట్రామ్ ఎక్కి మెట్రో చేరుకుంది అక్కడ నుంచి స్వేచ్ఛగా దాటిపోయింది

అడిలైడ్ ఒక్కతే మిగిలిపోయింది విక్టోరియా పారిపోవడానికి తనుకూడా సహాయంచేసే ఉంటుందని పోలీసులు అనుమానించారు, అంచేత తానుకూడా పారిపోవడానికి నిశ్చయించింది లాస్‌కోర్ట్స్ కార్యాలయంలో పనిచేస్తూ, చేస్తూ—ఒక తప్పుడు 'పాస్' (అనుమతి పత్రం) సృష్టించింది పారిపోవడానికి చక్కని ప్లాను సిద్ధంచేసుకుంది

సమయం వచ్చింది అడిలైడ్, ఆఫీసు తాళపుచెవులూ విజిటింగు రూమ్సు తాళపు చెవులూ కాజేసింది మెల్లగా ఆఫీసుగదులూ విజిటింగ్ రూమ్సు అన్నీ దాటింది పార్సెల్సు అందించడానికై చేయబడ్డ పెద్దకంతలోనుంచి దూరి బయట వసారాలోనికి ప్రవేశించింది నెమ్మదిగా కావలావాళ్ళను సమీపించి, అనుమతి పత్రం చూపించింది ఒకసైనికుడామెను చూసి వెకిలిగా నవ్వాడు అడిలైడ్ కూడా ఒకనవ్వు వాడిమీదపారేసి చల్లగా అవత

(మిగతా 21 వ పేజీలో)

రాజ్యాంగనిర్ణయసభ చారిత్రాత్మక దృక్పథం

అనువాదం: **యస్. టి. రంగాచారి**

మనదేశ రాజ్యాంగ నిర్ణయసభ డెల్హీలో డిశంబరు 9 వ (1946) తేదీన స్వతంత్ర రాజ్యాంగాన్ని తయారుచేయాలని పనిప్రారంభించింది దేశంలోని ప్రజానీకం అంతా ఆశలతో సభాకార్యక్రమ ఫలితానికై ఆతురతతో ఎదురుచూస్తోంది ప్రపంచంలోని రాజ్యాంగ నిర్ణయసభల చరిత్రను (ప్రజాతంత్ర ప్రభుత్వస్థాపనాయత్నాలను) రెండుదశలుగా భాగించవచ్చు ఫ్రెంచి ప్రజావిప్లవము మొదటిదశయొక్క ఉన్నతస్థాయి పూర్వంనుంచీ పీడించే నిరంకుశ రాజ్యాధికారానికి జమిందారీ భూస్వామిక విధానానికి స్వస్తిచెప్పబడింది

17 వ శతాబ్దంలో ఇంగ్లండులో బూర్జువా విప్లవం ప్రారంభమయింది 1640 సం॥ పు పార్లమెంటు (Long Parliament) 1689 సం॥ పు పార్లమెంటు ఇంగ్లండులో ంగనిర్ణయసభ చేయవలసినపనిని చాలవరకు ముగించాయి. ఈకార్యక్రమంతో రెండవదశ బ్రిటిష్ వలసదేశమైన అమెరికాలో తలఎత్తింది 1774 అమెరికాఖండ ప్రజాసమాఖ్య (Continental Congress) మొదలుకొని, 1784 ప్రజా సభ (Federal convention) జరుగునప్పటికి ఉన్నతస్థాయికి వచ్చింది ఈసమయానికే ఫ్రాన్సులో ప్రజావిప్లవ వెల్లువలు ఆదేశాన్నంతా అలుముకున్నాయి ఆ ప్రభుత్వాధికారంలోవుండే ప్రభుత్వసభ రాజ్యాంగనిర్ణయసభగా, ప్రపంచ చరిత్రలో, మొట్టమొదటసారిగా, మార్చబడింది రాజ్యాంగాన్ని సంఘాన్ని నూతన పద్ధతులతో, నిర్మించేందుకు, ఆ సభ పూనుకొంది ఫ్రాన్సునుంచి యీ వెల్లువలు ప్రపంచమంతా ఆవరించ మొదలుపెట్టాయి

రాజ్యాంగనిర్ణయ సభల చరిత్రలో రెండవదశ, ప్రస్తుత మనయుగానికి సంబంధించినది మొదటి సామ్రాజ్యయుద్ధా

ఐక్య పోరాట ఫలితం



నిరంకుశ పరిపాలకుల నిర్మూలించి సంపూర్ణ ఐక్యతతో ముందుకుపోతున్న ఫ్రెంచిప్రజలు
స్వతంత్ర రాజ్యాంగసభ ప్రజల నిట్టు ఐక్యపరుస్తోంది.

నంతరం, రష్యాలో ప్రజాస్వామ్య విప్లవం విజయవంతమైన తరువాత, అన్ని దేశాలలోను, బానిసవిధానాన్నీ జమీందారీ దోపిడినీ అరికట్టి నూతన రాజ్యాంగ నిర్మాణమునకు కృషి జరగడం ప్రారంభమైంది తూర్పు యూరప్‌లోను, ఆసియాలోను ఇది సోషలిజంకు దారితీసింది జర్మనీ నుంచి చైనావరకు అనేక దేశాలలో ప్రజా ప్రభుత్వాలను నెలకొల్పుటకు పోరాటాలు సల్పబడ్డాయి. ఇంతలోకి ఫాసిజం అధికారంలోకి రావడం రెండవ ప్రపంచయుద్ధం రావటం ప్రపంచాన్నంతటినీ యుద్ధ దావానలంలో ముంచెత్తింది ఫాసిజం పతనం అయాక ప్రజాశక్తులు గెలుపొందినాక, తిరిగి ప్రజా ప్రభుత్వ స్థాపన యత్నాలు ఒక్కుమ్మడిగా ప్రారంభింపబడినాయి ప్రస్తుత పరిస్థితులలో బూర్జువా విప్లవం, విజయము పొందాలంటే, యిదేమార్గాన విప్లవం నడపాలసిఉంది అందుకనే ఫ్రాన్సు మొదలుకొని అనేక తూర్పు యూరప్ దేశాలలోను రాజ్యాంగ నిర్ణయసభలు పనిచెయ్యటము మొదలుపెట్టాయి ఇండియా చైనాలలోకూడ రాజ్యాంగనిర్మాణ ప్రయత్నాలను ఈ దృక్పథమునుంచే చూడాలి

అంతఃకలహాల ఫలితం



బానిసరాజ్యాంగ ప్రణాళికనుండి మనకొచ్చిందేమిటి ?
అంతఃకలహాలు రక్తపుటేరులు శవాల గుట్టలు

రాజ్యాంగ నిర్ణయసభ విజయానికి ముఖ్యాంశాలు

1 పాత ప్రభుత్వశక్తులు నిర్మూలింపబడుట

రాజ్యాంగనిర్ణయసభ విజయవంతం కావాలంటే, అప్పటిదాకా అధికారంలోఉన్న ప్రభుత్వశక్తులు పూర్తిగా నిర్మూలింపబడాలి. పూర్వ ప్రభుత్వ సైన్య బలాన్ని పూర్తిగా నిర్మూలించాలి పూర్వ ప్రభుత్వ సైన్యబలాన్ని పూర్తిగా విధ్వంసనచేయనిదే విప్లవరీతులలో ప్రజాప్రభుత్వ స్థాపన జరుగదు 1640 సం॥ ఇంగ్లండులో రాజయిన ఒకటవ చార్లెస్‌కు సైన్యబలం లేదు అప్పటి పార్లమెంటుకు స్వంచి సైన్యబలం ఉండుటవల్ల కార్యక్రమం ఆటంకములు లేకుండా జరిగింది 1689 సం॥లో రెండవజేమ్సు రాజుని పూర్తిగా ఓడించిన పిమ్మటనే పార్లమెంటు తిరిగి పనిచేయగలిగింది అమెరికాలో 8 సం॥ల దీర్ఘ యుద్ధఫలితంగ క్రొత్తప్రభుత్వస్థాపన జరిగింది ఫ్రాన్సులో బార్‌బన్ (Bourbon) రాజులు బలహీనపడ్డారు. సైన్యం వారి అధికారంలోంచి జారిపోయింది దేశమంతా ప్రజలు ఆయుధాలు తీసుకొని జాతీయరక్షకు పూనుకొన్నారు. పల్లెలలోను, పట్టణాల్లోను ప్రజాపంచాయితీలు ఏర్పరచబడ్డాయి. ఫ్రాన్సు ముఖ్యపట్టణమగు పారిస్‌లో కార్మికులు విప్లవం లేవదీశారు రైతులు, జమీందారులను, భూస్వాములను తరిమివేశారు 1793 లో రాజ్యాంగనిర్ణయసభ జరుగు కాలానికి, రాజు ప్రజాబందీగా యున్నాడు తర్వాత రాజును ఉరితీశారు ఫ్రెంచి విప్లవం, ఎసెంబ్లీహాలులలో ఉపన్యాసాలద్వారా, చర్చలద్వారా కాక ప్రజాబలంతో నడపబడింది ఈ రోజులలోకూడ ఏ దేశంలో నాజీపరిపాలనతోపాటు

అప్పటి నిరంకుశ ప్రజావ్యతిరేకశక్తులు అణచబడ్డాయో, ఆ దేశంలోనే రాజ్యాంగనిర్ణయసభ విజయం సాధిస్తోంది ఈ కారణాలవల్లనే నాజీపాలనాకాలంలో దేశాన్ని, ప్రజలనూ వదలిపోయి లండన్ చేరిన ముఠాలు తూర్పుయూరప్ దేశాల ప్రభుత్వాలను తిరిగి తమఅధికారంక్రిందకు తెచ్చుకోలేకపోయాయి.

పై విధంగానేకాక, 1848లో జర్మనీలో రాజును అతని పరిపాలనాయంత్రాన్ని విధ్వంసము చేయకుండా రాజ్యాంగ నిర్మాణసభ పనిచేయపూనుకుంది నూతన రాజ్యాంగం గూర్చి చర్చలు జరుగుతుండగా రాజు సర్వాధికారాలు కలిగియున్నాడు దానిఫలితంగా రాజ్యాంగ నిర్ణయసభ ఒక తమాషాగా అంతరించింది

ప్రస్తుత పరిస్థితులలో ఇదేకారణంగా చైనాలోను గ్రీసులోను, ప్రజాప్రభుత్వాలు నెలకొల్పబడ లేకపోయాయి దురదృష్టవశాత్తు మనదేశంలో ఈరోజునకూడ అధికారం సైనికబలం పరాయిప్రభుత్వ అధీనంలోనే ఉన్నాయి శత్రుబలాన్ని నిర్లక్ష్యంచెయ్యటం పిచ్చితనంఅనిపించుకొంటుంది సామ్రాజ్య ప్రభుత్వం అధికారంలో వున్నన్నాళ్ళు తనఅధికారాన్ని నిలుపుకోటానికి కొత్తఎత్తులువేస్తూనే ఉంటుంది మనదేశ ప్రస్తుతపరిస్థితులు 1789 ఫ్రాన్సు పరిస్థితులనుకాక 1848 జర్మన్ పరిస్థితులను పోలివున్నాయి

2 ప్రజా విప్లవ పోరాటం

రాజ్యాంగ నిర్ణయసభ విజయానికి రెండవ ముఖ్యాంశం దేశవ్యాపిత ప్రజావుద్యమం— సామాన్యప్రజల పోరాటం

ఇంగ్లండులోని ప్రజలు, స్టూఅర్టురాజులు పన్నులుకూడ వసూలుచేయలేని పరిస్థితులు కల్పించారు అమెరికాలో ప్రజాపోరాటం, వలసప్రభుత్వాన్ని స్తంభీభూతం చేసింది ఫ్రాన్సులో ఐక్యకార్మిక కర్షకశక్తి రాజుని సింహాసనాచ్యుతుని చేసింది ప్రతిదేశంలోను మేధావుల గంభీరోపన్యాసాలు, దీర్ఘచర్చలవల్లకాక, చైతన్యయుతమైన ప్రజలపోరాటాల ఫలితంగా ప్రజా ప్రభుత్వాలు వచ్చాయి నాజీపాలనక్రింద దేశాలు విషమపరిస్థితుల నెదుర్కొన్నప్పుడు అక్కడ పుట్టి పెరిగిన ఫాసిస్టు వ్యతిరేక పోరాటశక్తుల బలం ఈరోజున ఆదేశాలలో ప్రజా ప్రభుత్వస్థాపనలో కనిపిస్తుంది 1848 లో జర్మనీలో వచ్చిన ప్రజావిప్లవ వెల్లువలను సరిగా నిర్మాణయుతంగా నడపకపోవటంవల్ల అప్పటి విప్లవం విజయం సాధించలేకపోయింది జర్మను నాయకులు ప్రజల అతివాద పంథాకు భయపడి రాజ్యాంగనిర్ణయసభలమీద ఆశలు పెట్టుకొని ప్రజలను నిర్మాణయుతంగా విప్లవంలో నడపటానికి వ్యతిరేకులయారు ఫలితంగా రాజ్యాంగసభ విఫలమైంది ఫ్రాన్సులో 1848 లో బూర్జువా నాయకత్వం కార్మికవిప్లవ శక్తులకు భయపడి విప్లవశక్తులను అణచటానికి పూనుకొంది దానిఫలితంగా నెపోలియను కుటుంబమువారు తయారుచేయబడిన రాజ్యాంగమును భగ్నపరచి అరాజక పరిస్థితులను తీసుకొచ్చారు

3, దేశంలోని ప్రజా ఐక్యత

ప్రజా ప్రభుత్వాన్ని స్తంభీభూతం చెయ్యాలన్న దేశవ్యాపితమైన ఉద్యమం అవసరం అటువంటి ఉద్యమానికి ప్రజా ఐక్యత చాలా అవసరం ఇది రాజ్యాంగ నిర్ణయసభ విజయం పొందటానికి మూడవ ముఖ్యాంశం కనీస సామాన్య హక్కులకై ప్రజలలో ఐక్యత వర్ధిల్లాలి 1640 లో ఇంగ్లండులోని పార్లమెంటు యిట్టి ప్రజా ఐక్యతతో పనిచేసింది కాని 1642 లో బ్రిటిష్ ప్రజలలో మత కారణంగా (కేథలిక్కులు—ప్రొటస్టెంటులు) విభేదాలు ఏర్పడి అంతర్యుద్ధము వచ్చింది అటువంటి సమయంలోగూడ సామాన్య ప్రజలు నిరంకుశ అధికారులకు వ్యతిరేకంగా ఐక్యతతో పోరాడారు 1689లో మతవైరుధ్యాలను మించి ప్రజలందరికీ కావలసిన కనీస హక్కులకై పోరాటం రావటంతో ప్రజలంతా ఎన్నడూలేని ఐక్యతతో నిలబడ్డారు ఈ ఐక్యతే వారికి విజయాన్ని చేకూర్చింది అమెరికా, ఫ్రాన్సులలోకూడ యీమాదిరిగానే ప్రజలందరూ వారిహక్కులకై విభేదాలు లేకుండా పోరాటం సల్పారు ఈరోజు యూరప్ దేశాల ప్రజావిప్లవోద్యమాలలో నాజీపాలనకు వ్యతిరేకంగా పోరాడిన శక్తుల ఐక్యతే కనిపిస్తుంది

కనుక రాజ్యాంగనిర్ణయసభ జయప్రదం కావాలంటే పాతశక్తులు నిర్మూలింపబడటం, ప్రజాసామాన్యమంతా దేశవ్యాపితమైన ఉద్యమంలో పాల్గొనటం, ప్రజలలో ఐక్యత అవసరం ప్రస్తుతం ఢిల్లీలో జరుగుచున్న రాజ్యాంగనిర్ణయసభ వాతావరణంలో ఈ మూడు ముఖ్యాంశాలుకూడా లోపించినవి. ప్రస్తుత రాజ్యాంగనిర్ణయసభ ఏ 17 లేక 18 వ శతాబ్దాలకు చెందిన సభకాదు. ఈరోజు ప్రపంచ ప్రజలందరి ముందర ప్రజాస్వామ్య ప్రభుత్వాలతో సరిఅయిన నూతన విధానం ఉన్నది ఈ పరిస్థితులలో రాజ్యాంగనిర్ణయసభ ప్రజలందరి ప్రతినిధి సంస్థగావుండాలి కాని ప్రస్తుతం ఢిల్లీలో జరుగుచున్న రాజ్యాంగ నిర్మాణసభ బ్రిటిష్ సామ్రాజ్యవాదులచే నిరంకుశముగా ప్రజలందరికీ ఓటు హక్కులేకుండానే చేయబడి, సర్వస్వతంత్రం కాక చట్టబద్ధమై నిర్మింపబడినది మన దేశంలో నాల్గవవంతయిన రాజులు, దివాన్లు, సంస్థాన ప్రజా ప్రతినిధులమనే పేరుతో

సభను అలంకరిస్తున్నారు. ఈ రాజ్యాంగనిర్ణయసభకు పరిమితమైన అధికారాలే ఉన్నవి కాని పూర్ణాధికారాలులేవు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులచే తయారుచేయబడిన ప్లాను ప్రకారం ఈసభ పనిచేయవలసియున్నది అందులో మాటల అర్థములలో భేదాభిప్రాయములువస్తే సామ్రాజ్య ప్రభుత్వ అధికారులచేస్థాపింపబడిన న్యాయస్థానమునకు తీర్పుకుపోవలయును. జమీందారులు భూస్వాములు తుడిచివేయబడి రైతులకుపొలముపై హక్కు స్థిరపరుపబడి దేశంలోఉన్న పరిశ్రమలు, శిరి, సంపద జాతీయము చేయబగి కార్మికుల అభివృద్ధికి కృషిసల్పుతూ, నూతన ప్రజాస్వామ్య ప్రభుత్వములు నెలకొల్పుకొంటున్న రెండవ ప్రపంచ యుద్ధానంతరపు యూరప్‌దేశాలతో మన పరిస్థితులను పోల్చి చూచుకుంటే నిజం తెలుస్తుంది ఈ పరిస్థితులలో ప్రస్తుత రాజ్యాంగ నిర్ణయసభ, జాతీయ ప్రభుత్వ నిర్మాణానికిగాక పూర్వపు రౌండుటేబిలు సభకు ప్రత్యామ్నాయం మాత్రమేనని ద్యోతకమౌతుంది

బెంగాలీ దినపత్రిక ‘స్వాధీనత’ నుండి

★

(17 వ పేజీ తరువాయి)

లకు దాటింది వీధిలోకి వచ్చి కుడివైపుకు తిరిగి అటునుండి ఎడమవైపుకూ—ఇలా మెలికలుమెలికలు తిరిగి అదృశ్యమైంది ఎలాగైతేనేం ఫ్రాన్సు చేరుకున్నది

ప్రపంచంలోని తమ యువక సోదరులకు అడిలైడ్ విక్టోరియాలు వినిపించే సందేశమిది

“మా పోరాటం యింకా ముగియలేదని ప్రపంచంలో యువజనులకు తెలియజెయ్యండి ఈనాడు సైతం ఫాసిస్టు ఫ్రాంకో జైళ్ళలో వేలకొలది యువకులూ, యువతులూ మ్రగ్గిపోతున్నారని మీరు మరిచిపోవద్దు వారందరికీ సహాయం చెయ్యడం మీ విధి మా కష్టాలే ప్రపంచ యువజనుల కష్టాలు అదేరీతిగా, మా విజయమే మీ విజయం కూడా కాగలదు. ఫాసిస్టు విద్వేషాగ్నిని మీ హృదయాల్లో ప్రజ్వలింపజేయండి ప్రపంచమంతటికీ స్వేచ్ఛలభించేందుకు కృషి చేయడమే మీ కర్తవ్యం।”

★

చందా వివరాలు

సంవత్సర చందా	3— 0—0
అర్ధ సంవత్సర చందా	1— 8—0
మూడు మాసాలకు,	0—12—0
విడి పత్రిక	0— 4—0

మేనేజరు ‘నవయుగ’

అరండల్‌పేట : గుంటూరు

(23 వ పేజీ తరువాయి)

సమస్యా పరిష్కారమార్గం

దేశంలో నిరుద్యోగ సమస్య యింతతో ఆగబోదు ముఖ్యంగా మధ్యతరగతి విద్యావంతులలో రోజురోజుకు యీసమస్యతీవ్రమగుచున్నది భారతదేశమును పారిశ్రామికంగా అభివృద్ధి జేయుటకు సమగ్రమగు ప్లానులను తయారుచేసి అమలుపర్చనిచో యీ నిరుద్యోగసమస్య పరిష్కరింపబడదు పారిశ్రామిక వ్యాప్తికి ఇంజనీరులు మెకానిక్కులు అత్యవసరమని ప్రభుత్వ సభ్యులే అంగీకరించుచున్నారు అమెరికాలో యుద్ధానంతరం - యుద్ధప్రారంభమునకన్న నూటికి 50 మందిచొప్పున ఇంగ్లాండులో నూటికి 25 మంది చొప్పున నిపుణులైన టెక్నీషియన్లను తయారుచేసికొనుట జరిగింది కాని మన దేశంలో శూన్యం కనుక ప్రభుత్వం నిరుద్యోగులుగా జేసిన వారందరిలో యిట్టి శక్తిసామర్థ్యము లున్న వారినెల్ల ఏరి వెంటనే ట్రైనింగు ప్రారంభించవలసి యున్నది

దేశములో నిరుద్యోగముతో బాధపడువ్యక్తికి, అతనిపై ఆధారభూతులు మాడిచావకుండా ప్రభుత్వము నిరుద్యోగులకు తాము ఉద్యోగము జూపువరకు జీవనభృతికి ఉచితంగా సహాయం జేయాలి

లక్షలకొలది నిరుద్యోగులకు వెంటనే పని కల్పించుటకు ప్రజలకు హెచ్చుసౌకర్యములను కలిగించుటకు నూతన రైల్వేలైన్లను నిర్మించుట, ఆనకట్టలు కట్టుట మున్నగు ప్రజాఉపయోగ కార్యక్రమమును వెంటనే ప్రారంభించాలి

నేటి వ్యవసాయమును ఆధునికపద్ధతులపై జరుగునట్లు ప్రభుత్వము అప్పులిచ్చి ట్రాక్టర్లను సప్లయిజేసి బంజరును సాగులోనికి తెచ్చి సమిష్టి వ్యవసాయక్షేత్రములను నిర్మించుటద్వారా లక్షలకొలది నిరుద్యోగులకు పనిజూపించవచ్చు

ఇట్టి కార్యక్రమమును అమలుజరుపుటకు నేటి రాజ్యాంగ యంత్రముపై నిరంకుశ ఉద్యోగులకు పెట్టుబడిదార్లకువున్న పలుకుబడినిబ్రద్దలుజేసి అధికారంలోనున్న నాయకులు ప్రజాజీవితము నభివృద్ధిపర్చు కార్యక్రమమును ఆచరించునటుల ఆందోళన జేయవలసియున్నది అందుకు అన్నిపక్షముల యువకులం కలసి కృషిసల్పాలి లేనిచో తాత్కాలిక ప్రభుత్వంలో జాతీయనాయకులు అధికారంలోనున్నా క్రిందనున్న లక్షలకొలది సంసారాలు ఆకలిబాధతో అలమటించవలసి వస్తుంది

★

తాత్కాలిక ప్రభుత్వం క్రిందకూడా ★

50 లక్షలు నిరుద్యోగరాకసికి బలికావలసిందేనా?

"కరుణాకర్"

యుద్ధకాలంలో భారతదేశములో ప్రధాన పరిశ్రమలు నూతనంగా స్థాపించకపోయినా అనేక చిన్నచిన్న పరిశ్రమలు యుద్ధసప్లయిలకు సహాయపడు యంత్రాలయములు బయలుదేరినవి అంతవరకు నిరుద్యోగులుగానున్న అనేక లక్షలమంది ఈ ఉద్యోగాలలో ప్రవేశించారు ప్రభుత్వ శాఖలుకూడ నూతన డిపార్టుమెంటులను తెరచి కొన్నిలక్షల మంది గుమస్తాలను యుద్ధకాలంలో చేర్చుకొనుట జరిగింది యుద్ధకాలంలో వివిధ పరిశ్రమలలోను, శాఖలలోను, పనిచేయువారిసంఖ్య ఏరకముగాఅభివృద్ధిఅయినదీ క్రిందిసంఖ్యలే వివరించగలవు


యుద్ధమునకు పూర్వం భారత దేశంలోని పరిశ్రమలలో 20 లక్షలు పనిచేసెడివారు యుద్ధకాలంలో యీ సంఖ్య 30 లక్షలకు పెరిగినది రైల్వేలలో 6 లక్షలనుండి 9 లక్షల వరకు పెరిగింది షుమారు 10 వేలలోపు సంఖ్యలో నుండెడి మిలిటరీ గుమస్తాలు 35 వేలవరకు పెంచబడినారు ఈ శాఖలుగాక 25 —— ,0 లక్షలవరకు యుద్ధకాలంలో నూతనంగా సైన్యంలోచేరి దానివివిధశాఖలలో పనిచేయుట మూలమున ఉద్యోగములు సంపాదించారు

యుద్ధం సమాప్తమవుటతోడనే ప్రతిదేశం యుద్ధానంతరదశకు అనువుగా తమ పరిశ్రమలను ఆర్థిక వ్యవస్థను మార్చుకొంటున్నది ప్రతివ్యక్తి నూతన సమస్యలను ఎదుర్కొంటున్నాడు, అట్లే భారతదేశంలోగూడ యీసమస్యలన్నీ మనలను ఎదుర్కొనుచున్నవి పైపెచ్చు మనది బానిసదేశమవ్వుటచేతను, మన ఆర్థికస్థితిగతులను ప్రజల బాగోగులను దృష్టినందిడుకొని పరిష్కరించుటకు మన ప్రజలకు అధికారం లేకపోవుటచేతనూ, యుద్ధానంతర సమస్యలు మనలనింకా తీవ్రంగా దెబ్బగొట్టనున్నవి

యుద్ధకాలంలో నూతనంగా ఉద్యోగములలో జేరిన వారందరూ యువకులేయని చెప్పవచ్చు యుద్ధానంతరం వారి జీవితము లేమికాబోవుచున్నవి? నిరుద్యోగులవక తప్పదా? ఈ యువకులందరినీ నిర్ఘద్యోగరాక్షసికి బలిగాకుండా జేయుటకు తాత్కాలిక ప్రభుత్వం ఏమిజేయుచున్నది? మున్నగు ప్రశ్నలు మనమడిగి తెలుసుకొనవలసియున్నది నేడు ఉద్యోగములనుండి తొలగింపబడువారినేగాక, ప్రతిసంవత్సరం విద్యాలయములనుండి విద్యావంతులై బయటికి వచ్చుచున్న లక్షలకొలది యువకుల జీవిత విషయములో ప్రభుత్వపు ప్లానులేమిటి? యువకులుగా వీటినిగూర్చి తెలిసికొనవలసిన హక్కు, బాధ్యతగూడా మనమీదయున్నది

నిరుద్యోగ సమస్య తీవ్రత

నూతనంగా విద్యావంతులయి ఉద్యోగముల నన్వేషించుచూ బయలుదేరిన వారిసంఖ్యగాక, నేడు యుద్ధకాలంలో ఉద్యోగాలు సంపాదించుకోగలిగినవారిలో 50 లక్షలమంది నిరుద్యోగులవవలయునని కేంద్రప్రభుత్వ ప్లానింగు డిపార్టుమెంటు సభ్యుడుగా పనిజేసిన అర్దేశ్వరదలాల్ అంగీకరించాడు ఈ 50 లక్షలమందిలో 20 లక్షలు ఒక్క సైన్యమునుండే విడుదల జేయబడుతున్నారు (1946 డిశెంబరు 31 వ తేదీని సైన్యంలో యీ క్రింది సంఖ్యలో ఉద్యోగ విముక్తులను జేశారు సైన్యం 11 87,000, నౌకాదళం 20 000, విమానదళం 18,000) యుద్ధకాలంలో తెరువబడిన వివిధరాష్ట్ర, కేంద్రప్రభుత్వ శాఖలనుండి 10 లక్షలు నిరుద్యోగులవనున్నారు యుద్ధకాలంలో యుద్ధావసరములకు స్థాపించబడిన పరిశ్రమలనుండి మరియొక 10 లక్షలమంది ఉద్యోగములకు స్వస్తి చెప్పనున్నారు ఇతర చిన్న



చిన్న పరిశ్రమలనుండి—రైల్వేలాంటి శాఖలనుండి మరియొక 10 లక్షలు నిరుద్యోగులయి బజార్లకు నెట్టబడనున్నారు

ఈ 50 లక్షలమంది నిరుద్యోగులు మన ఆర్థిక పరిస్థితులను, ప్రజాజీవితమును తల్లక్రిందు జేయనున్నారు యుద్ధమునకు పూర్వం భారతదేశమంతటా పరిశ్రమలలో 20 లక్షలు పని జేయుచుండెడివారు కాని యీనాడు నిరుద్యోగుల సంఖ్యయే యీ సంఖ్యకు 2½ రెట్లుయున్నది నేటి 50 లక్షల నిరుద్యోగులు బీద - మధ్యతరగతి యువకులయి యున్నారు దామాషాన ప్రతి నిరుద్యోగిపై ఆధారపడియుండు 4 గురితో కూడుకొనిన సంసారముండునని అంగీకరించినచో దేశంమొత్తంలో 2 కోట్లమంది—మొత్తం జనసంఖ్యతో 20 వ వంతు - ప్రతి 100 మంది లోను 20 మంది —— నేటి యీ నిరుద్యోగసమస్య మూలమున పస్తులు ఉండవలసివచ్చును

ఈ 50 లక్షలమంది నిరుద్యోగులు 2 కోట్ల ప్రజల జీవితములను తారుమారుజేసి మాత్రమే యూరకుంటారా? సహజంగా నేడున్న ఉద్యోగములకొరకు తహతహబయలు దేరుతుంది. బయలుదేరిందిగూడ ఉద్యోగముల కొరకు వచ్చుచున్న ఈ లక్షలసంఖ్యను అవకాశంగాతీసికొని పెట్టుబడిదార్లు పరిశ్రమాధికార్లు తమపరిశ్రమలలో పనిచేస్తున్న వారిజీతాలనుకత్తిరించుట సాగించుతారు రోజు, రోజుకు పెరిగిపోవుచున్న జీవితవ్యయమును సరిజేసికొనుటకు అధిక జీతములడిగి విఫలులై సమ్మెలద్వారా తమహక్కుల కొరకు పోరాడుచున్న కార్మికుల మధ్యతరగతి ఉద్యోగుల పోరాటములను విచ్ఛిన్నముజేయుటకు యిప్పటికప్పుడే ఈ నిరుద్యోగుల నుపయోగించుట, దేశంలో నలుమూలలా కనుపించుచున్నది ఈ విధంగా యీ నిరుద్యోగ సమస్య మన ఆర్థిక పరిస్థితులను తల్లక్రిందులు చేయనున్నది ఉద్యోగములోనున్న వ్యక్తిగూడ తన ఉద్యోగ క్షేమంలోనే నిరుద్యోగులను గురించి ఆలోచించవలసిన పాటుపడవలసిన ఆవశ్యకత యున్నది

ప్రభుత్వపు ప్లాను

సైన్యం, దానికి సంబంధించిన వివిధ శాఖలనుండి నిరుద్యోగు లయినవారికి ఉద్యోగములు జూపుటకని 'ఉద్యోగ నిర్ణయసంస్థ' నొకదానిని కేంద్రప్రభుత్వం ఏర్పరచింది వాటిశాఖలు రాష్ట్రములలోను యితర ముఖ్యపట్టణములలోను ఏర్పరచి నిరుద్యోగుల నందరిని ఆయా ఆఫీసులకు వచ్చి తమ అర్హతలను వివరించుకొనవమనీ, అట్టివారికి ఉద్యోగముల సాధనకు సాయపడుతామనీ ప్రకటించుట జరిగింది కాని యీ క్రింది సంఖ్యలు ఒక విషయం స్పష్టం జేయుచున్నవి ఉద్యోగములనుండి తొలగింపబడుచున్న వారిలో నూటికి 50 మంది చొప్పుననే యీ సలహాసంఘముల వద్దకు వచ్చుచున్నారు ఈ వచ్చువారిసంఖ్యగూడ నెలనెలకు తగ్గుచున్నది అనగా యీసంస్థ తమకు ఉద్యోగములు సంపాదించుకొనుటలో సాయపడునను నమ్మకం సడలిపోవుచున్నదన్నమాట ఇది తాత్కాలిక ప్రభుత్వం వచ్చినపిదప కూడా సాగుతునేయున్నది

1946 డిశంబరు 31 కి సైన్యం దాని వివిధ శాఖల నుండి విడుదల జేయబడినవారు 12 25000 యుండగా యీఉద్యోగ నిర్ణయసంఘం యొక్క సహాయము 614451 మంది మాత్రమేకోరిరి అట్టివారిలోగూడ 158988 మందికి మాత్రమే యీసంస్థ ఉద్యోగముల నిప్పించ గలిగింది ఈఉద్యోగము లిప్పించిన వాటిలో హెచ్చుభాగం కార్మిక పోరాటములను విచ్ఛిన్నంజేయుటకు దొంగకూలీల క్రింద పంపబడిన వారిని కలకత్తాలో జరిగిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తీర్మానములే స్పష్టపర్చుతున్నవి

ఈ ఉద్యోగ నిర్ణయసలహా సంఘములతో పాటు—కొందరికి విద్యా సదుపాయములు కల్గించుటకుగూడ ప్లానులు ఏర్పరచుట జరిగింది కాని ఆచరణలోమాత్రం యీప్లానులు సమస్యను పరిష్కరించుటకు తోడ్పడుటలేదు

ఇంతవరకు గవర్నమెంటు ఫ్యాక్టరీల నుండియే 2లక్షల మంది నిపుణత కలిగిన వ్యక్తులు పనులనుండి తొలగింపబడ్డారు. కాని, నిజానికి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు, దేశపారిశ్రామికాభివృద్ధికి యీ 2 లక్షల మందికి ప్రత్యేక సదుపాయములు కల్గించి చక్కని మెకానిక్కులక్రింద తయారు జేయవలసినది కాని ప్రభుత్వం తయారు జేసిన ప్రణాళిక ప్రకారం నేడు 5000 మంది మాత్రం యిట్టి శిక్షణ పొందుచున్నారు.

పై విధముగనే యుద్ధంలో వికలాంగులయిన వారి విషయంలోకూడ సరియైన శ్రద్ధవహించుట జరుగుటలేదు ఇక యితరశాఖలనుండి విడుదలచేయబడుచున్న లక్షలకొలది యువకులను చూచువారుగూడ లేరు కాని యీ ఉద్యోగ నిర్ణయసంస్థ కార్యక్రమము జరుపుటకనిమాత్రం ప్రజాధనం కోట్లు దండుగజేయుట జరుగుతోంది, ప్రభుత్వంచే నియమింపబడి విద్యనేర్చుకొనువారికి నెలకు రు 15 లు జీవనభృతి నిచ్చుచూ - యీ ఉద్యోగనిర్ణయసంఘమునకు ఉద్యోగము జూపించుటకని దామాషా ఖర్చుజేయుట జరుగుచున్నది

(21 వ పేజీ తరువాయి)

విద్యార్థుల ఆందోళనతో డిటెన్షన్లకు స్వస్తిచెప్పిన చోట్లు	39
డిటెయిన్ చేసి పరీక్షకు పంపిన విద్యార్థుల సంఖ్య	312
జరిమానాలు వేసి రద్దుచేయబడిన విద్యార్థుల సంఖ్య	4000

అక్టోబరు 18 న డిటెన్షన్ వ్యతిరేకదినం ఆంధ్ర విద్యార్థులలో నేటి బానిసవిద్యపై జీర్ణించియున్న ద్వేషాన్ని కోపాన్ని బయల్పరచింది ఏస్కూలులో చూచినా సమ్మెలే ప్రదర్శనాలకు సభలకు లెక్కలేదు కాంగ్రెసు మంత్రివర్గం అధికారం స్వీకరించగానే బానిసవిద్యకు స్వస్తిచెప్పుతారని ఆశించి విద్యామంత్రి డిటెన్షను బలపర్చుటతో నిరాశచెందిన వేలమంది విద్యార్థులు సమ్మెలలో సభలలో పాల్గొన్నారు వేలకొలది గొంతులు ప్రతిచోటా ఎలుగెత్తి 'డిటెన్షన్ విధానం నశించాల ని చాటాయి కాని ప్రజాప్రభుత్వం యీ ఆందోళనను గమనించలా పైపెచ్చు అనేక అభాండములు వేయబడినాయి ఇవి కమ్యూనిస్టులచే రెచ్చగొట్టబడిన సమ్మెలనిపేరుపెట్టి ప్రభుత్వ నిర్బంధ యంత్రము విద్యార్థులపై దొర్లింపబడింది

కాంగ్రెసు మంత్రివర్గం ఎన్నికల ప్రణాళికలో" జాతీయ విద్యావిధానం అమలుజరుపుతాం" అని మాట యివ్వబడింది కాని వేలకొలది ఆంధ్రవిద్యార్థులు తమప్రతినిధులుగా శాసనసభలకు వెళ్ళిన మంత్రులనడిగిన దేమిటి? "డిటెన్షన్లను రద్దుచేయండి బానిసవిద్యకు స్వస్తిచెప్పండి దేశభక్తిని విద్యార్థులలో రేకెత్తించే విద్యావిధానమును అమలుపర్చండి ఈ ఆందోళనలో పార్టీవిభేదాలు విద్యార్థులు

ఇవీ స్కూళ్ళలో విద్యార్థుల 'వసతులు'



మన్నించలా ప్రతిచోటా విద్యార్థి కాంగ్రెసుగాని ఫెడరేషన్ కుగాని ఈ నినాదములపై అభిప్రాయభేదములులేవు. రెండుసంస్థలకు చెందిన విద్యార్థులూ పాల్గొన్నారు, అరెస్టు అయ్యారు తమ దీక్షనుమాత్రం వదలలా కాని యీ ఆందోళననెల్ల ప్రభుత్వం—ప్రజా ప్రతినిధులతోనున్న ప్రభుత్వము-ఎట్లు చూసిందీ ప్రభుత్వ ప్రచారకశాఖ పత్రికయైన "రాష్ట్ర సమాచారము" సంపాదకీయ వాక్యలోని యీ క్రింది వాక్యాలే స్పష్టపర్చుతాయి

ప్రభుత్వ దృక్పథం


"విద్యార్థులలోనూ కమ్యూనిస్టులు చాలా అల్లకల్లోలం కలుగజేశారు వారిలో అశాంతి ప్రబలజేశారు క్రమశిక్షణను నాశనంజేశారు తరచు సమ్మెలుజరిపించి చదువులు ఎగగొట్టడానికి ప్రోత్సహించారు ఇటీవల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యాలయములలో విద్యారుల సమ్మెలు జరగడమే ఇందుకు నిదర్శనం ముఖ్యంగా మచిలీపట్టణం, గుంటూరు కళాశాల విద్యార్థులు చేసిన అల్లరులు మరీ గర్హించదగినవి. పిడుగునకు బియ్యమునకు ఒకేమంత్రమని ఏదోసామెత

దేశభక్తియుతమైన ఆంధ్రవిద్యార్థుల

చెప్పినట్లు అన్నింటికీ సమ్మెలు చేయించటమే కమ్యూనిస్టుల సాధనంవలె కన్పించుచున్నది మరీముఖ్యంగా విద్యార్థుల చదువులు పాడుచేయుటయు వారిలో వివేకత, క్రమశిక్షణ నిర్మూలమైపోయేటట్లు చేయటం ఎంతమాత్రమూ ఆమోదింపదగినదికాదు క్షంతవ్యం కానేరదు—"

ఇదేధోరణిలో ప్రధాని ప్రకాశంగారుకూడా విద్యార్థులను నిందించారు బందరుకాలేజిని ఆక్రమించారనీ, అరాచక చర్యలు జరుపుతున్నారనీ అసెంబ్లీ ఉపన్యాసంలో విద్యార్థులపై, వారి ఉద్యమంపై అభాండాలు వేయటం జరిగింది ప్రభుత్వం, విద్యార్థులపై ప్రయోగించిన నిర్బంధవిధానమునకంతకూ కమ్యూనిస్టులనే 'బూచిని చూపి సమర్థించుకొనుటకు ప్రయత్నించింది కాని మంత్రివర్గం యీ సమ్మెల వెనుకనున్న కారణం గమనించుటకు తిరస్కరించుచున్నది విద్యార్థులలో జాతీయోద్యమ ప్రభావంగా తీవ్రవాదభావాలు రేకెత్తాయి బానిస విద్యకు స్వస్తి చెప్పాలనే కాంక్ష హెచ్చింది దీని ప్రతిబింబమే - రాష్ట్ర కాంగ్రెసుకమిటీకూడా విద్యార్థులపోరాటమును బలపర్చుతూ

తీర్మానించింది డిటెన్షన్లను రద్దుచేయమని తీర్మానించింది రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులయిన రంగాగారు బానిస విద్యను రూపుమాపుటకు సమ్మెచేయమనికూడా ఒంగోలు విద్యార్థుల సభలో ఉపన్యసించుతూ సలహాయిచ్చారు. ఈ సమ్మెలు జరిగినచోట్లనెల్లా విద్యార్థి కాంగ్రెసు సంఘాలుకూడా పాల్గొన్నాయి పైపెచ్చు ప్రధానిమంత్రి ఆంధ్రవిశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో నేటి విద్య "గుమస్తాగిరికి ఏర్పరుపబడ్డ విద్య"యని విమర్శించియుండగా—అట్టి విద్యావిధానమును తొలగించుటకు పోరాడిన విద్యార్థులపై ఈ నిర్బంధమెందుకు? ఈ ఉద్యమము వెనుకనున్న విద్యార్థుల భావములను, తీవ్ర అసంతృప్తిని గ్రహించక దీనిని "కమ్యూనిస్టుల అల్లకల్లోల కార్యక్రమముగా" చిత్రించుట ఎందుకు? పై విషయములనుబట్టి చూస్తే పిడుగుకూ బియ్యానికి ఒకే మంత్రంగా ఉపయోగించుచున్నది ప్రభుత్వంగాని విద్యార్థులు కారని స్పష్టమవుతుంది



పోరాట వెల్లువ

విద్యార్థుల ఆందోళనను గమనించుటకు తిరస్కరించు

విద్యావిధానంకొరకు పోరాటం ★

చున్న ప్రభుత్వ పంథావలన జరిగినదేమిటి? ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థిసమ్మెలవలన 2 46,000 స్కూలురోజులు షుమారుగా నష్టమైనవి 194 మంది విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు. 3 చోట్ల లాఠీచార్జీలు చేయబడినవి నేటికి బందరులో 25 మంది విద్యార్థులపై కేసులు సాగింపబడు చున్నవి ఇన్ని స్కూలు రోజులు నష్టమయినవన్న, దాని పూర్తి బాధ్యత ప్రభుత్వమునదే విద్యార్థుల కోర్కెలను మన్నించక విద్యార్థులను సమ్మెలకు ఉపక్రమించునట్లు చేసినది మంత్రివర్గ పంథా, నేటిమన విద్యాశాఖలలో నిరంకుశాధికారుల పలుకుబడి ఈవిషయాన్ని ప్రభుత్వం ఎంత త్వరగా గమనించి విద్యార్థుల కోర్కెలను అంగీకరించితే అంతమంచిది కానిచో తమ హక్కులను సాధించుటకు విద్యార్థులు పోరాడకమానరు నిర్బంధ విధానం నిందలు ఉద్యమాన్ని అణచజాలవు

సమ్మె ఫలితంగా విద్యార్థుల చదువు సంధ్యలు చెడగొట్టు తున్నామని "రాష్ట్ర సమాచారము" మొసలి కన్నీరు కార్చింది. విద్యార్థుల చదువులపై ప్రభుత్వం అంతగా ఆలోచించినట్లయిన యిట్టి పరిస్థితులు ఏర్పడు పంథాను ఎందుకు అనుసరించవలసి వచ్చినది? నేటి స్కూళ్ళలోని ఉపాధ్యాయులకొరతను తీర్చుటకు సీట్లవత్తిడిని తగ్గించుటకు విద్యావిధానములోని సామ్రాజ్య చిహ్నములను తొలగించుటకు లేబరేటరీ, లైబ్రరీ ఆటల సౌకర్యములను వృద్ధిచేయుటకు మంత్రివర్గం తీసుకొనని చర్యలు ప్రజా మంత్రివర్గమునకు పరువు ప్రతిష్టలు తెచ్చునట్లుగా అమలు జరుపబడినవా?

ప్రజా మంత్రివర్గం అధికారంలో ఉండికూడా తమ హక్కుల రక్షణకు సమ్మెలకు పూనుకొనవలసి వచ్చినదనే విచారంతోనే—వేరు గత్యంతరంలేక - విద్యార్థులు సమ్మెలకు దిగినారని ప్రభుత్వం గమనించాలి

నష్టమయిన స్కూలురోజులు—	2 46 000
అరెస్టయిన విద్యార్థుల సంఖ్య—	194
లాఠీచార్జీలు జరిగినప్రదేశాలు —	3

ప్రభుత్వ ప్రచురణశాఖ బండారం

ఈ సమ్మెలద్వారా చదువుసంధ్యలు చెడిపోవుతున్నాయని తలిదండ్రులను విద్యాపోరాటములకు వ్యతిరేకంగా రేచ్చగొట్టుటకు ప్రభుత్వ ప్రచారశాఖాపత్రిక ప్రయత్నించింది కాని జరిగినదేమిటి? సమ్మెలు జరిగిన ప్రతిచోటా తల్లిదండ్రులు విద్యార్థులకు అండగా నిల్చారు. ధనసహాయం చేశారు గన్నవరం చల్లపల్లలలో తమ పుత్రులతోపాటు తండ్రులుకూడా స్కూలుముందు పికెటింగు చేశారు విద్యార్థులను అరెస్టుచేయుటకు లారీదెబ్బలతో బాది మోదుటకు పోలీసులు వస్తే "ముందు మమ్ములను అరెస్టుచేసి తరువాత మా వాండ్లపై చేయివేయండి" అని పోలీసులకు జవాబిచ్చారు ఈ సమ్మెలద్వారా తల్లిదండ్రులు - విద్యార్థుల ఐక్యత నెలకొల్పబడింది. అనేక సంరక్షక సంఘాలేర్పడి డిటెన్షన్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేసినాయి చివరకు వ్యయప్రయాసలకోర్చి మంత్రివర్గమువద్దకు రాయబారంకూడా వెళ్ళారు

ప్రధాని ఉపన్యాసంలోను - రాష్ట్ర ప్రచారశాఖా పత్రికలో కూడా యీ విద్యార్థి సమ్మెలకెల్ల కారణం కమ్యూనిస్టులేనని విద్యార్థులలో అణగి మణగియున్న పక్షములను రెచ్చగొట్టే యత్నం ధ్వనించుచున్నది - సమ్మెలు జరిగిన ప్రతిచోటా విద్యార్థి ప్రజాసామాన్యం సమ్మెలను బలపర్చారు విద్యార్థుల అండలేనిది యితరులు సమ్మెలను నడపగలరా? విద్యార్థి కాంగ్రెసు, విద్యార్థి ఫెడరేషన్ రెండు సంస్థలూ డిటెన్షన్ విధానమును నిరసించాయి అక్టోబరు 18 న సభలు, సమ్మెలు జరుపమని రెండుసంఘాలూ ఆదేశించాయి ఇరుపక్ష విద్యార్థులు లారీదెబ్బలకు, అరెస్టులకు, జరిమానాలకు గురికాబడ్డారు ఈ నిర్బంధ విధానాన్నెదుర్కొనుటద్వారా, ఆంధ్రవిద్యార్థులలో కొందరివిద్యార్థి కాంగ్రెసునాయకులకు రుచింపకున్నను నూతన ఐక్యత ఉద్భవించుచున్నది. గుంటూరు బందరు గుడివాడ పునాదిపాడు, విద్యార్థులు ఐక్య కార్యాచరణ సంఘముల ఆధ్వర్యమున సమ్మెలను కొనసాగించారు విద్యార్థులు యీ పట్టుదల ఐక్యతఫలితంగా సాధించినదేమిటి?

విద్యార్థుల విజయాలు

ప్రభుత్వ విద్యాశాఖ డిటెన్షన్‌లను అట్టిపెట్టుటకు ఎంత ప్రయత్నించినా 39 స్కూళ్ళల్లో డిటెన్షన్లకు స్వస్తిచెప్పుట జరిగింది సమ్మెలు చేయుటద్వారా 312 మంది విద్యార్థులు డిటెయిన్ చేయబడి తిరిగి పరీక్షలకు పంపబడినారు 4000 మంది విద్యార్థులపై జరిమానాలు విధించబడి విద్యార్థుల ఆందోళనతో రద్దుచేయబడినవి స్థానికంగా సంబంధించిన అనేక కోర్కెలు అంగీకరింపబడినవి. సమ్మెచేస్తే విద్యార్థుల జీవితములను నాశనంచేయమని డి పి ఐ పంపిన సర్క్యులర్‌లను, సిండికేటు తీర్మానమును విద్యార్థులు బుట్టదాఖలు చేయగలిగారు

ముందు కర్తవ్యం

ఈ విద్యార్థిపోరాటము లన్నిటిద్వారా అనేకవిజయములను సాధించాము కాని మనముందు పరిష్కరింపబడవలసినసమస్యలుకూడా అనేకమున్నవి నేటికీ అతినిరంకుశుడైన బందరు ప్రిన్సిపాలు పదభ్రష్టుడు చేయబడలా. వందలకొలదీ విద్యార్థిజీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నాడు ఈ సంవత్సరం డిటెన్షనులు తక్కువనే పేరుతో పరీక్ష ఫలితాలలో వడపోతలు బయలుదేరుతాయి తిరిగి స్కూలు తెరచేవరకి టెక్నికల్ కోర్సులకు చివరికి స్కూళ్ళలోకూడా సీట్లవత్తిడివల్ల అనేకమందికి కోరిన విద్య చదువుకొనేందుకు ప్రాప్తి యుండదు పైపెచ్చు మన పాఠ్యపుస్తకములలో సామ్రాజ్యవాదులను స్తుతించుతూ మన జాతీయ సాంప్రదాయాలను కించపరచు భాగములు అట్లేయున్నవి ఇవిఅన్నియూ మంత్రివర్గము గమనించువరకు విశ్రమించరాదు ఈ సమస్యల పరిష్కారమునకు సెలవులలో గ్రామగ్రామమున ఆందోళనచేయాలి నిరంకుశత్వమును ఎదుర్కొనుటకు వివిధపక్ష విద్యార్థులం ఐక్యమవ్వాలి తల్లిదండ్రుల సహాయాన్ని పొందాలి సెలవులలో మనముందున్న కర్తవ్యములను అమలుజరుపుటకు యీ ఐక్యతను ముందుకు తీసుకుపోదాం మన యీ ఐక్యతద్వారా బానిస విద్యకు స్వస్తిచెప్పుదాం—

యస్. వి. నరసయ్య

★

ఏకబాట

ఓ విద్యార్థి సోదరుడా సమ్మెయే మన ఆఖరాయుధమోయ్
ఎంతకాలము ఊపగిది - ఎండలోననె తిరిగితిరుగుట్లా
నీవు సహించి ఊరుకొంటావోయ్? ॥ఓ॥
విద్యార్థి సంఘమంచు - రూపాయ తీసికొని
ఎన్నికలు జరుపనేలేదూ ॥ఓ॥
ఆటస్థలా మెప్పుడూను - నీటిలోననె మునిగియుండా
ఆటలెటుల ఆడుకొంటామూ? ॥ఓ॥
విద్యార్థి జీవితాన్ని అన్నివిధముల దెబ్బకొట్టే
డిటెన్షన్ పాతిపెట్టాలీ ॥ఓ॥
హక్కులను పొందగాను - ఒక్కటిగ అందరము
ఏకబాటనె సాగిపోదామూ ॥ఓ॥

చలసాని ప్రసాద్
ప్రథమ విద్యార్థి

బందరు విద్యార్థుల పోరాటం నేర్పే గుణపాఠాలు

జి. జగన్నాధరెడ్డి.
అధ్యక్షుడు,
ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్

బందరు విద్యార్థుల ప్రథమపోరాటం (అక్టోబరు 18 నుండి నవంబరు 6 వరకు) ఆంధ్ర విద్యార్థుల చరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపతగింది తనకత్తి కెదురులేదని విర్రవీగే బందరు ప్రిన్సిపాల్ దజన్లకొలది విద్యార్థి జీవితములను నాశనంజేసిన నిరంకుశుడు అపజయాన్ని అంగీకరించాడు విద్యార్థుల ఐక్యతాశక్తిముందు తలవంచాడు. వారి కోర్కెలను అంగీకరించాడు ఈ విజయం వెనుకనున్న మహాశక్తి విద్యార్థుల ఐక్యతని విద్యార్థులకు తెలుసు. ఇట్టి ఐక్యతద్వారా పొందిన విజయాన్ని జూచి ఆంధ్ర విద్యార్థులకు బందరు విద్యార్థులు ఆదర్శప్రాయులయ్యారని పొంగాం. బందరు విద్యార్థులం ఇతర విద్యార్థులనుండి పొందిన పొగడ్తలు మన విద్యార్థిఉద్యమానికే గర్వకారణంగా ఎంచాం.

కాని సమ్మె సమాప్తమవుటతోనే విచ్ఛిన్నశక్తులు పని చేయ ప్రారంభించాయి. సమ్మెరోజులలో వృద్ధిపొందిన విద్యార్థిఐక్యతను విచ్ఛిన్నంచేయ ప్రారంభించాయి. విద్యార్థిఫెడరేషను, విద్యార్థి కాంగ్రెసు భేదాలు తిరిగి బయటకు తేబడ్డాయి ప్రిన్సిపాల్ నిరంకుశుడయి వున్నలో, మనకు చీలికలుంటే తిరిగి ఊచకోతకు పూనుకుంటాడని, విద్యార్థుల హక్కులరక్షణకు సమ్మెద్వారా వుద్భవించిన ఐక్య కార్యాచరణసంఘాన్ని సంవత్సరాంతంవరకు సాగించాలని విద్యార్థి ఫెడరేషను విజ్ఞప్తిని విద్యార్థికాంగ్రెసు నాయకులు బుద్ధిపూర్వకంగా పెడచెవిని బెట్టారు, కార్యాచరణసంఘమును రద్దుచేయాలా? లేదా? అని జనరల్‌బాడీ మీటింగులో చర్చించకుండా విద్యార్థికాంగ్రెస్ నాయకులు సమ్మె కమిటీని రద్దుచేశారు

తిరిగి చీలికలు

ఇంక ప్రిన్సిపాలుకు కావలసిందేమిటి? ప్రిన్సిపాలు తన కత్తి ఝళిపించుట ప్రారంభించాడు. క్రిష్టమస్ సెలవల అనంతరం కాలేజీ తెరిచేటప్పటికి డిటెన్షన్ల లిష్టు తయారు బి. ఏ విద్యార్థులను ఇంతవరకు కాలేజీ చరిత్రలో ఎప్పుడు డిటైన్ చేయని సంఖ్యలో 21 మందిని డిటైయిన్ చేశాడు. తిరిగి విద్యార్థి ఫెడరేషన్ ఐక్యతకు కృషిచేసింది కాని విద్యార్థి కాంగ్రెసునాయకులు ససేమిరా అన్నారు. విద్యార్థులలో నూటికి నూరుమందికి మేమే ప్రతినిధులయితే మీతో ఐక్యతేమిటి? అన్నారు నాయకాగ్రగణ్యులు జనవరి 20వ డిటెన్షన్ వ్యతిరేక సమ్మెకు విద్యార్థి ఫెడరేషన్ పిలుపు ఇచ్చింది హైస్కూలు ఏమిటి? కాలేజీ ఏమిటి? విద్యార్థులందరూ సమ్మెలో పాల్గొన్నారు లింగులింగుమంటూ 36 మందిలోనికి వెళ్ళారు విద్యార్థి కాంగ్రెసునాయకులమని చెప్పుకునే నరసింహారావు, హరినారాయణలు కాలేజీకిగూడా హాజరయ్యారు.

జనవరి 20 సమ్మె విద్యార్థులలోవున్న భావాలను స్పష్టపరచింది. విద్యార్థులనుండి వేరుబడకుండా జూచుకొనుటకు విద్యార్థి కాంగ్రెసులోగూడ పోరాటం కావలెననెడి వారికి నాయకత్వం లొంగక తప్పలేదు. డిటెన్షన్లు రద్దుఅవువరకు సమ్మె చేయాలని వీరుకూడ పిలుపు యిచ్చారు కాని ఐక్య కార్యాచరణ సంఘమును ఏర్పరచుటకు తిరస్కరించారు. సమ్మెకమిటీ ఏర్పరచమని కోరిన విద్యార్థుల విజ్ఞప్తినిగూడ లెక్కచేయలా పైగా కలిసి సమ్మెను నడిపితే తాము బలహీనపడతామనెడి విచిత్రవాదనను విద్యార్థి కాంగ్రెసు నాయకులు లేవదీశారు. ఈ పంథాయొక్క ఫలితమేమిటి?

అనైక్యత ఫలితం

మొదటి సమ్మెలో ముందుకువచ్చి పనిజేసిన వందలాది విద్యార్థులేరి? విద్యార్థులకు సమ్మె విషయములను ఎప్పటికప్పుడు వివరించుట ముందు అనుసరించవలసిన కార్యక్రమమును ప్రజాస్వామికంగా నిర్ణయించుకొనుట సభలు అసలే లేవు

విద్యార్థులందరూ ప్రిన్సిపాలు దురాగతములకు వ్యతిరేకంగా పోరాడవలయుననెడి కోర్కెయున్నా సమ్మెను నడిపే విద్యార్థి సంస్థలలో ఐక్యత లేకపోవుటచే విద్యార్థులు నిరుత్సాహంతో గదులలో కూర్చునుట జరిగింది ఈ పరిస్థితులను ప్రిన్సిపాలు తన స్వప్రయోజనమునకు బాగా వుపయోగించుకున్నాడు. పోరాడవలసిన బందరు విద్యార్థులలో ఈ నిరుత్సాహం పొంగుజూపటంతో మొదటి సమ్మెవలె రెండవ సమ్మె రాష్ట్ర వ్యాపితంగా బందరు విద్యార్థులకు

సానుభూతిగా విద్యార్థులను సభలు ప్రదర్శనాలు జరుపుటకు ప్రోత్సాహపర్చలేదు రాష్ట్ర విద్యార్థులనుండి ఈ విధంగా బందరు విద్యార్థులు తమ రెండవ సమ్మెదశలో వేరైయుండుట నిరంకుశాధికారికి, సమ్మె విచ్ఛిన్న శక్తులకుమాత్రం బలం చేకూర్చింది సమ్మె కొనసాగుతుండగా విద్యార్థులకు విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులను సంప్రదించనైనా సంప్రదించకుండా జిల్లాకలెక్టరు మధ్యవర్తిత్వంక్రింద కొన్ని షరతులంగీకరించి విద్యార్థి కాంగ్రెసునాయకులు సమ్మెను విరమించారు కాని సమ్మె అనంతరం జరిగిందేమిటి ?

కసాయివానికి సూత్రాలేమిటి ?

సమ్మె పూర్తిఅయిన కొద్దిరోజులకే 105 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు రోజులు తక్కువైనవని నోటీసు తర్వాత మరికొన్ని రోజులకు సమ్మెలో పాల్గొన్నారనే నేరానికి హరిజన విద్యార్థులందరికి మనిషికి 15 రూపాయలు జరిమానా. కాలేజీ హాస్టలునుండి శంకరం అనే విద్యార్థి బర్తరఫ్ ఇంతతో ఆగాడా ప్రిన్సిపాల్ ? తన కసాయికోత ప్రారంభించాడు 100 మంది విద్యార్థులపైబడి రెండవ సంవత్సరములో పూర్తిగా డిటైన్ చేసాడు మరియొక 125 మందిని భాగములలో తప్పించాడు, వీరిలో యూనివర్సిటీ పరీక్షలలో క్లాసులు వస్తవని ఆశించే విద్యార్థులుకూడ వున్నారు పరీక్షలకు ముందు నిష్కారణంగా ఇంటర్మీడియేట్ క్లాసులో ఒక సెక్షన్‌ను ఒకరోజుపాటు సస్పెండు చేసాడు 25 మంది విద్యార్థి ఫెడరేషన్ వర్కర్లపై నేడు కేసులు నడుపుతున్నాడు తల్లితండ్రులు కొందరు తమ కుమాళ్ళను గూర్చి ప్రిన్సిపాలుకు విజ్ఞప్తి చేసుకోవడానికి వెళ్ళగా "మీ కొడుకులు నా కుక్కలకంటె హీనం, కుక్కలకన్నా బుద్ధి వుంటుందిగాని వీండ్లకుండదు" అని ప్రేలాడు విద్యార్థినులను నానా దుర్భాషలాడాడు యీ 'బహు నీతిపరుడు ?'

ఈకసాయి కోతకు ఆంధ్ర విద్యార్థిచరిత్రలో సాటిలేదు. ఇక యింతతో ఆగక సమ్మెకాలంలో వాలంటీరుగా పనిచేసిన ప్రతి విద్యార్థిని డిటైన్ చేస్తానని ప్రగల్భాలు కొట్టుతున్నాడు ఈ నీచమైన దారుణచర్యలన్నీ 'రాజీ' రోజున ఎవరిపై ఎట్టిచర్య తీసుకోనని హామీయిచ్చి మరీ చేయుచున్నవే! మొదట మూడవ తరగతుల విద్యార్థుల లిస్టులు కూడ తయారు చేస్తున్నాడు ఊచ కోతకు కటికివానికి సూత్రాలేమిటి ? వాగ్దానాల విలువేమిటి ?

దీనికి బాధ్యులెవరు ?

ఈ దారుణ కాండకంతకూ భాధ్యులు ఎవరు ? దీనికి బాధ్యత విద్యార్థి కాంగ్రెసు నాయకులు అనుసరించిన పంథాయేనని చెప్పక తప్పదు మొదట సమ్మెలో 75 మందిని అరెస్టుచేసి కేసులు పెట్టలేని పోలీసులు నేడు 25 మందిపై ఎట్లా కేసులు నడుపగల్గుచున్నారు ? మొదటి సమ్మె అనంతరం చెప్పుకింద తేలులాగా పడివున్న ప్రిన్సిపాల్ నేడు చండ శాసనునివలె ఎట్లా యీ పిచ్చిపనులు చేయగల్గుతున్నాడు ? మొదటి సమ్మె అనంతరం ఏర్పడిన ఐక్యతను విచ్ఛిన్నంచేసిన విద్యార్థి కాంగ్రెస్ నాయకులు బాధ్యత వహించవలసివుంది ఈ విషయం విద్యార్థులు, విద్యార్థి కాంగ్రెస్ సభ్యులు గ్రహించి, యీ నాయకుల ఐక్యతావ్యతిరేక వినాశకర పంథాకు స్వస్తి చెప్పించాలి ఐక్య కార్యాచరణకు దిగాలి లేనిచో బందరు హిందూ కాలేజీ విద్యానిలయంగా కాక కసాయిశాలగా కాజ శివరామకృష్ణయ్య మారుస్తాడు

బందరు విద్యార్థుల పోరాటము నుండి యీ గుణపాఠములను ఇతరచోట్ల విద్యార్థి సోదరులుసైతం గుర్తించాలి తమ ప్రాంతములలో ఐక్యతా వ్యతిరేకులకు స్వస్థి వాచకం చెప్పాలి లేనిచో బందరు ఊచకోత ప్రతి విద్యాలయములోను ప్రత్యక్షమవుతుంది



వీట్-నామ్ యువకులు

కత్తులు దూయటానికి కలాలు వదిలేస్తున్నారు

★ అనువాదం మురళి

వీట్‌నామ్‌యువకులగురించి వాళ్ళపోరాటాలు, త్యాగాలు వర్ణించటం తప్ప నేనేం చెప్పగలను? కాని వాళ్ళు భవిష్యత్తు ఉజ్వలమైనదనీ, వారు తమ భవిష్యత్తును అచంచలమైన విశ్వాసంతో ఎదుర్కొంటారనీ వారి స్వాతంత్ర్య పోరాటానికి మీ సహాయ సహకారాలున్నాయనీ వారికున్న దృఢవిశ్వాసాన్ని గూడా మీకు తెలియజెప్పగలను మీలాగే వీట్‌నామ్ విద్యార్థులుకూడా పరదేశ దోపిడీవిధానం మూలాన అంతులేని బాధ లనుభవించారు మీలాగే మేం గూడ విజ్ఞానం కోసం దప్పికగొనియున్నాం ఐరోపా విద్యార్థులు ఎట్లు ఉన్నారో ఏంచేశారో అట్లాగే మేంగూడా చేయాలనీ, అట్లాగే మేంగూడ ఉండాలనీ కోరుతున్నాం కాని 80 సంవత్సరాల దాశ్యఫలితంగా గుమస్తాలుగామాత్రం ఉండాల్సివచ్చింది మా పాలకులదగ్గరనుంచి మేంనేర్చుకున్న విద్య మమ్మల్ని చక్కని గుమాస్తాలుగా మాత్రం తయారుచేయటంలో విజయం పొందింది ఏడాది కేడాదికి జైళ్ళ సంఖ్య నల్లమందు, సారాయి మీద ప్రభుత్వాదాయం అంతులేకుండా పెరిగిపోతుంది కాని, విద్యాలయాల సంఖ్య ఏ మాత్రం సరిపోనంత తక్కువగానున్నది క్రింద ఇస్తున్న అంకెలకన్న పై విషయాన్ని విశదీకరించటానికి వేరే మాట లేమి అవసరం లేదు ఇండోచైనాలో నివసించే 2500000 ప్రజలలో 1939—47 మధ్య విద్యార్థుల సంఖ్య 409 777 నుంచి 422 407 వరకు పెరిగింది జైళ్ళసంఖ్య 14,350 నుంచి 20 852 కు పెరిగింది నల్లమందు అమ్మకం 57,592 కిలోగ్రాములనుంచి 71 736 కిలోగ్రాములకు పెరిగింది నల్లమందు అమ్మకం మూలాన ప్రభుత్వాదాయం 11½ మిలియన్లనుంచి 19½ మిలియన్ల డాలర్లకు పెరిగింది

దీన్నిబట్టి చూస్తే తేలేది -

ప్రతి 3245 మంది పిల్లలకు 1 పాఠశాల,

ప్రతి 274 మందికి 1 కిలోగ్రాం నల్లమందు

ప్రతి 45 మందికి 100 లిటర్ల సారాయి

100 కి 85 మందికి నిరక్షరాశ్యత

ఇండో-చైనా దేశానికంతకూ, ప్రభుత్వ కార్యాలయంలో చాకిరీచేసేటందుకు గుమాస్తాలను తయారుచేయటానికి, విశ్వవిద్యాలయ మనబడేది ఒక్కటిమాత్రం 'హనాయ్' పట్టణంలో ఉన్నది పరిశ్రమలు పూర్తిగా లేకపోవటం మూలాన, ఫ్రాన్సులో చదువుకోటానికి తాహతున్న భాగ్యవంతుల బిడ్డలుగూడ, ఆ దేశం యొక్క ఆర్థికాభివృద్ధి కనుకూలించని ఏ వైద్యశాస్త్రమో, ఏ న్యాయశాస్త్రమో మాత్రం చదువుకోవలసి వస్తోంది ఈ అదృష్టవంతులు ఫ్రాన్సు పోవటానికే కాకుండా ఫ్రాన్సునుంచి ఇండో-చైనాకు తిరిగిరావటానికి గూడ అనుమతి దొరకక అంతులేని బాధలకు గురి అవుతున్నారు వారు ఇండో-చైనాలో ఫ్రెంచి అధికారులచే అపాయకర శక్తులుగా పరిగణింపబడుచున్నారు

ఇక్కడ ఇంకా కొన్నిచోట్ల కొంతమంది రాజకీయాల జోలికిపోవద్దని విద్యార్థులకు సలహాలిస్తున్నారు కాని ఈ భరింపరాని పరిస్థితులలో ఇండో-చైనాలోని పరిపాలనా యంత్రంమీదకూడా మేం ఎప్పటికైనా ఏం విజ్ఞానాన్ని సంపాదించగలం? విద్యను, విజ్ఞానాన్ని పెంపొందించుకోటానికి వలసదేశదోపిడీ విధానం, అణచివేయటం విద్యాన్వేషణాన్నడ్డగించటం మాకు ముఖ్యమైన అడ్డంకులు సుఖజీవనం కోసం, విజ్ఞానం కోసం చేసే మా పోరాటానికి రెండేరెండు మార్గాలను మేం ఎదుర్కోవాలి ఒకటి — సోమరిపోతులమై



వీట్-నామ్ యువకులు

అంతులేని చీకటికోణాల్లోకి మమ్మల్ని మేము దిగత్రోసుకోవాలి రెండు - మమ్మల్ని తీరని దుఃఖానికి గురిచేసే దుష్టశక్తుల్ని, నాశనంచేయటానికి మా శరీరాల్లోని నరనరాలను కదిలించాలి విజ్ఞానస్వాతంత్ర్యాన్ని పొందాలి, తన దేశం యొక్క మహోన్నత గత చరిత్రనుగూర్చి గర్వించేటట్టి తన శక్తిసామర్ధ్యాలను గూర్చి నమ్మేటట్టి, భవిష్యత్తునుగూర్చి దృఢనమ్మకం చెందేటట్టి ప్రతి ఇతర యువకునిలాగా మా వీట్-నామ్ విద్యార్థులు తమ ఒకేఒక గమ్యస్థానమైన స్వాతంత్ర్యం కోసం ఎల్లప్పుడూ పోరాటం సల్పుతున్నారు ఫ్రెంచివారు దండయాత్రలు జరిపిన మొదటిరోజులలోను 1925 1929 1930 1931, 1940 సంవత్సరాల్లోని విద్యార్థి సమ్మె పోరాటాలలోను, జాతీయ ఉద్యమాలలోను, వీట్‌నామ్- రిపబ్లిక్‌ను స్థాపించిన ఇటీవల పోరాటాలలోను వీట్‌నామ్ విద్యార్థులు ముందుకురికి గుండెలిచ్చారు యువతులు యువకులుగూడ, స్కౌట్స్‌గాను, నర్సులుగాను, డెత్ - వాలంటీర్లుగాను సైనికులుగాను సేవచేస్తున్నారు 1945 లో సల్గాన్' లో జరిగిన పోరాటాలలో హాండ్-గ్రెనేడ్లు ప్రేలుడు ఆయుధాలద్వారా ఎక్కువమందిని చంపటానికి డెత్ వాలంటీర్ దళాలలో సభ్యులైన స్త్రీలు తమప్రాణాల్ని బలిదానంచేశారు

పూర్తిగా విజయం పొందకపోయినా ఈ అంతులేని త్యాగాలు వృథాకాలేదు వీట్-నామ్ ఉత్తర మధ్యప్రాంతాలు శత్రువారినుండి విముక్తిపరచబడ్డాయి వీట్-నామ్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఏర్పరచటంతో వీట్-నామ్ విద్యార్థుల యొక్క మొత్తంప్రజలయొక్క పరిస్థితి తెల్లవారేటప్పటికి మార్పుచేయబడింది, ఇంకా ఎక్కువ పాఠశాలలు తెరువబడ్డాయి, "హనాయ్" విశ్వవిద్యాలయం పూర్తిగా సంస్కరించబడ్డది స్త్రీ పురుష, భేదంలేకుండా పిన్నలకు, పెద్దలకు విద్యాభ్యాసానికి పూర్తిగా అవకాశాలు కల్పించబడ్డాయి ఎన్నోవిధాలైనకష్టాలున్నప్పటికీ ఆగష్టు 1945నుండీ జూన్ 1946 పదినెల కాలంలో నవీన విద్యాపద్ధతులద్వారా, విద్యావిహీనులు పెండ్లిచేసుకోటాన్నిగూడ తప్పుగా పరిగణించి శిక్షించటంద్వారా, మా వీట్-నామ్ ప్రభుత్వం నిరక్షరాస్యతను 100 కి 85 నుంచి 15 కు తగ్గించగల్గింది మా వీట్-నామ్ విద్యార్థులు నిరక్షరాస్యతతో ఎంత ఉత్సాహంగా పోరాడుతున్నారంటే ఒక్క 'హనాయ్' పట్టణంలోమాత్రం 400 మంది స్త్రీపురుషులు ఉపాధ్యాయ వాలంటీర్లుగా చేరారు కార్మిక, కర్షకులకు విద్యగరపటానికి ఇంటింటికి పోతారు రాత్రిపాఠశాలల నేర్పరచి ధనము, గుడ్డలు బహుమానమీయటంద్వారా వారి నుత్సాహపరుస్తారు

ఇంకొక్క-సంవత్సరంలో వీట్-నామ్ మొత్తంమీద ఒక్క నిరక్షరాస్యుడుగూడా ఉండడని అనుకుండేటంతలో ఫ్రెంచి అభివృద్ధి నిరోధకులు మానిర్మాణాన్ని దెబ్బతీయటానికి పూనుకున్నారు ఇంకా వాళ్ళక్రిందనే నలిగిపోతున్న దక్షిణ ప్రాంతంలోనే గాకుండా, 'హైఫాంగ్' 'లాంగ్సన్'లోని వారి ఇటీవల దౌర్జన్యాలద్వారా ఉత్తర ప్రాంతాల్లోగూడ వారి పూర్వ పరిపాలన ఏర్పరచటానికి ప్రయత్నిస్తున్నారు మళ్ళా తిరిగి వీట్-నామ్ యువకులు వారి పెద్దలతోకూడ కలిసి యుద్ధరంగాలకురుకుతున్నారు వీట్-నామ్ విద్యార్థులు కూడ వాళ్ళకవులు చెప్పినట్లు వాళ్ళమాతృదేశాన్ని రక్షించుకోటానికి 'కత్తులుదూయటానికై కలాలు వదిలేస్తున్నారు '

గతనెలలో జరిగిన ప్రపంచప్రజాస్వామ్య నిర్మాణ వార్షికోత్సవ సందర్భాన వీట్-నామ్ యువజనసమితి జరిపిన ఒక సమావేశంలో వీట్-నామ్‌లో నివసించే చైనా భారత దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు అన్నిదేశాల యువకులకు వీట్-నామ్ యువకులీ క్రింది సందేశాన్నందజేశారు

"ప్రపంచ ప్రజాస్వామ్య సమాఖ్య నిర్మాణ వార్షికోత్సవ సందర్భాన వీట్-నామ్ యువజనసమితి అన్నిదేశాల యువకులకు సమాఖ్యసభ్యులకు తన సౌహార్ద్ర అభివందనాలనందజేస్తున్నది అవిభాజ్యమైన వీట్-నామ్ డెమోక్రటిక్ రిపబ్లిక్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సముపార్జించటానికి తమ సంపూర్ణశక్తులతో పోరాటాన్ని సాగిస్తామనే తమ దృఢనిశ్చయాన్ని తిరిగి ఒకసారి తెలియజేస్తుంది ఈపోరాటానికి ప్రపంచ ప్రజాస్వామ్య యువజనులంతా సహకారాన్నిస్తారని ఆశించుతోంది దోపిడీశక్తులకు వ్యతిరేకంగా, యువకులందరి సహకారకృషిమూలంగా, సుఖజీవనాన్ని, సుస్థిరశాంతిని పొందాలని కోరుతోంది.

★

(32 వ పేజీ తరువాయి)

మార్చుకోవాలి ఉపాధ్యాయుల జీతాలు పెంచాలంటే విద్యార్థుల జీతాలు పెంచాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య చీలికలుపెట్టే ప్రయత్నాలు, ఉపాధ్యాయులలోనే జీతాల హెచ్చుతగ్గులద్వారా చీలికలుపెట్టే పద్ధతులూ మానుకోవాలి విద్యావిధానానికి డబ్బు కావాలంటే అనేకవిధాల సేకరించవచ్చు 50 రూ కనీసజీతం కావాలనీ వివిధ స్కూళ్ళమధ్య కృత్రిమ భేదాలుండరాదనీ, వారి సంఘాలపై నిషేధాలు రద్దుచేయాలనీ ఉపాధ్యాయులు ఆందోళనజేయు కోర్కెలను ప్రభుత్వం వెంటనే అంగీకరించి విద్యాలయాల్లో ప్రతిష్ఠంభన ఏర్పడకుండా చేయాలి.

★

ఉపాధ్యాయుల పోరాటాన్ని

★ విద్యార్థులు, ప్రజలు బలపర్చాలి ★

దాదాపు రెండుమాసముల నుండి మన రాష్ట్రములోని ఉపాధ్యాయులంతా ప్రభుత్వం నేడు వారికిస్తున్న జీతాలకు అసమ్మతిని తెలియజేస్తూ జీతాల పెంపుదలకోసం, తీవ్ర ఆందోళన జరుపుతున్నారు అనేక ప్రదేశములలోని ఉపాధ్యాయులు యిప్పటి కెన్నోమార్లు మహజర్లు విజ్ఞప్తులు, డెప్యుటేషన్లు ద్వారా తమ కోర్కెలను ప్రభుత్వానికి తెలియ పర్చుకున్నారు ప్రభుత్వం వీటన్నిటిని పెడచెవిని బెట్టి ఉపాధ్యాయుల జీతాలనుగురించి రివైజుడుస్కేల్సు ప్రకటించింది దీనిలో ఉపాధ్యాయులకు తీరనిఅన్యాయం చేసింది మిగిలిన ప్రభుత్వోద్యోగులకన్నా చాల తక్కువ జీతాలను నిర్ణయించింది అంతేగాకుండా ఒకే విద్యార్హత గల్గిఉన్నా గవర్నమెంటు లోకల్ బోర్డు గ్రాంటు స్కూళ్ళ మధ్య అసహజమైన తేడాలతో జీతాలను నిర్ణయించింది



ఇట్టి కృత్రిమ విభేదములద్వారా ఉపాధ్యాయులలో చీలికలు కలుగజేయవలయుననెడి ప్రభుత్వపు ప్లానును వీరు గుర్తించారు అన్నిరకముల ఉపాధ్యాయులూ యీవిభేదాలను నిరసించారు తమహక్కులు ప్రభుత్వం గుర్తించుతుందని సంవత్సరములతరబడి రాయబారములతోను, తీర్మానముల తోను గడిపారు చివరకు విసిగి వేసారి సమ్మెలకు దిగుచున్నారు నేడు రాష్ట్రంలోనున్న పెద్ద స్కూళ్ళలో నొకటయిన గుంటూరు హిందూ హైస్కూలు ఉపాధ్యాయులు సమ్మె జేస్తున్నారు

అన్ని తరగతుల విద్యార్థులకు పరీక్షలు సమీపించాయి, నేడు రాష్ట్రమును అలముకొను సూచనలున్న ఉపాధ్యాయుల సమ్మెలవలన విద్యావిధానం తారుమారమయ్యే ప్రమాదము ఏర్పడింది సంవత్సరమంత వ్యయపడి కష్టించిన విద్యార్థి చదువుసంధ్యలు ఏమి గానున్నదిగూడ గోచరించకుండా యున్నది విద్యార్థులం మన విద్యాదృష్టితోనే ఉపాధ్యాయుల స్థితిని తెలుసుకొన వలసియున్నది న్యాయమైన వారి కోర్కెలను బలపర్చవలసియున్నది సంసారాన్ని పోషించుటకు చాలని జీతాలతో ఉపాధ్యాయులు మనకు పాఠముల నేమి బోధించగలరు ?

ప్రభుత్వపు కమిషను 20 సార్లు సమావేశమై వారికి నిర్ణయించిన యీ క్రింద వుదహరించిన వారిజీతాలను జూస్తే వారి పరిస్థితి యెంత దుర్భరంగా వుందో బోధపడుతుంది.

రివైజుడుస్కేల్సు ప్రకారం

	గవర్నమెంటు	లోకల్	ఎయిడెడ్
L T	80—120	70—110	30
సెకండరీ	45—90	35—65	23—35
హైయర్	25—45	25—40	20—25
లోయర్	20—35	20—30	15

ఉపాధ్యాయులలోని ఆందోళనను చూచి మరల ఏదో పెద్ద మార్పులు చేసినట్లుగా ఫిబ్రవరి 18 న స్కేల్సును ప్రకటించారు, దీనిలో L T లకు మాత్రం ఏదో కొంచెం

నామక౹ పెంచారు దానిలోనూ హెడ్‌మాష్టర్లకు, మిగిలిన వారికి చీలికలుపెట్టే ప్రయత్నమే

1939 లో వారికిచ్చే జీతాలు యీనాడు వారికిస్తున్న జీతాలను పోల్చిచూస్తే జీవితపరిమాణం ఎంతయితే పెరిగిందో అదామాషా ప్రకారం మాత్రం వీరిజీతాలు ఏమాత్రం పెంచబడుటలేదు 1939సం॥ జీవితపరిమాణం 100 అయితే 1946 లో 238 అయింది ఈనాడు ఇంకాపెరిగింది 2½రెట్లు జీవిత పరిమాణం పెరిగినప్పటికీ వీరిజీతాలునామమాత్రంగానే పెంచబడ్డాయి అందువల్లవారిజీవితాలు ఒడుదుడుకులులేకుండా గడుపుకోటంఅసాధ్యమవుతుంది అనేకమంది ఉపాధ్యాయులు తమకున్న ఆస్తిపాస్తులు భార్య మెడల్లోని నగలనుసైతం అమ్ముకుని జీవిస్తున్నారు కొంతమంది అప్పులుజేసి అవి తీర్చలేక బాధలకు లోనగుచున్నారు గుంటూరు హిందు హైస్కూల్ ఉపాధ్యాయులలో ఒకరు తీవ్రంగా జ్వరంవల్ల బాధపడుతూగూడ శలవుపెడితే జీతంరాదని యెట్లాగో స్కూలుకువచ్చి విద్యార్థులకు హాజరువేసి వదిలేవారు మరియొక ఉపాధ్యాయుని భార్యకు బిడ్డలకు జ్వరం వస్తూవుండి యింతకుపూర్వమే డాక్టరుకు బాకీవుండుటచేత డాక్టరు వద్దకు తీసుకొనివెళ్ళక వారిని అట్లాగేవదలి విచారంతో స్కూలుకు వచ్చిపోతూవుండేవారు మరికొందరు అప్పుల వాళ్ళకు భయపడి పట్టణంలో కొన్నిబజార్లకు వెళ్ళటమే మానుకున్నారు

ఇలాంటి దుర్భరపరిస్థితుల నెదుర్కొంటున్న ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు ఏవిధంగా విద్యగరపగల్గుతారు ? అందువల్ల తమవృత్తిపట్ల శ్రద్ధ పట్టుదల వీరికి సన్నగిల్లుతూంది తక్కువ జీతాలమూలంగా నూతనంగా వృత్తిని స్వీకరించుటకు కావలసినంతమంది ముందుకు వచ్చుటలేదు అందువల్ల యీరోజున ఉపాధ్యాయులకొరత రాష్ట్రమంతావుంది ట్రయినింగు పొందకుండాయున్న బి ఏ లైనా ఉద్యోగాలివ్వటానికి సిద్ధపడినా, కృష్ణా గుంటూరు లాంటి జిల్లాలలో అవసరమైనంతమంది ఉపాధ్యాయులను సమీకరించలేక పోయారు ఈ ఉపాధ్యయుల కొరత మూలంగా విద్యార్థులు చాల నష్టపడుతూవున్నారు సంవత్సరారంభంనుండి ఇంతవరకు కొన్ని క్లాసులకుసహితం ఉపాధ్యాయులులేరు ఉన్నచోట్లగూడ రెడుమూడు సెక్షన్లుకలిపి పాఠాలు జరుపుతున్నారు ఈజీతంచాలక చాలమంది ఉపాధ్యాయులు ప్రైవేట్లు చెప్పుకుంటూ పొట్టబోసుకుంటున్నారు దీనివల్ల స్కూల్లో పాఠములపట్ల శ్రద్ధ శూన్యమయింది, ఈ ఆర్థికబాధలవల్లనే విద్యాలయాల్లో ముఖ్యంగా పరీక్షసమయాల్లోను, ప్రయివేటు విద్యార్థుల అడ్మిషన్ల తరుణంలోను కొంతమంది ఉపాధ్యాయులలో అవినీతి ప్రబలుతూవుంది ఈవిధంగా విద్యాలయాల జీవితమే తారుమారై విద్యావిధానం పూర్తిగా విచ్ఛిన్నమయ్యే పరిస్థితులు నేడు ఏర్పడ్డాయి

వీరమాచనేని మధుసూదనరావు
ఆం రా వి. ఫెడరేషన్ కార్యతర్శి.


వీరి కోర్కెలను గనుక ప్రభుత్వం అంగీకరించకుండా వుంటే విద్యాలయాల్లో ప్రతిష్టంభన ఏర్పడుతుంది ఉపాధ్యాయులు సాగిస్తున్న యీ పోరాటం, కుళ్ళిపోతూవున్న యీ బానిస విద్యావిధానానికి వ్యతిరేకంగా, దేశభక్తి యుతమైన నూతన విద్యావిధానం కొరకు విద్యార్థులు వుపాధ్యాయులు ఐక్యంగా జరపవలసిన పోరాటంలోని ఒక భాగమే

విద్యార్థులంతా మన విద్యావిధానం దెబ్బతిని పోకుండా కాపాడుకోవాలంటే దేశభక్తియుతమైన నూతన విద్యావిధానం అమలుజరపాలంటే ఉపాధ్యాయులుగూడ ఐక్యంగా పోరాడితేనే అది సాధ్యమవుతుంది కాబట్టి ఉపాధ్యాయులు కోర్కెలు యీడేరేవరకు వారి పోరాటానికి అన్ని విధాలా అండగా నిలబడాలి విజయాన్ని చేకూర్చాలి విద్యార్థి ఉపాధ్యాయుల ఐక్యతను అభివృద్ధిపర్చాలి ఈ విషయములో అన్ని ప్రజాసంఘాలు విద్యాభిలాషులు, తల్లి దండ్రులు వెంటనే జోక్యం కలిగించుకొని ఉపాధ్యాయుల కోర్కెలను బలపర్చుతూ ప్రభుత్వంపై వత్తిడితెస్తూ విద్యాలయాల్లో శాంతి యుతమైన పరిస్థితులను సమకూర్చుటలో తోడ్పడాలి

ఉపాధ్యాయులుగూడ యీ బానిసవిద్యావిధానం పూర్తిగ పోయి దేశభక్తితోగూడిన నూతనజాతీయవిద్యావిధానం అమల్లోకివస్తేగాని యిలాంటి చిక్కులన్నీపోయి తమ వృత్తికి తగిన మర్యాద గౌరవం ఏర్పడదని గ్రహించాలి విద్యావిధానంమీద సామ్రాజ్యవాదుల, స్వలాభపరుల పలుకుబడి వున్నంతకాలం యిటువంటి చిక్కులు అనేకంవచ్చి మన విద్యావిధానమే నశించిపోతుంది కాబట్టి యిప్పుడు వారి కోర్కెలను సాధించటానికి నూతన విద్యావిధానస్థాపనకు విద్యార్థులు తదితర పౌరులు అందరితో కలిసి ఆందోళన చేయవలసిన ఆవశ్యకతను ఉపాధ్యాయులు గుర్తించాలి ఇట్టి ఉద్యమమును వారు ముందుండి నడపాలి

ప్రభుత్వంగూడ పోలీసుశాఖకు ఖర్చుపెట్టుటకు జమీందార్లకు నష్టపరిహారం యివ్వటానికి హెచ్చు మొత్తాలను ఖర్చు పెడుతూ, జాతీయ జీవనంలో ప్రముఖపాత్రవహించే విద్యావిధానంపై తక్కువ ఖర్చుపెట్టే దృక్పథాన్ని

(మిగతా 30 వ పేజీలో)



నీవు 150 ఏళ్లు బ్రతకవచ్చు

విజ్ఞాన ప్రపంచంలో విప్లవం
మానవజీవిత చరిత్రలో నవయుగం

— "రావు"

"నీవు సులభంగా 150 ఏళ్ళు బ్రతకవచ్చు" అని అంటే నమ్మనివారు చాలామంది వుంటారు అంటే ఎక్కువ కాలం బ్రతకాలని ఆశలేక కాదు. అది అసంభవమని వారి అనుమానం, అంతే. కాని సోవియట్ శాస్త్రజ్ఞులు అది సంభవమేనని రుజువు చేశారు. అందుకు సాధనం — అతి సులువైనమార్గం ఒకటి కనిపెట్టారు.

అసలు మానవుని 'ఆయుర్దాయం' ఎంత ? అతడెందుకు తొందరగా చనిపోతున్నాడు? ఇంతకంటె ఎక్కువ కాలం బతకలేడా ? అనే ప్రశ్న ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడైనా మనకి వస్తూవుంటుంది మానవశరీరాన్ని గురించి పరిశోధనలు చేసే శాస్త్రవేత్తల్ని ఇదిచాలాకాలంనుంచి బాధిస్తోనేవుందికూడా కాని నేడది పరిష్కారం అయిపోయింది మన శరీరం వ్యాధులకు లోనుగాకుండా 150 ఏళ్ళు జీవించేటట్టు చేయవచ్చు సోవియట్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ అలెగ్జాండర్ బొగొమొలెట్స్ దీనిని తెలుసుకున్నాడు దీనికి అతడొక మందు (సీరమ్) కనిపెట్టాడు ఆ మందు పేరు 'యాంటీ రెటిక్యులర్—సిటోటాక్సిక్ సీరమ్' క్లుప్తమైన పదాలలో దానిని ఎ సి యస్ అంటారు ఇంజెక్షన్ల ద్వారా దీనిని శరీరంలోకి ఎక్కిస్తారు

ప్రొ అలెగ్జాండర్ కీవ్ పట్టణంలో తన ప్రత్యేకవైద్య శాలలో 30 ఏళ్ళు పరిశోధనలుచేసి ఈరహస్యం తెలుసుకున్నాడు 60 మంది అసిస్టెంట్లతో 30 వేల మందికిపైగా (అంతా 50 ఏళ్ళు దాటిన ముసలివారే) రోగులకు చికిత్సలు చేస్తూ ఈపరిశోధన చేశాడు విజయం సాధించాడు

అయితే ఈ సీరమ్ శరీరంలో ఏంపనిచేస్తుంది ? దీనిలో అలెగ్జాండర్ సిద్ధాంతం ఏమిటి ? అనే ప్రశ్నలు రాక మానవు

ఆ వివరాల్లోకి పోయేటప్పుడు మళ్ళీ మొదటి ప్రశ్నకే వస్తాం అసలు మానవుడి ఆయుర్దాయం ఎంత ? అతడెందుకు తొందరగా చనిపోతున్నాడు ?

జంతు శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఏ జంతువైనా అది ఎదగడం పూర్తి అయిన తరువాత ఆ కాలానికి ఆరు రెట్లకాలం జీవించుతుంది ఈ సిద్ధాంతాన్ని ఆధారంగా తీసుకొని, ప్రొఫెసరు అలెగ్జాండర్ బొగొమొలెట్స్ తన పరిశోధన మొదలుపెట్టాడు మానవ శరీరంలో ఎముకలు 25 సం॥లు దాటేవరకూ ఎదుగుతూనే వుంటాయి కనుక ఆ సూత్రం ప్రకారం మానవుడు 150 సం॥ వరకూ బ్రతకాలి అయితే, మరెందుకు తొందరగా చనిపోతున్నాడు

మానవుడు? శరీరానికి హానికలిగించే చెడు అలవాట్లవల్ల సకాలానికి ఆహారం తీసుకొనకపోవటం, కావలసిన విశ్రాంతి తీసుకొనకుండా వుండటం, నరాలకు ఎక్కువ శ్రమను కలుగజేయడం మొదలైనవాటివల్ల, వ్యాధులకులోనై అతని ఆయుర్దాయం క్షీణించుతోంది

అలా అని రెండుముక్కల్లోకొట్టివేస్తే ఎవరికీ సంతృప్తి వుండదు వాటన్నిటివల్ల శరీరంలో ఏం జరుగుతుంది? దానిని నివారించడం ఎలాగ? అనేది తేలాలి ఇదే ప్రొఫెసర్ అలెగ్జాండరు చేసిన పరిశోధన

మానవ శరీరాన్ని పరిశీలించినకొద్దీ అవయవాలన్నిటికి లోపల వెలుపల పొరలుగావుండే సన్నని పీచులాంటి పదార్థం (కనెక్టింగ్ టిస్యూ) అలెగ్జాండరు దృష్టిని ఆకర్షించింది శరీరంలో ఈ టిస్యూ చేసేపని చాలాతక్కువ అని చాలమంది శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతూ వచ్చారు అందు చేత దానినిగురించి ఎవరూ శ్రద్ధవహించలేదు కాని అలెగ్జాండరు తన పరిశోధనలో ఇది చాల ప్రధానమైన పనిని చేస్తోందని తెలుసుకున్నాడు నిజానికి మానవ జీవిత రహస్యం ఇందులోనే వుందని గ్రహించాడు ఈ పదార్థంలోని కణాల నిర్మాణం పరీక్షించినకొద్దీ అతడా నిర్ణయానికి వచ్చాడు ఈ కణాల నిర్మాణ విధానమే (రెటిక్యులో ఎండో థిలియల్ సిస్టం) మన శరీరానికి వ్యాధులుత గలకుండా నిరోధించగలిగిన శక్తిని మూత్రపిండాలు ఎక్కువకాలం వరకూ చెడకుండా పని చేసేటట్లు వుండడానికి ఇంకా రక్తనాళాలు గట్టిపడి పోకుండాను రక్తపు పోటు హెచ్చకుండాను చేయడం మొదలైనవాటికి తోడ్పడుతూవుంటుంది

ప్రొఫెసర్ అలెగ్జాండరు ఇంకోవిషయాన్నికూడా గమనించాడు మామూలుగా మన శరీరంలో రక్తం అవయవాలన్నిటికి ఆహారం తీసుకొనిపోతుందనీ మలినపదార్థాలను తిరిగి గుండెకాయకు మోసుకుపోతుందనీ, మనకు తెలుసు కాని ఈ పనులు జరిగేటప్పుడు రక్తం నేరుగా మన అవయవాల కణాలతో కలియదు కణాలను ఆవరించి వుండే అతిసన్నని వెంట్రుకవంటి పీచుగొట్టాలద్వారా పైన చెప్పిన పనులు జరుగుతాయి ఆ గొట్టాలు ఇందాకచెప్పిన కనెక్టివ్ టిస్యూతో బాగా అల్లుకొనివుంటాయి ఇదే అక్కడ మధ్యవర్తిగా పనిచేస్తుంటుంది అంటే ఈ కనెక్టివ్ టిస్యూ రెండుపనులు చేస్తూవుంటుంది రక్తం తెచ్చే ఆహారాన్ని అవయవాల కణాలకు అందజేయడం, ఆకణాలు విసర్జించే మలినపదార్థాలను రక్తానికి అందజేయడం, చేస్తూవుంటుంది ఎప్పటికప్పుడు ఈ పని సరిగ్గా జరగకుండా ఆటంకపడిందంటే ఏమౌతుందో మనం వూహించుకోవచ్చు అవయవాలలోని జీవకణాలకి ఆహారం సరిగా అందదు రెండోది ఆ కణాలు విసర్జించే మలినం బైటకి సరిగాపోదు ఇది సంభవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని వేరే చెప్పనక్కరలేదు అంటే ఈ కనెక్టివ్ టిస్యూ శరీర యౌవనాన్ని కాపాడడం, వ్యాధులనుండి కాపాడడం చేస్తోంది, కనుక మానవుడు ఎక్కువకాలం జీవించడమా లేదా అనేది ఈ టిస్యూమీద ఆధారపడివుంటుంది ఇది చెడిపోకుండా ఎక్కువకాలం సరియైన స్థితిలో వుంచుకోగలిగితే ఎక్కువ కాలం జీవిస్తాడు ఇదే అలెగ్జాండర్ బొలొమొలెట్స్కి కనిపెట్టిన మానవజీవిత రహస్యం.

పోతే, అంతటితో అతనిపని పూర్తికాలేదు ఈకనెక్టివ్ టిస్యూ నిర్మాణం అదిపనిచేసే విధానం చెడిపోకుండా వుండేటట్లు చేయడం ఎలాగ? ఇదిజరగాలంటే ఆటిస్యూలో మెల్లమెల్లగా పేరుకునే విషపదార్థాలను తొలగించాలి ఆ టిస్యూ చురుకుగా పనిచేసేటట్లు చేయాలి యాంటీరెటిక్యులర్ సిటో టాక్సిక్ సీరమ్ శరీరంలోకి పంపితే అది ఈకనెక్టివ్ టిస్యూ నిర్మాణాన్ని సరిగా ఉంచుతుంది చురుకుగా పని చేసేటట్లు చేస్తుందని నిర్ణయించాడు

ఈ మందును మొదట జంతువులకు తరువాత 60 ఏళ్ళు దాటిన ముసలి వారికి ఇంజెక్షన్లుఇచ్చి ఫలితాలను పరిశీలించడము ప్రారంభించాడు ఇదికొద్దికొద్దిగా ఇంజెక్షన్ ఇస్తారు ఆహారంలో కొన్ని నియమాలు పాటించేలాగ చేస్తారు అలెగ్జాండరుకు అతని అసిస్టెంట్లకు దీని ఫలితాలు అద్భుతంగా కనిపించాయి వృద్ధాప్యం వల్ల వచ్చే వ్యాధులన్నీ మటుమాయం కాజొచ్చాయి

చాలమందికి పునర్యౌవ్వనం వచ్చింది పోయిన చూపు వచ్చింది జుట్టు నల్లబడింది కీళ్ళనొప్పులు మొదలైన బాధలు పోయాయి

తన పంశోధన పరిపూర్ణ విజయం పొందిందని ప్రకటించుతూ ప్రొఫెసర్ అలెగ్జాండర్ ఇలా అన్నాడు·

"నేచెప్పేది మీకు వింతగా తోచవచ్చు కాని అదినిజం, 60—70 ఏళ్ళు వచ్చాయంటే ఆ మనిషి సగం జీవితం మట్టుకే గడిపాడన్నమాట అతడింకా యువకుడే ఇతర వ్యాధులలాగనే ముసలితనాన్నికూడా కుదర్చవచ్చు!!

ఇప్పుడు సోవియట్ యూనియన్‌లో ఈ మందు (ఏ సి యస్) చాల ఆసుపత్రులకు సప్లయి చేయబడుతోంది ప్రస్తుతం ఈ మందు తయారుచేయడానికి మానవ శరీరంలోని స్ప్లీన్‌లోవుండే రెటిక్యులో ఎండోథిలియల్ కణాలను, ఎముకలలోవుండే మూలుగలను ఉపయోగిస్తు

(మిగతా 36 వ పేజీలో)

అంటుదోష నిర్మూలన యువకుల కృషి

★

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా గుమ్మడిదుర్రు — 1300 జనాభా కాని చదువుకున్నవారు గ్రామ మొత్తంలో 30 మందికి దాటిపోరు గ్రామంలో హెచ్చుమందికి పత్రిక అంటే తెలియదనటం అతిశయోక్తి కాదు ఈ జీవితానికి తోడు అంటుదోషాలు ఇట్టిచోట యువజనసంఘం ప్రవేశించింది మొదట మేము హరిజనవాడలోని క్రిష్టియన్ స్కూలులో యువకుల సమావేశం పిలచినప్పుడు వచ్చిన వ్యతిరేకత యింతా - అంతా గాదు కాని పరిస్థితులు కొద్దిలోనే తారుమారయ్యాయి రాత్రిపాఠశాల బయల్వెడలింది రోజులు గడిచాయి నెమ్మదిగా ఆటలకార్యక్రమం ప్రారంభమయింది అంటుదోషాలు కూలి, కమ్మ హరిజన యువకులు సమిష్టిగా ఆటలలో పాల్గొనుట ప్రారంభించారు ఈ మార్పంతా జూచి పెదవులువిరచి దూరంగా యున్నవారు లేకపోలేదు కాని యువకులలోని ఈమార్పు కొద్దికాలంలో పెద్దలలోగూడ ప్రవేశించింది యువజనసంఘ కృషి యువకులను పెద్దలను నేడు నూతనలక్ష్యాలకు నడుపుతూంది ఆచరణలో అంటుదోషాన్ని రూపుమాపుతుంది

ఎంతో ఎందుకు? ప్రత్యక్ష ఉదాహరణకు పెనుగంచి[illegible] తాలూకా యువజనసంఘం ఆటలపోటీలు జరిపిన 11 టీములలోను 5 హరిజన యువకుల అబ్బ! ఎంతమార్పు! సవర్ణులనీ అవర్ణులనీ [illegible]తా ఒకరికొకరు దూరంగా యుండేవారు నేడు [illegible] కలసి ఆటపాటలలో పాల్గొనుచున్నారు ఇది [illegible] కృషిఫలితం అంటుదోషాలకు వ్యతిరే[illegible] సమానత్వంకొరకు యెదురుజూచే యువకులంతా [illegible]సంఘములను బలపర్చుట తమ విధికాదా?

— అప్పూరి పూర్ణచంద్రరావు,
అధ్యక్షుడు,
నందిగామ తాలూకా యువజనసంఘం.

విద్యార్థుల హక్కులను భక్షించే డి. పి. ఐ. సర్క్యులర్‌ను రద్దు చేయాలి

★

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను అధ్యక్ష కార్యదర్శులు జి జగన్నాథరెడ్డి, వి మధుసూదనరావుగార్లు యిట్లు ప్రకటించుచున్నారు —

"కొద్ది వారములక్రితం రాష్ట్రములోని విద్యాలయములకన్నింటికి, రాష్ట్ర విద్యా శాఖాధికారి ఒక హుకుం జారీచేశాడు దానిప్రకారం ఏవిద్యాలయంలోగూడ "శాంతి భద్రతలకు" భంగం వాటిల్లకుండ యుండటకు, విద్యార్థులుగాని, ఉపాధ్యాయులుగాని, రాజకీయ - మతసమస్యలపై చర్చలు ఉపన్యాసములు చేయరాదు

రాష్ట్రములో ప్రతి విద్యాలయములో తమతమ సంస్థల ద్వారా రాజకీయ సాంఘిక విషయములపై చర్చలు జరుపుకొనుహక్కు పది సంవత్సరములు పోరాడి విద్యార్థులు సాధించారు అట్టి ఈ హక్కును నేడు డి పి ఐ ఒక్క కలం పోటుతో తుడిచివేయ జూస్తున్నాడు రాష్ట్రంలో 'శాంతిభద్రతలు" కాపాడుటకని ఆర్డినెన్సురాజ్యం అమలు జరుగుట, విద్యార్థి ఫెడరేషన్ లాంటి ప్రజా సంస్థలు యీ ఆర్డినెన్సురాజ్యం క్రింద దైనిక కార్యక్రమమును గూడ అమలు జరుపుటకు వీలులేక పోవటం మనం నిత్యం జూస్తూనే యున్నాం ఈసర్క్యులరు విద్యాలయాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు యెట్టి పౌరసత్వ హక్కులూ లేకుండా తొలగించుటకు తోడ్పడుతుంది ఈసర్క్యులర్ ద్వారా రాష్ట్రంలోని ఆర్డినెన్సు రాజ్యమును విద్యాశాఖాధికారి ప్రతి విద్యాలయమునకు వ్యాపింపజేయ జూస్తున్నాడు ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థి తమ [illegible] హక్కులను భక్షించే యీ సర్క్యులరును ఉపసంహరించుకొనునంతవరకు ఆందోళన చేయవలసి యున్నది.

నిరంకుశ అధికార్లు యిట్టి సర్క్యులర్లను జారీచేసి వాటినెల్ల "మతోద్రేకాల" వెనుక కప్పిపుచ్చుకొనుట నేడు సర్వసామాన్యమయింది మతావేశములు నేడు మన రాష్ట్రములో నెచ్చట యున్నవి? ఒకప్రక్క రాష్ట్రప్రభుత్వం

మన రాజధానిలో మతావేశములు ప్రదర్శితం కాకుండా యుంచగల్గినందుకు సంతోషమును వెలిబుచ్చుచూ - యిట్టి సర్క్యులర్లను జారీచేయుటకు అనుమతించుటలో, అంతరార్థం తేలికగా బోధపడగలదు. మతావేశములకు విద్యాలయములలో తావీయకుండ యుండుటకు; మతబోధనలనే ఎందుకు నిషేధించరాదు? ప్రక్కనే రాజకీయాలను ఎందుకు చేర్చవలయును? ప్రతి విద్యాలయములో చట్టరీత్యా మతబోధనను నిషేధించక, ఇట్టి సర్క్యులర్లను జారీచేయుట, దినదినాభివృద్ధి నొందుచున్న విద్యార్థి ఉద్యమంపై మరియొకప్రక్కనుండి దాడిగాక మరేమిటి? తమ పౌరసత్వ హక్కుల రక్షణకు ఉపాధ్యాయులు, విద్యార్థులెల్లరు ఆందోళన చేస్తారనీ, ఈ సర్క్యులరును ఉపసంహరించుకొను వరకు నిద్రించరనీ ఆశిస్తూయున్నాం.

(34 వ పేజీ తరువాయి)

న్నారు. ఏవిధమైన వ్యాధులు లేకుండా ప్రమాదాలవల్ల చ పోయిన, లేక అంటువ్యాధులు కాకుండా మామూలు జబ లతో మరణించిన యువకుల శరీరాలనుండి ఈ మం తయారుచేయబడుతోంది. అలా చనిపోయినవారిని ఈపని ఉపయోగించదలచినప్పుడు చనిపోయిన 6 లేక 10 గంట లోనే వినియోగించాలి అంతకంటె ఆలస్యమైతే ఆ శరీర లోని స్ప్లీన్, మూలుగ పనికిరావు జంతువుల శరీరాలనుం కూడా ఈ మందును తయారుచేయడానికి పరిశోధనః జరుగుతున్నాయి.

ఈ మందును గురించి గమనించవలసిన విషయ ఇంకొకటివుంది ఇది ఏ ఒక్క ప్రత్యేకవ్యాధికిగాని, ప్ర వ్యాధికీగాని ఉపయోగించే ఔషధంకాదు ఇది చేసే ప అంతా శరీరంలోవుండే కనెక్టివ్ టిస్యూలోని కణాలను ప ఉత్తేజపరచి, వాటికి పునర్జీవం ఇస్తుంది అవి చురుకుగా ప చేసేటట్లు చేస్తుంది తద్వారా శరీరానికి వ్యాధులను నిరో ధించే శక్తిని, యౌవనాన్నికలిగించి ఎక్కువకాలం ఆరోగ వంతంగా బ్రతికేటట్లు చేస్తుంది

Printed by S. V. Narasaiah at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.
& Published by K Advita Prabrah masastri from Navayuga Office 8th Line Arundalpet, Guntur.
Editor S. V. Narasaiah

వెల : నాలుగణాలు